

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఖమ్మం : fb.com/vaartha

PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

23-1-2024 మంగళవారం సంపుటి : 29 సంచిక : 353 పేజీలు : 8+16 వెల : 6.50



రిపబ్లిక్ డే వేడుకలకు తెలంగాణ శకటం 3లో

అయోధ్యకు వెయ్యి కి.మీ. దూరంలో మరో రామాలయం


## నిధుల వేటలో సర్కార్

**ప్రత్యమ్నాయ మార్గాలపై దృష్టి**

**ఉచితాలకు పైసల సర్దుబాటుపై మల్లగుల్లాలు**


**ఇప్పటికే రూ.6 లక్షల కోట్లకు పైగా అప్పుల భారం**

**ఆర్థిక సమస్యలు అధిగమించే యత్నాల్లో ప్రభుత్వం**

**హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త:** తెలంగాణలోని రేవంతరెడ్డి సర్కార్ నిధుల వేటలో పడింది. ఎన్నికల్లో ఇచ్చిన ప్రధానమైన ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేసేందుకు అవసరమైన నిధులను సమకూర్చుకోవడంపై దృష్టి సారించింది. ఇందుకు గాను ఆదాయ మార్గాల అన్వేషణ ప్రారంభించింది. ఇప్పటికే రాష్ట్ర ఖజానాకు వస్తున్న ఆదాయం కంటే ఖర్చు ఎక్కువ కావడంతో ప్రతీ నెలా దాదాపు రూ.2 వేల కోట్ల మేర వ్యత్యాసం ఉంటోంది. దీనికి తగినట్లుగా రాష్ట్ర అప్పులు క్రమేపీ పెరుగుతున్నాయి. ఇప్పటికే దాదాపు రూ.6 లక్షల కోట్లకు పైగా అప్పులతో కొట్టుమిట్టాడుతున్న నేపథ్యంలో ఆరు గ్యారంటీ పథకాలకు నిధులను సమకూర్చుకోవడం రేవంత్‌రెడ్డి సర్కార్‌కు కత్తిమీద సాముగా మారింది. రాష్ట్ర ఆదాయం బాగానే ఉన్నప్పటికీ ఇందులో ఎక్కువ మొత్తం అప్పులు, కిస్తీలు, వడ్డీలు, ఉద్యోగుల జీతభత్యాలు, పెన్షన్లు, రెగ్యులర్‌గా ప్రతీ నెలా ఇవ్వాల్సిన ఆసరా పెన్షన్‌లకే సరిపోతోంది. ప్రభుత్వానికి ప్రతీ నెలా సగటున పన్నులు, పన్నేతర ఆదాయం సుమారు రూ.11 వేల కోట్ల వరకూ వస్తోంది. ఇక అప్పులు కూడా ఇప్పటి వరకూ గత ప్రభుత్వం సగటున రూ.3 వేల కోట్ల నుండి రూ.4 వేల కోట్ల తీసుకొచ్చింది. కొత్త ప్రభుత్వం కూడా నెలకు దాదాపు రూ.2 వేల కోట్ల వరకూ అప్పులు చేస్తోంది. మొత్తంగా నెల ఆదాయం రూ. సుమారు రూ.15 వేల కోట్లు అనుకుంటే అందులో ఆసరాకు దాదాపు రూ.1,000 కోట్లు, ఉద్యోగుల జీతాలు, పెన్షన్లకు రూ.4 వేల కోట్లు విధిగా చెల్లించాల్సి ఉంటుంది. ఇటీవల వరకూ చేసిన మొత్తం అప్పులకు 8 నుండి 16 శాతం వరకూ వడ్డీల చొప్పున ప్రతీ నెలా అసలు కింద సుమారు రూ.213 కోట్లు, వడ్డీ కింద దాదాపు రూ.1,750 కోట్లను చెల్లిస్తోంది. ఈ విధంగా ప్రభుత్వానికి వచ్చే ఆదాయం కన్నా ఖర్చులు అధికం కావడంతో ఆదాయ, వ్యయాల మధ్య తీవ్ర వ్యత్యాసం ఏర్పడుతోంది. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో కొత్త ప్రభుత్వం మహాలక్ష్మి యువ వికాసం, రైతు భరోసా, గ్రామ జ్యోతి తదిర పథకాల అమలుకు దాదాపు రూ.80 వేల కోట్లు అవసరం ఉంటుందని అంచనా వేసింది.

# మన రాముడొచ్చాడు

## ఇది ప్రపంచ చరిత్రలో లిఖించే రోజు





**బాలరాముని ప్రాణప్రతిష్ఠ ఎంతో ఆనందాన్నిచ్చింది**

రామ్‌లల్లా ఇక టెంట్‌లో ఉండడు.. గర్భగుడిలోనే

కాలచక్రంలో ఎప్పటికి నిలిచిపోయే ఘట్టం

అయోధ్య రాముడు భారత దేశ ఆత్మ, ప్రతిష్ట

ప్రతిష్ఠాపన అనంతరం ప్రసంగంలో ప్రధాని మోడీ

భారీగా హాజరైన భక్తజనసందోహం

**అయోధ్య, జనవరి 22:** ఎన్నోపోరాటాలు, ఎందరో మహనీయులత్యాగాలు, బలిదానాల తర్వాత మళ్లీమన రాముడు అయోధ్యకువచ్చాడని, ఈ శుభఘడియలు ప్రపంచంలో ఎవ్వరూ మరిచిపోలేరని ప్రధానిమోడీ అన్నారు. 22వ తేదీ ప్రపంచ చరిత్రలో లిఃంచదగిన రోజుగా నిలిచిపోతుందని అన్నారు. ఆధ్యాత్మిక నగరి అయోధ్యలో కొత్తగా నిర్మించిన రామమందిరంలో బాలరాముడినిప్రతిష్ఠించన అనంతరం ప్రధాని అహూతులనుద్దేశించి ప్రసంగించారు. మన రామ్‌లల్లా ఇక టెంట్‌లో ఉండాల్సిన అవసరం లేదని, దివ్యమందిరంలో కొలువుదీరారని ప్రధాని సంతోషం వ్యక్తంచేసారు. ఈరోజు రామభక్తులంతా ఆనంద పరవశంలో ఉన్నారని, ఈకార్యక్రమం ఆలశ్యం అయినందుకు క్షమించాలని ఆ సీతారామచంద్రస్వామిని వేడుకుంటున్నట్లు తెలిపారు. ఈరోజు అందరి కల సంపూర్ణసాకారం అయిందని, శ్రీరామచంద్రుడు అందరినీ తప్పనిసరిగా క్షమిసానతరని తాను విశ్వసిస్తున్నట్లు తెలిపారు. 2024 జనవరి 22వ తేదీ కేవలం తేదీ మాత్రమే కాదని, కొత్త కాలచక్రానికి ప్రతీకగా నిలిచిందన్నారు. ఈ సమయానికి పరిపూర్ణ దివనయత్వం ఉందని, కొన్ని వందల ఏళ్ల తర్వాతకూడా ఈ తేదీని ప్రజలు గుర్తుంచుకుంటారని ఈ క్షణం కోసం అయోధ్య ప్రజలు వందల ఏళ్లుగా నిరీక్షించారని గుర్తుచేసారు. స్వాతంత్ర్యం ≫2



సోమవారం ఆయోధ్య ఆలయంలో బాలరాముని ప్రాణప్రతిష్ఠలో ప్రత్యేక పూజలు చేస్తున్న ప్రధాని మోడీ, ఆర్ఎస్ఎస్ చీఫ్ భగవత్, గవర్నర్ ఆనందిబెన్, యుపి సిఎం ఆదిత్యనాథ్

**అయోధ్యలో అంగరంగ వైభవంగా**

## కొలువుదీరిన బాలరాముడు

2లో

పద్మపీఠంపై దేదీప్యమానంగా వెలిగిన నీలమేఘశ్యాముడు

**84 సెకన్ల అభిజిత్ ముహూర్తంలో ఉదయం 12.29కి ప్రాణప్రతిష్ఠ**

**గర్భగుడిలో ప్రధానితో పాటు ఆశీనులైన ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్ భగవత్, గవర్నర్ ఆనందిబెన్, సిఎం ఆదిత్యనాథ్**

## 6 గ్యారంటీల 'ప్రజా బడ్జెట్'!

వేగంగా సాగుతున్న పద్దుల కూర్పు

నీటి పారుదల, వ్యవసాయానికి ప్రాధాన్యం

వివిధ రంగాలపై రోజువారీ సమీక్షలు

సీఎం రేవంత్ సమీక్ష తర్వాత తుదిరూపు

**హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త:** సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ తొలి వార్షిక బడ్జెట్ కూర్పు వేగంగా జరుగుతోంది. సీఎం ఇప్పటికే ప్రభుత్వ ప్రాధాన్యతల మేరకు చేసిన సూచనలు మేరకు ప్రభుత్వ యంత్రాంగం శాఖల వారీగా బడ్జెట్ పత్రిపాదనలను స్వీకరిస్తున్నది. మారిన ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా ప్రతిపాదనలు, అంచనాలు, కేటాయింపులు రెడీ అవుతున్నాయి. బడ్జెట్ సైజ్ ముఖ్యమనే కోణంలో కాకుండా వాస్తవికతకు పెద్దపీట వేస్తూ లక్ష్యాలు 100శాతం చేరుకోవడం, ప్రజలికిచ్చిన హామీలను నిక్కచ్చిగా అమలు చేయడమే ఈ దఫా కేంద్రం ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్న నేపథ్యంలో ఇంకా పూర్తిస్తాయి బడ్జెటా లేక ఓటానా అనే అంశంపై స్పష్టత లేకపోయినా మొత్తం ఏడాదికి ప్రతిపాదనలు కోరుతూ ఆర్థిక శాఖ అన్ని డిపార్ట్‌మెంట్‌లకు ఆదేశాలు జారీ చేసింది. సీఎం రేవంత్‌రెడ్డి విదేశీ పర్యటన ముగించుకుని రాష్ట్రానికి చేరుకోవడంతో ఈవారంలో శాఖల వారీగా చేసిన పత్రిపాదనలపై సవివరంగా సమీక్షించి ప్రభుత్వ ప్రాధాన్యతలను ఆర్థిక శాఖ వర్గాలకు వెల్లడించే అవకాశం ఉంది. తదనుగుణంగా మార్పులు, చేర్పులు చేసి ఫిబ్రవరి తొలివారంలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టాలని ≫2



విదేశ పర్యటనలను ముగించుకొని సోమవారం శంషాబాద్ విమానాశ్రయం చేరుకున్న సిఎం రేవంత్‌కు స్వాగతం పలుకుతున్న ప్రభుత్వ సలహాదారు వేణుగోపాల్

## రాహుల్‌కు రక్షణలో అసోం ప్రభుత్వం విఫలం

**బిజెపి దాడిని అందరూ ఖండించాలి**

**క్యాండిల్‌తో కాంగ్రెస్ నిరసన ర్యాలీ**

**ఐటి మంత్రి శ్రీధర్‌బాబు**

**హైదరాబాద్, జనవరి 22,ప్రభాతవార్త:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి భద్రత కల్పించడంలో అస్సాం ప్రభుత్వం విఫలమైందని బిజెపి కార్యర్తలు గుండాల వలే ప్రవర్తిస్తున్నారని ఐటి,పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు ఆరోపించారు. భారత్ న్యాయ యాత్రలో ఉన్న రాహుల్‌గాంధీపై అస్సాంలో బిజెపి గుండాలు అడ్డుకొని దాడిచేయడానికి ప్రయత్నించడాన్ని నిరసిస్తూ ఏఐసిసి ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం సాయంత్రం బషీర్‌బాగ్ బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహం నుంచి కాంగ్రెస్ నిరనస ప్రదర్శన మొదలు పెట్టి ట్యాంక్‌బండ్ వద్ద అంబెద్కర్ విగ్రహం వద్ద ముగించారు. కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి క్యాండిల్‌తో నిరసన ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ర్యాలీలో పాల్గొన్న మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీకి రాహుల్‌గాంధీకి బిజెపి నాయకులు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.దేశవ్యాప్తంగా కాంగ్రెస్ కు ప్రజల నుంచి ఆదరణ పెరగడంతో అది చూసి బిజెపి నాయకులు జీర్ణించుకోవడంలేదని ఆరోపించారు. బిజెపి కార్యకర్తల వలే మా కాంగ్రెస్ కార్యర్తలు దాడులు చేయగలరు కానీ మేం గాంధేయవాదు లమని ప్రజాస్వామిక స్ఫూర్తితో వ్యవహరిస్తామని శ్రీధర్‌బాబు అన్నారు. మేం ఏనాడు ఇతర రాజకీయ పార్టీలపై దాడుల చేయలేదని ఆయన వివరించారు. ప్రజాస్వామ్యంను రక్షించడంలో కాంగ్రెస్ పార్టీ ముందు ఉంటుందని ఆయన తెలిపారు. బిజెపి గుండాల దాడిని సభ్యసమాజం తీవ్రంగా ఖండించాలని ఆయన కోరారు. ఏఐసిసి కార్యదర్శి తెలంగాణ ఇంచార్జి దీపాదాస్ మున్షీ మాట్లాడుతూ బిజెపి హింసరాజకీయాలు చేయడం మానుకోవాలని హితవు చెప్పారు. రాహుల్‌గాంధీ ≫2



హైదరాబాద్‌లో క్యాండిల్ ర్యాలీలో పాల్గొన్న మంత్రి శ్రీధర్‌బాబు



7లో

ఎమ్మెల్సీలుగా ఏకగ్రీవంగా ఎన్నికైన బల్మూరి వెంకట్, మహేష్ కుమార్ ధ్రువీకరణపత్రాలు అందుకున్న దృశ్యం

## మహేష్, బల్మూరి ఎన్నిక ఏకగ్రీవం

**ప్రత్యేక కమిటీ మధ్యంతర నివేదిక రెడీ**

**అంచెలంచెలుగా కమిటీ నిర్ణయాలు: కోదండరెడ్డి**

**త్వరలోనే కలెక్టర్లతో సమావేశం**

**రికార్డులు లేకపోవడంతో సమస్యలు: సునీల్**

## 'ధరణి'లో సమస్యలపై లోతైన చర్చ



**హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త:** ధరణి పోర్టల్ కారణంగా రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై మధ్యంతర నివేదిక ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిటీ సిద్ధమవుతోంది. ధరణిలో ఉన్న లొసుగులపై చర్చిస్తూ అన్ని అంశాలను పరగణనలోనికి తీసుకుంటోంది. తద్వారా రైతులు ఎదుర్కుంటున్న సమస్యలు త్వరగా పరిష్కారమయ్యేలా కార్యాచరణను రూపొందించనుంది. ఈమేరకు ధరణి సమస్యలు పరిష్కారంపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన ప్రత్యేక కమిటీ సోమవారం సిసిఎల్ఏలో సమావేశమైంది. గత ప్రభుత్వ హయాంలో రూపొందించిన ధరణితో తలెత్తిన ఇబ్బందులతో వాటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు గల అవకాశాలపై సుదీర్ఘంగా చర్చించింది. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ధరణి కమిటి సభ్యుడు ఎం.కోదండరెడ్డి మాట్లాడుతూ లక్షలమంది రైతులు భూమికి ≫2

## హైదరాబాద్ మెట్రో ఫేజ్-2 విస్తరణ

70 కిలోమీటర్ల రూట్‌మ్యాప్ ఖరారు

కొత్తగా మరో నాలుగు కారిడార్లతో నిర్మాణం

7లో







సోమవారం అయోధ్యలో బాలరాముడి విగ్రహ ప్రతిష్ఠకు హాజరైన చినజీయర్ స్వామి, బాబా రాందేవ్, టిడిపి అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్‌కల్యాణ్, పలువురు బాలీవుడ్ నటులు

# మన రాముడొచ్చాడు

≫ వచ్చాక కూడా దశాబ్దాలపాటు న్యాయపోరాటంచేసామని, ఇన్నేళ్లకు మన స్వప్నం సాకారం అయిందన్నారు. శ్రీరాముడి ఆశీస్సులతో ఈ అద్భుత ఉత్సవంలో పాల్గొనే అవకాశం దక్కిందని, ఈరోజు దేశమంతా దీపావళి జరుపుకుంటున్నదని, ఈరాత్రికి ప్రతి ఇంటా రామజ్యోతి వెలగాలని మోడీ పిలుపునిచ్చారు. భాష ఏదయినా రాముడు అందరికీ ఆరాధ్య దైవం. రాముడు లోకానికి ఆదర్శం అని ఎఆరాముడే భారత్‌కు విధివిధాన కర్త అని శ్రీరాముడు అనంతకోటికి నిరంతర దైవం అని పేర్కొన్నారు. రామలయం నిర్మాణంలో ఎన్నో అడ్డంకులు వచ్చాయని, చివరకు న్యాయమే గెలిచిందని ప్రధాని పేరొనకన్నారు. న్యాయవ్యవస్థకు రుణపడి ఉంటామని ఈ శుభఘడియలకోసం 11రోజుల దీక్షకూడా వహించానని, రాముడితో అనుబంధం ఉన్న క్షేత్రాలన్నీ సందర్శించానని,ఎపీలోని లేపాక్షి ఆలయం, తమిళనాడులోనిరామేశ్వర ఆలయాన్ని దర్శించుకున్నానన్నారు. సాగర్‌నుంచి సరయూ వరకూ రామనామం జపించానని వెల్లడించారు. ఈ క్షణం దేశప్రజల సహనం, పరిపక్వతకు నిదర్శనంగా నిలిచిందని ఇది మన విజయానికే కాదు వినయానికి కూడా సూచికగా నిలిచిందన్నారు. కొందరు వ్యక్తులు మన సమాజ ఆత్మను అర్థంచేసుకోలేకపోయారని, రామనామం ఈ దేశప్రజల కకణంలోనే నిండి ఉందని దేశ సంస్కృతి కట్టుబాట్లకు రాముడే మూలమని మోడీపేర్కొన్నారు. ఇది విగ్రహ ప్రాణప్రతిష్ట మాత్రమే కాదని, మన విశ్వాసాలకు ప్రాణప్రతిష్ట అని అన్నారు. ఆయన ఆదర్శం విలువలు క్రమశిక్షణ మనకు శిరోధార్యమన్నారు. "సియావర్ రామచంద్రజీకి జై" అన్న నినాదంతో ప్రధానిమోడీ తన ఉద్వేగభరితమైన ప్రసంగం కొనసాగించారు. శ్రీరామచంద్రకీజై మనరాముడొచ్చాడు అంటూ అతిథులు, రామభక్తుల హర్షాతిరేకాలమధ్య ప్రధాని తన ప్రసంగంకొనసాగించారు. ఇకపై రామ్‌లల్లా షామియానాలో ఉండాల్సిన అవసరం లేదని, దివ్యమందిరంలో కొలువుదీరారని ప్రధాని ప్రకటించారు. ఎక్కడ రాముడు ఉంటాడో అక్కడే హనుమంతుడు ఉంటాడనిచెప్పారు. సేవా, చింతన భక్తిని హనుమంతుడినుంచి ప్రేరణ పొందాలని మోడీసూచించారు.



తన నివాసంలో సోమవారం రాత్రి దీపాలు వెలిగించిన ప్రధాని మోడీ

## ప్రతి ఇంటా దీపాలే!

### తన నివాసంలో దీపాలు వెలిగించిన మోడీ

**న్యూఢిల్లీ, జనవరి 22:** అయోధ్యలో రామమందిరంప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం రోజున దేశవ్యాప్తంగా ప్రతి కుటుంబంలోను దీపాలు వెలిగించాలని ప్రధానిమోడీ ఇచ్చిన పిలుపుమేరకు దేశవ్యాప్తంగా ప్రతి ఇంటా దీపాలు వెలిగించారు. ఈవేడుకను పురస్కరించుకుని రాత్రికి ఇళ్లల్లో దీపాలు వెలిగించాలని, దీపావళి పండగలా చేసుకోవాలనిప్రధానమంత్రి మోదీ పిలుపునిచ్చిన సంగతితెలిసిందే. ఈ నరకమంలోనే ఢిల్లీలోని తన నివాసంలో ప్రధానిమోడీ దీపాలు వెలిగించారు. రామ్‌లల్లాచిత్రపటానికి మోడీ స్వయంగా హారతులిచ్చారు. ఇందుకు సంబంధించిన పోటోలను తన ఎక్స్ ఖాతాలో పోస్టుచేసారు. దేశవానయప్తంగాకూడానరపజలు ఆనందోత్సాహాల నడుమ ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. సోమవారం మధ్యాహ్నం ప్రధానిమోడీ చేతులమీదుగా రామ్‌లల్లా విగ్రహ ప్రాణప్రతిష్ట జరిగిన సంగతి తెలిసిందే. ఈ పవిత్ర దినం చరిత్రలో నిలిచిపోతుందని, అందుకు గుర్తుగా ప్రతి ఇంటా రామదీపాలను వెలిగించాలని మోడీ పిలుపునిచ్చారు. ఆయన పిలుపునను అనుసరించే ఉత్తరప్రదేశ్,గుజరాత్, ఢిల్లీ, ఇతర ఉత్తరాదిరాష్ట్రాలతోపాటు దక్షిణాదిలోకూడా ప్రతీఇ ఇంటా దీపాలను వెలిగించి వేడుక నిర్వహించారు.ప్రత్యేక పూజలు చేసారు.

## అయోధ్యలో అంగరంగ వైభవంగా

# కొలువుదీరిన బాలరాముడు

**అయోధ్య, జనవరి 22:** ఆధ్యాత్మిక నగరి అయోధ్య మొత్తం రామనామంతో మారుమోగింది. ఈ దివ్యక్షణాలకోసం విశ్వమానవాళి ఎదురుచూసిన క్షణాలు స్వయంగా వీక్షించడంతో వారి జన్మధన్యమయిందని భావించారు.దేశ విదేశాల్లో భక్తులందరూ ఎంతో ఉత్కంఠగా ఎదురుచూసిన క్షణాలు రావడంతో ఆనంద పరవశులై ఆ దివ్యక్షణాలను వీక్షించారు.పవిత్రకార్యంకోసం ధరిత్రి నలుమూలలా ఎదురుచూసిన మానవాళికి ఆ క్షణాలు ఒక్కసారిగా సాక్షాత్కరించడంతో ఉద్విఘ్నభరితం అయ్యారు. ఐదుశతాబ్దాలనాటి కలను నిజంచేస్తూ ఆధ్యాత్మిక పురిలో ఎంతో వైభవంగా నిర్మించిన రామమందిరంలో బాలరాముడు కొలువయ్యాడు. ముందుగా నిర్ణయించిన దివ్యముహూర్తానికే బాలరాముడిప్రాణ ప్రతిష్ట జరిగింది. మొత్తం 84 నిమిషాలపాటు సాగిన ఈ పవిత్రకార్యక్రమం ఆసాంతం మోడీ ఎంతో భక్తిప్రపత్తులతో నిర్వహించారు. కాశీనుంచి వచ్చిన ప్రధానాచార్యులతోపాటు అయోధ్య రామమందిర ట్రస్టు ప్రతిపాదించిన ఆచార్యుల వేద ప్రవచనాలమధ్య బారాముడికళ్లకు కట్టిన పవిత్ర వస్త్రాన్ని తొలగించి ప్రాణప్రతిష్టచేసినట్లు ప్రకటించారు. సరిగ్గా అభిజిత్ లగ్నంలో బాలరాముడిప్రాణప్రతిష్ట జరిగింది. మధ్యాహ్నం 12 గంటలనుంచే వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల మధ్య ప్రాణప్రతిష్ట కార్యక్రమాలనుప్రారంభించారు. ప్రధానిమోడీ గర్భాలయంలోనికి తన వెంట తెచ్చిన పట్టువస్త్రాలు, వెండి ఛత్రాన్ని శ్రీరామచంద్రునికి సమర్పించారు. రామ్‌లల్లా విగ్రహం వద్ద ప్రత్యేక పూజలుచేసారు. స్వామికి మొట్టమొదటి హారతిని ప్రధాని మోడీ స్వయంగా అందించారు. అనుష్టానంతో ఉన్న మోడీ ఎంతో పవిత్రకార్యంగా పట్టువస్త్రాలతో రామాలయంలోకి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాలరాముడిపాదాలను తాకి ప్రణమిల్లారు. అనంతరం విగ్రహం ఎదుట సాష్టాంగ నమస్కారంచేసారు. పూజాఘట్టంలోని ప్రతి అంశాన్ని ప్రధాని ఎంతో పవిత్రంగా భావించి నిర్వర్తించారు. బాలరాముడి ప్రాణప్రతిష్ట అనంతరం జరిగిన తొలిదర్శనంతోప్రపంచం పులకించిపోయింది. ఎడమచేతిలో విల్లు, కుడిచేతిలో బాణం స్వర్ణాభరణాలతో, చిరుధరహాసంతో ప్రసన్నవదనుడైన బాలరాముడు ప్రపంచ మానవాళికి దర్శనమిచ్చాడు. ఐదుశతాబ్దాలుగా ఎదురుచూసిన రామమందిరం ఇపుడు దర్శనమిస్తోందనిభక్తులు పరవశించిపోయారు. జైశ్రీరాం, సియారాం, శ్రీరామచంద్రమహారాజ్‌కీజైఅంటూ నినాదాలతో అయోధ్య మొత్తం మారుమోగిపోయింది. ప్రాణప్రతిష్టసమయంలోనే అయోధ్యలో రామమందిరంపై పూలవర్షం కురిపించారు. రామ్‌లల్లా విగ్రహప్రతిష్టాపన మహోత్సవం కోసం అయోధ్య ను సర్వాంగసుందరంగా అలంకరించారు. నగరం మొత్తం ఆధ్యాత్మిక శోభతో నిండిపోయింది. ఎటుచూసిన రామనామ స్మరణతో మారుమోగింది. నగరమంతా రామ్‌లీల, భగవద్గీత కథలు, భజనలు,సాంస్కృతిక ప్రదర్శనలతోనే నిండిపోయింది. గర్భగుడిలోకి ప్రధానిమోడీ, ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్, గవర్నర్ ఆనందిబెన్ పటేల్, ఆర్‌ఎస్‌ఎస్ అధినేత మోహన్‌భగవత్, శ్రీరామందరి తీర్థక్షేత్ర ట్రస్టు కార్యదర్శి చంపత్‌రాయ్‌లు మాత్రమే ఉన్నారు. ఇతరప్రముఖులందరికీ కూడా 30 అడుగుల దూరంలోనే ప్రత్యేక ఏర్పాట్లుచేయడంతో ప్రాణప్రతిష్ట కార్యక్రమం నిర్విఘ్నంగా కొనసాగింది. ప్రాణప్రతిష్ట అనంతరం ప్రధానిమోడీకి వేదపండితులు బంగారు ఉంగరాన్ని తొడిగారు. పూలమాలలు వేసి పవిత్ర వస్త్రాలతో మోడీని సత్కరించారు.



సోమవారం అయోధ్య గర్భాలయంలో బాలరామునికి సాష్టాంగ నమస్కారం చేస్తున్న ప్రధాని మోడీ

# 'ధరణి'లో సమస్యలపై లోతైన చర్చ

≫ సంబంధించిన పాస్ బుక్కులు లేకపోవడంతో వారికి లబ్ది చేకూరడం లేదన్నారు. అందుకే చట్టాల్లో మార్పులు చేయాల్సిన అవసరం ఉందన్నారు. రెండు మూడు అంచెలుగా ధరణి కమిటీ నివేదికలు ప్రభుత్వానికి సమర్పించడం జరుగుందనీ, దాని ఆధారంగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని చెప్పారు. 2014 వరకు రైతులకు భూముల హక్కుల విషయంలో ఎలాంటి సమస్యలు రాలేదన్నారు. గత ప్రభుత్వం చేసిన చట్టాలలో అనేక లోపాలు ఉన్నాయనీ, దీంతో చాలా మంది రైతులకు రైతు బంధు సాయం కూడా అందలేదని చెప్పారు. ఈ సమస్యలన్నింటినీ పరిష్కరించాల్సి ఉందన్నారు. ధరణిలో లోపాల కారణంగా లక్షల మంది రైతులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. మరో సభ్యుడు రేమండ్ పీటర్ మాట్లాడుతూ ధరణిలో ఉన్న సమస్యలను అర్థం చేసుకుంటున్నామనీ, త్వరలోనే నివేదిక ఇస్తామన్నారు. ధరణి పోర్టల్‌లో లొసుగులపై చర్చిస్తున్నామనీ, అన్ని అంశాలను పరిగణనలోనికి తీసుకుంటున్నట్లు తెలిపారు. మరో సభ్యుడు సునీల్ మాట్లాడుతూ ధరణిలో ఉన్న సమస్యలు అన్నింటినీ జిల్లా పరిధిలోనే పరిష్కరించనున్నట్లు తెలిపారు. ధరణి ఒక్కటే సమస్య కాదనీ, ఇతర డిపార్ట్‌మెంట్‌లలో అధికారులతో కూడా చర్చించాల్సిన అవకాశం ఉందన్నారు. ప్రతీ రాష్ట్రంలో భూముల రికార్డులను కంప్యూటర్లలో నమోదు చేశారనీ, అయితే, తెలంగాణలో లోపభూయిష్టమైన ధరణి పోర్టల్ కారణంగా వేలాది మంది రైతుల భూములు రికార్డులలో నమోదు కాలేదన్నారు. అందుకే ధరణి సమస్యలపై చాలా మంది కోర్టుకు వెళ్లారని తెలిపారు. ఇదిలా ఉండగా, ధరణి కమిటీ సభ్యులకు పోర్టల్ డిజైనర్ సహకరించడం లేదని తెలిసింది. దరణి సమస్యలపై అధ్యయనానికి నియమించిన ప్రత్యేక కమిటీ అడిగిన వివరాలను అందించడానికి సదరు ఫోర్టల్ రూపొందిన ఫాల్కన్ కంపెనీ స్పందించడం లేదని సమాచారం.

# 6 గ్యారంటీల 'ప్రజా బడ్జెట్'!

≫ యోచిస్తున్నారు. కాగా, శాఖల వారీగా గత కేటాయింపులు, రివైజ్డ్ ఎస్టిమేట్స్(సవరించిన అంచనాలు), వాస్తవికతతో చేసిన వ్యయాలు, మిగులు, ఇంకా చెలింపులు, పెండింగ్‌ల వంటి వివరాలను ఆర్ధిక శాఖకు సమర్పించాయి. ఒకట్రెండు శాఖలు మినహా అన్ని శాఖలనుంచి ప్రతిపాదనలు అందినట్లు ఆర్ధిక శాఖ వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుత ఆర్ధిక యేడాది రూ. 2,90,396 కోట్ల బడ్జెట్‌లో గత ప్రభుత్వ అపసవ్య విధానాలతో రూ. లక్ష కోట్ల మేర కోత పడనుందని అంచనా వేస్తున్నారు. కేంద్ర సాయాల్లో కూడా కోతలు తీవ్రం కావడంతో ఆర్ధిక పరిస్థితిపై భారీ ప్రభావం పడనున్నది. రాబడుల్లో అంచనాల చేరికలో వైఫల్యాలు, మితిమీరిన ఖర్చులు, బడ్జెటేతర వ్యయాలు లోటుకు కారణం కానున్నాయని తెలిసింది. ఇటువంటి పరిస్థితులు తలెత్తకుండా ప్రభుత్వం ముందుచూపుతో వ్యవహరించాలని ఆదేశించింది.

అయితే ఈ ఏడాది వార్షిక బడ్జెట్ అంతా వాస్తవికతతోపాటు ఆరు గ్యారంటీల అమలు, గత సంక్షేమ పథకాల కొనసాగింపు, కొత్త పథకాలకు నిధుల సమన్వయం, లీకేజీల కట్టడి, అప్పుల నియంత్రణ లక్ష్యంగా అలరారనున్నది. ఈ నెల 18నుంచి ప్రారంభమైన బడ్జెట్ సన్నాహక సమీక్షలు 27 వరకు కొనసాగనున్నాయి. 2024=25 వార్షిక బడ్జెట్‌లో సింహ భాగం నిధుల ప్రాధాన్యత ఇరిగేషన్, ఆరు గ్యారంటీల అమలుకేనని ప్రభుత్వ వర్గాలు సూత్రప్రాయంగా వెల్లడించాయి. అదే ఒరవడిలో అంచనాలు కూడా సిద్ధమవుతున్నాయి. ఈ క్రమంలోనే బడ్జెట్ కసరత్తు చేస్తున్న అధికారులు శాఖల వారీగా నిరుపయోగంగా ఉన్న పీడీ ఖాతాలు, వాటిలో ఉన్న నగదు నిల్వలు, శాఖల వారీగా చేసిన వ్యయాలపై యుటిలైజేషన్ సర్టిఫికెట్లను కోరింది. వాటి ఆధారంగా కొన్ని శాఖలకు కేటాయింపులను తగ్గించనున్నారు. కాగా పార్లమెంట్ ఎన్నికల తర్వాతే కేంద్రం పూర్తిస్థాయి బడ్జెన్‌ను ప్రవేశపెడుతున్న నేపథ్యంలో తెలంగాణకు రావాల్సిన కేంద్ర సాయాలు, గ్రాంట్లు, ప్రత్యేక సాయాలపై స్పష్టత కొరవడనున్నది. ఈ క్రమంలోనే అన్ని రాబడులు, అంచనాలను వాస్తవికత కోణంలో భేరీజు వేసుకున్నాఆకే ముందుయకు వెళ్లాలనే మరో యోచన కూడా ప్రభుత్వం చేస్తున్నది. పార్లమెంటన ఎన్నికలపై ఫోకస్ పెట్టి ప్రస్తుతానికి ఓటాన్ బడ్జెట్ ప్రవేశపెడితే ఎలా ఉంటుందనే రీతిలో కూడా సాలోచనలు చేస్తున్నది. బడ్జెట్ తయారీలో భాగంగా ఆర్ధిక శాఖ వరుస సమీక్షలు చేస్తున్నది. ఉపముఖ్యమంత్రి భట్టి సచివాల యంలో రోజూవారీ సమీక్షలు నిర్వహిస్తున్నారు. ఇరిగేషన్,అటవీ, రవాణా, బీసీ సంక్షేమం, ఆబ్కారీ, విద్య, కార్మిక, మున్సిపల్, ఇంధన, మైనార్టీ సంక్షేమం, హోంశాఖ, న్యాయ శాఖ, ఆర్థిక శాఖలపై వరుస సమీక్షలు పురోగతిలో ఉన్నాయి. ఈ వారం తర్వాత ఆయా శాఖలు అందించే ప్రతిపాదనలపై ఉపముఖ్యమంత్రి భట్టిసమీక్షించిన తర్వాత నేరుగా సీఎం రేవంత్ ఉన్నతస్థాయిలో రివ్యూ చేయనున్నారు. ఆ తర్వాత 2024=25 వార్షిక బడ్జెట్‌పై స్పష్టత రానున్నది.

## వారం - వర్జ్యం

**తేది:** 23-01-2024,మంగళవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
పుష్య మాసం, ఉత్తరాయణం
హేమంత ఋతువు, శుక్లపక్షం
త్రయోదశి రా. 8:40, ఆరుద్ర పూర్తి
వ: 01:53 - 03:35, దు1: 09:04 - 09:49
దు2: రా. 11:10 - 12:01
శుభసమయం ఉ.7:30 - 8:15,
రాహుకాలం - మ. 3:00 - 4:30 వరకు

## వార్తాఫలం

**మేషం** :ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా వుంటుంది. వాహన సౌఖ్యం పొందుతారు

**వృషభ:** రాజకీయ రంగంలోని వారికి అనుకూలం. కొనుగోళ్లను సాగిస్తారు.

**మిథునం** : క్రీడాకారులు మంచి ఫలితాలను సాధించగలుగుతారు. దీక్షా కార్యక్రమాలు చేపడతారు.

**కర్కాటకం** : మీ అభిప్రాయాలతో పెద్దలు కూడా ఏకీభవిస్తారు. అవకాశాలు కలిసి వస్తాయి.

**సింహం** : సొంత నిర్ణయాలను తీసుకుంటారు.కుటుంబ సమస్యలు తీరి ప్రశాంతత పొందుతారు.

**కన్య:** వినోద కార్యక్రమాలకు, విలాసాలకు ఎక్కువ ప్రాముఖ్యతనిస్తారు.

**తుల** : నూతన రంగంలోని వారి తోటి పరిచయాలు ఏర్పడతాయి.

**వృశ్చికం**: శుభవార్తా శ్రవణం చేస్తారు. సలహాలు, సూచనలు ఇచ్చేవారు అధికంగా వుంటారు.

**ధనుస్సు**: స్వార్థ ప్రపంచాన్ని చూసి నివ్వెరపోతారు. పార్ట్ టైం జాబ్బర్ట్స్ ను సంపాదించుకోగలుగుతారు.

**మకరం** : రచనా వ్యాసంగాలను సాగిస్తారు. గృహాలంకరణలకు ప్రాముఖ్యతనిస్తారు.

**కుంభం** : శ్రేయోలాభిషులతో కలిసి చర్చలను సాగిస్తారు.ఆహార నియమాలను పాటించడంమంచిది.

**మీనం** : అనాలోచిత నిర్ణయాలను తీసుకుంటారు. తొందరపాటు దుడుకుతనం కలిగి ఉంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కో౦, హైదరాబాద్

## రాహుల్‌కు రక్షణలో అసోం ప్రభుత్వం విఫలం

≫ ప్రేమను పంచాలని మాత్రమే దేశంలో యాత్ర చేస్తున్నారని విద్వేషంతో బిజెపి శ్రేణులు దాడులు చేస్తున్నారని దుయ్యబట్టారు. కేంద్ర మాజీ మంత్రి రేణుకా చౌదరి అస్సాం ప్రజలు ముఖ్యమంత్రి హేమంత్ బిశ్వశర్మను ఛీ కొడుతున్నారని ఆయన అన్నారు. రాహుల్‌గాంధీపై దాడీ ఆటవికం అని ఆమె అన్నారు. హిమంత్ మాదగ్గర ఉన్నపుడు బాగానే ఉండే వాడు ఇప్పుడు దారుణంగా తయారైనాడని ఆమె వ్యాఖ్యానించారు.

**యాత్ర అడ్డు కోవడం దారుణం: జగ్గారెడ్డి**

రాహుల్‌గాంధీ యాత్రపై బిజెపి దాడిని తీవ్రంగాసభ్యసమాజం ఖండించాలి కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. దేశంలో సామాజికన్యాయం జరగడంలేదని విద్వేషాలు పెరిగిపోతున్నాయని అందుకే రాహుల్ గాంధీ యాత్ర తీస్తున్నారని గుర్తుచేశారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి యాత్రలను అడ్డుకోవడం తగదని హితవు చెప్పారు. గతంలో కన్యాకుమారినుంచి కశ్మీర్ వరకు భారత్ జోడో యాత్ర చేశారని దేశ ప్రజలు అన్నదమ్ములవలే ఉండాలని ఆయన కోరుకుంటున్నారని గుర్తుచేశారు. ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి వెళ్ళిన రాజకీయ నాయకులపై దాడులు ప్రజాస్వామ్యవ్యవస్థకు తలవంపు తెచ్చేవని ఇప్పటికైనా బిజెపి నేతలు గుర్తుపెట్టుకోవాలని ఆయన కోరారు.

ఏఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీ భారత్ న్యాయ యాత్ర చేసేసందర్భంలో ప్రజలనుంచి అనూహ్య స్పందన రావడంతో బెంబేలెత్తి బిజెపి కార్యకర్తలు గూండాల వలే దాడులకు దిగుతున్నారని కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్ ఆరోపించారు. రాహుల్ గాంధీపై దాడి ప్రజాస్వామ్యంపై దాడిగా అభివర్ణించారు. అసోం సోనిత్‌పూర్‌లో దాడి చేశారని రాష్ట్రవ్యాప్తంగా దాడిని నిరసిస్తూ ర్యాలీలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ర్యాలీలో ఏఐసిసి సెక్రటరీ రోహిత్‌చౌదరి, మధుయాష్కీగౌడ్,ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, మాజీ కేంద్ర మంత్రులు బలరామ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:22/01/24

DAY - SINGAM SERIES Dr No:223
1st Prize Rs.100000/- 537162
2nd Prize Rs.7000/- 42090
3rd Prize Rs.3500/-
04557 11205 14496 23168 32409
48863 77548 85780 87605 88464
4th Prize Rs.200/-
0817 1594 4614 5926 6822 7181 7968
8431 8520 8918
5th Prize Rs.100/-
2340 2674 2711 3792 4387 4901 5289
5381 8785 9950
6th Prize Rs.50/-
0005 1148 2250 3650 5029 6341 8506
0034 1187 2300 3798 5165 6709 8875
0045 1217 2337 3960 5387 6767 9092
0126 1526 2387 4107 5563 6853 9399
0259 1528 2552 4290 5564 7012 9460
0263 1572 2613 4299 5601 7137 9479
0395 1742 2614 4302 5725 7209 9680
0560 1759 2872 4403 5732 7389 9710
0734 1790 3004 4461 5733 7415 9808
0823 1869 3279 4597 5779 7420 9857
0828 1878 3361 4755 5887 7752
0842 1899 3381 4829 5904 8027
0979 1929 3571 4834 6008 8064
1093 1963 3626 4893 6046 8237
1133 2038 3634 4898 6155 8451

DAY - KUIL SERIES Dr No:223
1st Prize Rs.100000/- 873746
2nd Prize Rs.7000/- 06045
3rd Prize Rs.3500/-
12609 26653 29241 54452 58793
63379 71709 88153 92701 98203
4th Prize Rs.200/-
0708 0879 1581 2105 3337 6981 7527
7676 8627 9816
5th Prize Rs.100/-
0758 1250 3925 4658 4794 6480 6830
7213 8362 8888
6th Prize Rs.50/-
0031 1604 3138 4491 6084 7742 9158
0171 1659 3189 4550 6424 7775 9313
0204 1661 3328 4570 6440 7810 9337
0294 1665 3334 4601 6444 7930 9431
0417 1711 3550 4693 6552 8126 9444
0481 1801 3573 4778 6578 8375 9635
0648 1922 3698 4789 6763 8454 9761
0690 1983 3710 4839 6771 8462 9763
0789 2077 3726 4844 6940 8467 9929
0915 2126 3779 4869 6997 8566 9947
0981 2248 3922 5302 7068 8576
1021 2261 3950 5371 7361 8596
1323 2709 4034 5548 7538 8597
1439 2746 4272 5598 7681 8843
1576 2998 4466 5640 7686 9020

### ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:22/01/24

DAY - ROSA SERIES Dr No:223
1st Prize Rs.100000/- 189881
2nd Prize Rs.7000/- 22290
3rd Prize Rs.3500/-
08201 29107 32449 34399 43657
49694 62726 72324 72533 95986
4th Prize Rs.200/-
1237 1866 2991 3410 4251 5823 5870
5940 7654 9445
5th Prize Rs.100/-
1220 2714 4852 5050 5375 6803 6812
6862 7276 8573
6th Prize Rs.50/-
0022 0712 2918 4681 5836 6938 9073
0032 0831 3057 4858 5964 7100 9420
0065 0856 3183 4889 6038 7213 9475
0069 0913 3269 4914 6182 7692 9477
0114 1007 3462 4997 6227 7997 9516
0130 1066 3514 5085 6263 7999 9700
0197 1247 3639 5130 6296 8140 9742
0203 1439 3692 5224 6396 8235 9786
0258 1537 3762 5225 6403 8466 9946
0296 1582 3880 5296 6421 8625 9962
0341 1650 3959 5347 6435 8727
0351 1871 3974 5420 6504 8773
0390 1985 4001 5565 6510 8947
0466 2264 4452 5660 6628 8986
0601 2543 4461 5667 6670 9055

DAY - DEAR SERIES Dr No:223
1st Prize Rs.100000/- 345829
2nd Prize Rs.7000/- 65553
3rd Prize Rs.3500/-
08992 19853 23680 28974 35296
38904 40763 48493 68352 91965
4th Prize Rs.200/-
0419 3994 4470 4530 5362 5879 7010
7195 7236 9830
5th Prize Rs.100/-
1210 1792 3065 4256 4902 5499 7071
7371 7538 9708
6th Prize Rs.50/-
0044 1359 2662 4253 5781 7114 9107
0151 1409 2681 4406 6091 7260 9234
0153 1453 2998 4577 6166 7511 9441
0186 1511 3079 4701 6211 7603 9557
0229 1608 3161 4703 6305 7692 9602
0410 1665 3241 4874 6507 7721 9610
0425 1710 3254 4983 6522 7826 9847
0580 1880 3271 5082 6622 7894 9911
0690 1895 3309 5134 6663 7937 9963
0713 1948 3344 5157 6750 8303 9983
0923 2355 3381 5266 6784 8350
1009 2408 3684 5273 6803 8375
1124 2415 3983 5332 6833 8741
1188 2489 4155 5723 6864 8744
1328 2541 4238 5764 6913 8834

### THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:22/01/24

DAY - THANGAM SERIES Dr No:223
1st Prize Rs.100000/- 722213
2nd Prize Rs.7000/- 21891
3rd Prize Rs.3500/-
03159 09391 15067 25219 32309
34020 41784 48407 54773 74188
4th Prize Rs.200/-
0432 1213 2996 4943 6060 6319 7013
7480 8269 9125
5th Prize Rs.100/-
0231 4437 5085 5958 6594 7925 8276
8449 9358 9525
6th Prize Rs.50/-
0017 1270 2651 3681 6670 7866 8631
0023 1367 2688 3748 6789 7893 8658
0044 1448 2745 4114 6942 7907 8794
0167 1503 2795 4171 7063 7991 9093
0265 1581 2916 4358 7207 8014 9169
0282 1618 2933 4543 7288 8046 9480
0298 1627 2945 5063 7434 8103 9528
0370 1886 3118 5151 7446 8126 9624
0423 2245 3143 5223 7484 8129 9920
0451 2380 3197 5624 7511 8143 9953
0495 2391 3367 5739 7582 8158
0625 2490 3375 5815 7621 8397
0762 2579 3385 5986 7724 8472
1036 2599 3593 6159 7751 8558
1234 2645 3653 6437 7787 8568

DAY - VAIRAM SERIES Dr No:82
1st Prize Rs.50000/- 292364
2nd Prize Rs.7000/- 17055
3rd Prize Rs.3500/-
08519 23301 30596 35284 37955
39177 53231 60196 65321 99425
4th Prize Rs.200/-
0211 2103 2613 3841 6263 7113 7411
8226 8709 9137
5th Prize Rs.100/-
0380 1859 4493 5763 7068 7109 8084
9251 9573 9727
6th Prize Rs.50/-
0082 1691 3328 4838 6126 7933 9241
0226 1787 3544 4887 6264 8073 9378
0460 1897 3600 4988 6302 8142 9406
0512 1918 3614 5041 6308 8168 9575
0562 1964 3675 5201 6312 8250 9615
0720 2029 3790 5247 6429 8433 9902
0928 2053 3800 5353 6477 8474 9927
1013 2152 3810 5366 6579 8503 9944
1038 2311 4022 5402 6621 8600 9957
1041 2588 4046 5443 6677 8708 9967
1045 2759 4323 5523 6996 8751
1154 2832 4771 5819 7566 8812
1295 2988 4805 5861 7655 8902
1574 3037 4808 6031 7658 8973
1622 3215 4827 6038 7742 9050

### NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:22/01/24

DAY - NALLANERAM SERIES Dr No:223
1st Prize Rs.50000/- 921141
2nd Prize Rs.7000/- 92135
3rd Prize Rs.3500/-
16049 41025 42564 42664 48863
56945 68207 73029 86248 96786
4th Prize Rs.200/-
1744 2119 4553 6013 7305 7662 8202
8483 8511 9075
5th Prize Rs.100/-
0282 1984 2200 2932 2941 4278 6886
7040 7321 8719
6th Prize Rs.50/-
0005 1110 2840 4475 6512 8122 9162
0108 1256 3335 4653 6527 8254 9209
0174 1295 3413 4731 6698 8301 9583
0175 1342 3439 4747 6780 8302 9609
0332 1452 3443 5070 6921 8358 9634
0364 1479 3591 5090 7093 8445 9636
0455 1850 3706 5201 7269 8526 9726
0527 1858 3938 5303 7338 8663 9739
0585 2066 4096 5359 7417 8798 9857
0593 2152 4131 5434 7476 8861 9869
0780 2184 4252 5581 7520 8882
0844 2509 4306 5732 7680 8968
0909 2602 4400 5872 7818 8979
0915 2678 4401 6110 7901 8990
1090 2693 4470 6125 8061 9038

DAY - MANI SERIES Dr No:82
1st Prize Rs.50000/- 454348
2nd Prize Rs.7000/- 48249
3rd Prize Rs.3500/-
10685 45667 53958 57326 63656
66818 68792 88124 93623 93718
4th Prize Rs.200/-
0262 0859 1578 3835 4842 5070 6308
7360 7991 8173
5th Prize Rs.100/-
0603 1164 1792 2587 3884 5132 5288
6837 7973 9188
6th Prize Rs.50/-
0747 1711 2781 4299 5549 7176 9231
0978 1727 2894 4469 5695 7189 9280
1029 1783 2974 4495 5834 7313 9297
1040 1821 3447 4577 5863 7356 9300
1104 1989 3514 4634 6007 7809 9411
1148 2016 3594 4829 6397 7816 9611
1204 2079 3618 4939 6426 7912 9661
1235 2178 3692 4989 6439 7919 9685
1248 2411 3703 5027 6493 8148 9980
1251 2463 3819 5140 6688 8297 9995
1336 2503 3834 5168 6861 8555
1356 2624 4002 5220 6931 8850
1437 2647 4028 5222 6951 8901
1529 2669 4030 5412 7039 8955
1681 2737 4152 5528 7047 9120

### KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:22/01/24

DAY - KUMARAN SERIES Dr No:223
1st Prize Rs.50000/- 658112
2nd Prize Rs.7000/- 33579
3rd Prize Rs.3500/-
12446 15455 17856 31153 31203
45196 54175 54593 56377 89379
4th Prize Rs.200/-
2084 2546 3625 5314 6481 7559 7684
7868 9396 9424
5th Prize Rs.100/-
0550 0972 1795 4955 5291 6925 7409
8912 9976 9990
6th Prize Rs.50/-
0032 1216 2893 4104 5599 7202 8753
0152 1253 2995 4437 5800 7254 8789
0303 1887 3020 4441 5814 7271 8963
0348 1979 3024 4445 5831 7456 9036
0376 2162 3140 4614 5874 7553 9084
0385 2252 3245 4698 5942 7594 9094
0386 2405 3479 4733 5945 7728 9116
0536 2456 3483 4834 6024 8010 9120
0726 2486 3543 4850 6053 8199 9602
0822 2512 3617 4884 6132 8218 9991
0843 2605 3688 4908 6442 8274
0910 2767 3707 5162 6484 8327
1096 2783 3727 5167 6730 8466
1127 2790 4026 5189 6737 8537
1184 2795 4075 5213 6881 8708

DAY - VISHNU SERIES Dr No:223
1st Prize Rs.50000/- 836308
2nd Prize Rs.7000/- 56832
3rd Prize Rs.3500/-
00209 02684 11867 19859 29620
51719 58966 63673 68715 97876
4th Prize Rs.200/-
1562 4202 4344 4710 5122 5931 7713
7933 9121 9987
5th Prize Rs.100/-
1037 4540 4649 5550 6574 7503 8418
9330 9976 9989
6th Prize Rs.50/-
0061 2382 3671 4831 5863 7253 9045
0229 2472 3682 5036 5867 7327 9244
0269 2546 3727 5068 5952 7478 9320
0564 2639 3745 5105 6200 7573 9450
0691 2667 3751 5261 6206 7625 9503
0800 2743 3945 5276 6588 7681 9701
1200 2793 4060 5351 6615 7792 9737
1207 2825 4098 5386 6670 7936 9779
1263 2875 4153 5407 6720 8048 9794
1431 3260 4266 5450 6738 8294 9841
1541 3374 4325 5473 6761 8439
1832 3504 4352 5547 6852 8444
1999 3514 4571 5668 6907 8815
2170 3594 4728 5775 6959 8892
2374 3598 4769 5822 7235 9038

### SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:22/01/24

DAY - SWARNALAXMI SERIES Dr No:223
1st Prize Rs.50000/- 514706
2nd Prize Rs.7000/- 36939
3rd Prize Rs.3500/-
25285 25561 36243 36540 47503
58554 69408 71609 82379 93671
4th Prize Rs.200/-
1909 2552 2785 2932 3488 5385 5497
6161 6938 9387
5th Prize Rs.100/-
0779 0878 1060 3398 3493 4847 5233
5564 5857 5968
6th Prize Rs.50/-
0138 1727 3005 4119 5569 7620 8979
0159 1728 3007 4127 5622 7699 8990
0284 1818 3096 4208 5624 7713 9002
0285 1824 3177 4263 5672 7787 9154
0427 1879 3239 4352 6003 7797 9224
0582 2086 3253 4437 6022 7936 9395
0612 2107 3343 4640 6245 7942 9509
0726 2149 3672 4678 6559 8133 9905
0910 2510 3712 4755 6878 8230 9971
1196 2577 3713 4831 6899 8232 9995
1213 2617 3851 4987 6980 8266
1285 2670 3905 5123 7099 8367
1309 2844 3965 5226 7101 8631
1414 2945 4054 5319 7244 8966
1451 2970 4098 5557 7599 8973

DAY - LION SERIES Dr No:82
1st Prize Rs.50000/- 946779
2nd Prize Rs.7000/- 68987
3rd Prize Rs.3500/-
13333 13582 24769 35376 46183
57527 68243 79913 81524 92900
4th Prize Rs.200/-
0727 3709 4855 5310 5339 5890 6991
9060 9390 9997
5th Prize Rs.100/-
0398 3516 3946 5068 5471 7421 7922
8002 8333 8373
6th Prize Rs.50/-
0119 1827 2877 4784 5958 7272 8883
0165 1890 2960 4816 5975 7278 8973
0214 1893 3165 4946 6021 7368 8975
0240 1901 3278 5024 6283 7372 9181
0296 1970 3478 5035 6423 7403 9208
0298 2001 3523 5183 6477 7537 9308
0669 2080 3590 5208 6755 7710 9587
0688 2114 3860 5245 6811 7903 9649
1053 2115 4050 5256 6887 7917 9721
1059 2171 4090 5365 6972 8028 9872
1322 2238 4220 5401 7047 8142
1458 2359 4370 5606 7078 8173
1504 2503 4400 5629 7092 8216
1752 2604 4659 5858 7166 8227
1770 2719 4747 5917 7241 8842

# కృష్ణా బోర్డు అజమాయిషీతో కొత్త సమస్యలు

## ఐదువేల మిలియన్ యూనిట్ల జలవిద్యుత్ కోల్పోయే అవకాశం

## టెయిల్‌పాండ్ ప్రాజెక్టులో విద్యుదుత్పత్తి చేసుకోలేం

**హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ తెలంగాణ నీటి పంపకాల విషయలో కేంద్రం ఉదాసీనంగా వ్యవహరించడం ఇరు రాష్ట్రాలకు నీటి వివాదాలు నానాటికి పెరిగి జఠిలం అవుతున్నాయి. ఇప్పటికే దక్షిణాదిలో కర్నాటక, తమిళనాడు మధ్య కావేరి వివాదం జఠిలం కాగా ఇప్పుడు కృష్ణానది విషయంలో అదే తరహా వ్యవహరించంతో తాగునీటికి సాగునీటికి ఇరు రాష్ట్రాలు పోట్లాడుకొనే పరిస్థితి దాపురించింది. కేంద్ర జలశక్తిశాఖ సమస్యలు పరిష్కరించకపోగా కొత్త సమస్యలకు ఆజ్యం పోస్తున్నది. కెఆర్ఎంబి పరధిలోకి కృష్ణానది తేవాలని కేంద్ర జలశక్తి నిర్ణయం పట్ల తెలుగురాష్ట్రాలో ఏకాభిప్రాయం లేదు. కృష్ణా నదిపై ఉన్న ఉమ్మడి ప్రాజెక్టులైన శ్రీశైలం, నాగార్జునసాగర్‌లను కృష్ణా నది యాజమాన్య బోర్డుకు అప్పగిస్తే తెలుగు రాష్ట్రాలల్లో కొత్త సమస్యలు తలెత్తే అవకాశాలు ఉన్నాయి. కృష్ణాయాజమాన్య బోర్డుకు ప్రతి అవసరం కోసం ముందుగా విన్నపాలు పంపుకోవాల్సి న దుస్థితి ఇరు రాష్ట్రాలకు ఉంటుంది. తెలంగాణకు సాగు, తాగు నీటికే కాకుండా జలవిద్యుత్ కూడా దక్కకుండా పోయే అవకాశం ఉంది. కేంద్రజలశక్తి కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ చేసిన ప్రతిపాదనలు రెండు రాష్ట్రాల అధికారులు అంగీకరించడంతో ఏపిభాగంలోని 6, తెలంగాణలో 9 ఔట్‌లెట్ల అప్పగించడం అనివార్యంగా మారింది. హ్యాండింగ్ ఓవర్ ప్రోటోకాల్ వారం రోజుల్లో అమలు పరుచాలని కృష్ణాబోర్డు కార్యదర్శి డిఎం రాయపురే రెండు రాష్ట్రాల ఇఎన్‌సి సభ్యులతో ఏర్పడిన త్రిసభ్య కమిటీకి దేబశ్రీ ఆదేశాలు జారీ చేశారు. అయితే తెలంగాణ ప్రభుత్వం దీనికి సుముఖంగా లేకపోడంతో సుప్రీంకోర్టు వరకు వెళ్ళాలని కేంద్రజలశక్తి శాఖ యోచిస్తున్నది.

కృష్ణా యాజమాన్య బోర్డుకు మన అధికారం ధారాదత్తం చేస్తే సాగుతాగు నీటిపైనే కాకుండా ఐదు వేల మిలియన్ యూనిట్ల జల విద్యుత్ ఉత్పత్తిని చేసుకోలేని పరిస్థితి దాపురిస్తుంది. కెఆర్ఎంబి చేతిలలో పెడితే మనకు అనుకూలంగా విద్యుత్ ఉత్పత్తి చేసుకోవడానికి వీలు పడదు. కెఆర్ఎంబికి దరఖాస్తు చేసుకొంటేనే ఉభయ రాష్ట్రాలకు కృష్ణా నది నీటిని తాకే హక్కు ఏర్పడుతోంది. ముఖ్యంగా తెలంగాణ ఈ విషయంలో తీవ్రంగా వ్యతిరేకతను వ్యక్తం చేస్తున్నది. ఇప్పటికే ఎన్ఎస్‌పి డ్యామ్‌పై కేంద్ర రిజర్వుపోలీసుల పహారాలో ఉంది. కెఆర్ఎంబి అనుమతి ఇస్తేనే నీటిని విడుదల చేసుకోవడానికి వీలవుతుంది. కెఆర్ఎంబికి జలవిద్యుత్‌కు అభ్యర్థన చేసుకోవాలి వారు అనుమతించాలి ఇంతలో ఏ విధానపరమైన జాప్యం జరిగితే జలవిద్యుత్ గ్రిడ్ కుప్ప కూలే అవకాశం ఉంటుంది. థర్మల్ విధానంతో విద్యుత్ ఉత్పాదన చేయాలంటే తొమ్మిది గంటలు పడితే జల విద్యుత్ కొన్ని సెకన్లలోనే ఉత్పత్తి అవుతుంది. టేయిల్‌పాండ్ ప్రాజెక్టు వద్ద కూడా విద్యుత్ ఉత్పతి చేసుకోవడానికి ఆటంకం ఏర్పడే విధంగా ప్రస్తుత రాబోయే కొత్త విధానం సంతరించనున్నది. కృష్ణా జలాల్లో ఇంకా తెలంగాణ వాటా తేలలేదు అయితే ఉమ్మడి ప్రాజెక్టుల నిర్వహణలో నీటివాట తేలే అంశంపై అనిశ్చితి నెలకొంది. కృష్ణా జలాలు తెలంగాణకు ఆంధ్రప్రదేశ్‌కు సగం సగం పంచాలని తెలంగాణ నుంచి డిమాండ్ రాష్ట్రవిభజన నాటి నుంచి వస్తున్నది. గత ప్రభుత్వం ఎందుకో ఏమో ఆవిధానంకు భిన్నంగా నీటి పంపకం ఒప్పొకుంది. శ్రీశైలం నుంచి జలవిద్యుత్ ఉత్పత్తిచేసి 264 టిఎంసిల నీటిని సాగర్‌కు వదలాలనే తెలంగాణ న్యాయమైన డిమాండ్ కూడా కెఆర్ఎంబి చేతిలో ఈ ప్రాజెక్టులుపెడితే అమలు కావనే భయాందోళనతో తెలంగాణ ప్రాంతా ప్రజలు ఉన్నారు.

ఏక పక్షంగా ఎఆర్ఎంబి నిర్ణయం తీసుకోకుండా అపెక్స్ కమిటీవేస్తే తెలంగాణకు న్యాయం జరిగే అవకాశం ఉంది. అంతే కాకుండా ఎవరైనా ఏదైనా ఒక సంవత్సరంకేటాయించిన నీటి కంటే అధికమొత్తం డ్రా చేసుకున్నా లేదా తక్కువ డ్రా చేసుకున్నా మరో సంవత్సరం నీటిని బట్టి అవసరాని బట్టి గతంలో వాడుకోని నీటి మొత్తం ఈ సంవత్సరం కేటాయింపుతో పాటు బ్యాలెన్స్ నీటిని వాడుకొనే, కోతపెట్టే వెసులుబాటు కల్పించాలని తెలంగాణ డిమాండ్ పరిష్కారంకు కెఆర్ఎంబి స్పష్టతలేదు. నాగార్జునసాగర్ ఎడమగట్టు కాల్వ ఆయకట్టుపై కూడా ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉంది. హైదరాబాద్ తాగునీటి అవసరాలు కూడా తీర్చుకోడానికి ఇబ్బంది కలిగే అవకాశం ఉంది. కెఆర్ఎంబిలో ఉమ్మడి ప్రాజెక్టులు చేర్చడం ఆత్మహత్య సదృశ్యమని తెలంగాణ ప్రాంత నీటినిపుణల అభిప్రాయం. టిఆర్ఎస్ ప్రభుత్వం ఉదాసీనత వల్ల ఖమ్మం జిల్లాలోని ఏడు మండలాలను ఆంధ్రప్రదేశ్‌లో కలపడం వల్ల సీలేరు ప్రాజెక్టును కోల్పోయాం ఇప్పుడు విభజన అనంతరం కెఆర్ఎంబి చేతిలో ఉమ్మడి ప్రాజెక్టులు పెడితే తీవ్ర అన్యాయం జరిగే అవకాశం ఎక్కువగా ఉంది. కృష్ణానదిలో నీటి ప్రవాహం తగ్గడంతో ఆంధ్రప్రదేశ్‌లో కృష్ణానది ఆధారంగా చేసుకొని నిర్మించిన పలు ప్రాజెక్టులకు నీటి వసతి కల్పించలేకపోతున్నారు. ఎన్ఎస్‌పి, ప్రకాశం బ్యారేజిలో కూడా నీరు నిండుకోవడంతో విజయవాడ నగరం గుంటూరు వంటి ప్రాంతాల్లో తాగునీటికి ఇబ్బంది కరమైన పరిస్థితి నెలకొంటున్నది. ఫిబ్రవరి మాసంలో తీవ్రమైన నీటి ఎద్దడి ఆంధ్రప్రదేశ్‌లో తలెత్తే అవకాశాలు వున్నాయి..

## రామనామంతో మిరుమిట్లు గొలుపుతున్న ముఖేష్ అంబానీ ఇల్లు!

**ముంబయి, జనవరి 22:** దేశమంతటా రామనామ స్మరణ మార్మోగుతున్న వేళ ప్రముఖ వ్యాపారవేత్త, ఆసియా కుబేరుడు ముకేశ్‌అంబానీ ఇంటిని చూడచక్కగా అలంకరిం చారు. ముంబయి లోని అం బానీ అధికారిక నివాసం యాంటిలియా ఆకర్షణీమైన లైటింగ్‌తో చూపరులను కట్టి పడేస్తోంది. 27 అంత స్తుల భవనం జైశ్రీరాం అని రామ నామా లను ప్రదర్శిం చారు. అయోధ్య రామమందిరాన్ని భవనంపై ప్రదర్శించారు. ఇంటి ప్రాంగణాన్ని సైతం రామ చంద్రుడి బ్యానర్లు, లైట్లతో ఆకర్షణీయంగా అలంకరించారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన చిత్రాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అయోధ్యలో 12.30గంటలకు బాలరాముడి ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం పూర్తయింది. ఈ కార్యక్రమాన్ని వీక్షించేందుకు పెద్దసంఖ్యలో ప్రము ఖులు, సామాన్యజనం హాజరయ్యారు.



## తెలంగాణకు వర్ష సూచన

**హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త:** తెలంగాణలోని రెండు రోజుల పాటు వర్షాలు పడే అవకాశం ఉంది. ఈ నెల 23, 24 తేదీల్లో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురిసే వీలుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారి డాక్టర్ నాగరత్న సోమవారం వెల్లడించారు.

ప్రస్తుతం ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందన్నారు. ఆదివారం నాటి తూర్పు గాలలోని ద్రోణి సోమవారం దక్షిణ అంతర్గత కర్నాటక నుండి ఉత్తర అంతర్గత కర్నాటక, తెలంగాణ, విదర్భ మీదుగా దక్షిణ చత్తీస్‌ఘడ్ వద్ద ఉన్న ఉపరితల ఆవర్తనం వరకూ సముద్ర మట్టానికి 0.9 కిలో మీటర్ల ఎత్తులో కొనసాగుతోందని వివరించారు. సోమవారం క్రింత స్థాయిలోని గాలులు నైరుతి మరియు దక్షిణ దిశల నుండి తెలంగాణ రాష్ట్రం వైపునకు వీస్తున్నాయని తెలిపారు.

# సమాజ విలువలకు తార్కాణం కవులు, రచయితలు, సాహిత్యవేత్తలే

### సాంస్కృతిక, పర్యాకట శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

### ప్రముఖ నవలారచయిత్రి ఇంద్రగంటికి సుశీలానారాయణరెడ్డి సాహితీ పురస్కారం




సాహితీ పురస్కారాన్ని జానకీబాలకు ప్రదానం చేస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంకె.రాము, వరప్రసాదరెడ్డి, శివారెడ్డి తదితరులు

**హైదరాబాద్ (రవీంద్రభారతి), జనవరి 22, ప్రభాతవార్త :** కళలు, సాహిత్యం, కవులు, రచయితలు, కళాకారులు, సాహితీవేత్తలు, సంగీతం, సాహిత్యంలపట్ల సమాజంలో సాంకేతిక పరిజ్ఞానం కారణంగా ఎలక్ట్రానిక్ మాధ్యమాలకు అతుక్కుపోయి ప్రేరణ లోపిస్తుందని, నిజానికి ఇవేవీ లేకుండా ఉంటే ఈ సమాజపరిస్థితి చాలా అధ్వానం, దుర్భరంగా ఉండేదని, వీరందరి కృషివల్లనే ఈమాత్రం సమాజం కొంత విలువలు, పద్ధతులతో ముందుకు సాగుతుందని తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక, పురావస్తుశాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. డా. సి.నారాయణరెడ్డి యావత్ తెలుగుజాతికే గర్వకారణమని, అలాంటి మహోన్నతుడు మళ్లీపుట్టరని ఆయనకు ఘననివాళులర్పించి, కార్యక్రమ నిర్వాహకులను అభినందించారు. ప్రభుత్వ, సంబంధితశాఖ మంత్రిగా కవులను, రచయితలను, కళాకారులను, సాహితీవేత్తలను ప్రభుత్వం గుర్తించి వివిధ కార్యక్రమాలు చేపట్టేటట్లు బాధ్యతలు నిర్వహించి గౌరవించుకుని గొప్ప రచయితలను తయారు చేయడం కోసం తనవంతు ప్రయత్నం చేస్తానని హామీనిచ్చారు. ప్రముఖ సంస్థ రసమయి ఆధ్వర్యంలో పద్మభూషణ్ డా. కె.వి.వరప్రసాదరెడ్డి సభాధ్యక్షతన సోమవారం రాత్రి రవీంద్రభారతి ప్రధాన మందిరంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక, పురావస్తుశాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు విశిష్ట అతిథులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, డా. జుర్రు చెన్నయ్య, రసమయి వ్యవస్థాపక అధ్యక్షుడు డా. ఎం.కె.రాము, సంగీత గురువు రామాచారి, ఎం.కె.ఆర్.ఆశాలత, డా. కె.వి.కృష్ణకుమారి తదితరులతో కలిసి ప్రఖ్యాత రచయిత్రి ఇంద్రగంటి జానకీబాలను ఘనంగా సత్కరించి సుశీలా నారాయణరెడ్డి సాహితీ పురస్కారంతోపాటు లక్ష రూపాయల నగదు, జ్ఞాపిక, ప్రశంసాపత్రం అందజేసి అభినందించారి.

అనంతరం 2009 నుండి 2013వరకు సుశీలా నారాయణరెడ్డి సాహితీ పురస్కార గ్రహీతలు 9మందిని మంత్రి జూపల్లి ఘనంగా సత్కరించారు. గత 4 దశాబ్దాలుగా విశ్వవిఖ్యాత కవి, రచయిత, జ్ఞానపీఠ పురస్కార స్వీకర్త డా. సి.నారాయణరెడ్డి సతీమణి పేరిట ప్రతీసంవత్సరం రచయిత్రులకు సుశీలా నారాయణరెడ్డి సాహితీ పురస్కారం ప్రదానం చేస్తోందని, ఈ సంవత్సరం ప్రముఖ రచయిత్రి ఇంద్రగంటి జానకీబాలకు ఇవ్వనున్నట్లు రసమయి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డా. ఎం.కె.రాము ప్రారంభోపన్యాసంలో తెలిపారు. డా. కె.వి.వరప్రసాదరెడ్డి స్వాగతోపన్యాసంలో డా. సినారెను స్మరించుకొంటూ పురస్కార స్వీకర్త జానకీబాల గొప్ప రచయిత్రి, బహుముఖ ప్రజ్ఞాశాలి, భావకురాలని కొనియాడారు. అనంతరం ఇతర అతిథులు ప్రసంగించారు.

## సిటీ పోలీసు విభాగంలో 150 ఎస్‌పిఒ ఖాళీల భర్తీ

**హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త:** నగర పోలీసు విభాగంలో 150 స్పెషల్ పోలీసు ఆఫీసర్ల (ఎస్‌పిఒలు) ఖాళీలను భర్తీ చేసేందుకు పోలీసు శాఖ నిర్ణయించింది. 58 ఏళ్లలోపు వయస్సు కలిగిన మాజీ సైనికులు, పారా మిలటరి సిబ్బంది, విశ్రాంత పోలీసు అధికారులు ఇందుకు అర్హులు. ఇందులో తెలంగాణ రాష్ట్రానికి చెందిన వారికి ప్రాధాన్యత ఇస్తారు. ఇందుకు సంబంధించిన ఆధారాలు అంటే ఆధార్ కార్డు లేదా ఓటర్ ఐటి, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి వుండాలి. పారా మిలటరీ, పోలీసు సిబ్బంది రెండేళ్ల ముందు పదవీ విరమణ తీసుకుని వుండాలి. వీరికి గరిష్ట వయస్సు 61 ఏళ్ల వరకు పొడిగింపు వుంటుంది. ఎంపికైన వారికి నెలకు 26 వేల రూపాయల వేతనం ఇస్తారు. ఎలాంటి సెలవులు వుండవు. వేతన చెల్లింపులు లేకుండా అవసరమైతే సెలవులు మంజూరు చేస్తారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు డిశ్చార్జ్ బుక్, డిశ్చార్జ్ సర్టిఫికేట్, రిటైర్‌మెంట్ ఆర్డర్, ఆధార్ కార్డ్, పాన్ కార్డ్, డ్రైవర్ అభ్యర్థులకు డ్రైవింగ్ లైసెన్స్, టెక్నికల్ అభ్యర్థులకు ఇందులో అనుభవం కలిగిన సర్టిఫికేట్, మూడు పాస్‌పోర్టుసైజ్ ఫోటోలతో పేట్లాబూర్జులోని సిటీ సాయుధ బలగం హెడ్ క్వార్టర్స్ (సిఎఆర్)లో ఈ నెల 27వ తేదీ సాయంత్రం ఐదు గంటలలోపు దరఖాస్తు చేయాలని సిఎఆర్ జాయింట్ పోలీసు కమిషనర్ సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.

## వరంగల్ నగరంలో భక్తి పారవశ్యం

### అద్వితీయ ఘట్టం వేళ పులకించిన భక్తులు

### రామనామ స్మరణతో మార్మోగిన ఆలయ పరిసరాలు

### జిల్లా వ్యాప్తంగా శోభయాత్రలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు

**ప్రభాతవార్త, వరంగల్ :** జిల్లాలో ఎక్కడ విన్న రామనామమే.. ఎక్కడ చూసిన రాముడు భక్తులే.. పురవీధుల్లో ఎక్కడ చూసిన శ్రీరాముడి సంకీర్తనలే.. అంతా రామమయం..అయోధ్యలో బాలరాముడి ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవం నయనాందకరంగా సాగింది. సోమవారం మధ్యాహ్నం అభిజిత్ ముహూర్తాన సరిగ్గా 12.29 నిమిషాలకు జగదభిరాముడు చిరుదరహాసంతో భక్తకోటికి కనువిందు చేశాడు. కోట్లాది ప్రజల వందల ఏళ్ల నాటి కల సకారమైంది. ఈ సమమంలో భక్తకోటి ప్రజలు రామ..నీ రూమమెంతో మధురం అంటూ తరించిపోయారు. జై శ్రీరామ్ నినాదంతో ఆయోధ్య మార్మోగింది. ఈ అద్భుత క్షణాలను నేరుగా అస్వాదించలేకపోయిన వారు పలు చానళ్ల ప్రత్యక్ష ప్రసారం చేయడంతో ఇళ్లలో టీవీలకు అతుక్కుపోయి కార్యక్రమం ఆసాంతం వీక్షించారు.

**ఆలయాల్లో పూజలు**

అయోధ్య బాలరాముడి విగ్రహానికి ప్రాణప్రతిష్ఠ జరిగిన సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఆధ్యాత్మిక వాతవరణం నెలకొంది. ఆలయాలు, నివాస ప్రాంతాలు, వ్యాపార సముదాయాలు, కాలనీలు, విద్యాలయాలు అంతా రామమయం అయ్యాయి. పలు చోట్ల రాముడి, సీత, లక్ష్మణుడి వేషధారణలతో భారీ ర్యాలీలు, శోభ యాత్రలు నిర్వహించారు. కూడళ్ల వద్ద టపాకాలు కాలుస్తూ నృత్యాలు చేస్తు సంబురాలు చేసుకున్నారు. పలు చోట్ల ఏర్పాటు చేసిన ఎల్ఈడీ స్కీన్ ద్వారా లైవ్‌లో వీక్షించించి తన్మయత్వం పొందారు.

## అయోధ్యకు వెయ్యి కిలోమీటర్ల దూరంలో

# మరో రామాలయం!

**ఫతేగడ్, జనవరి 22:** అయోధ్యలో బాలరాముడు కొలువుతీరిన క్షణాల్లోనే ఒడిశాలోకూడా రామాలయాన్ని ప్రారంభించారు. అయోధ్యకు సుమారు వెయ్యికిలోమీటర్లదూరంలో భువనేశ్వర్‌కు సమీపంలో ఈ రామాలయం నిర్మాణంప్రారంభించి దాదాపు 150 మంది కార్మికులు ఏడేళ్ళ పాటు శ్రమించి పూరినతచేసారు. సముద్ర మట్టానికి దాదాపు 1800 అడుగల ఎత్తులో నిర్మించిన ఈ క్షేత్రం ఆధ్యాత్మిక కేంద్రంగా విలసిల్లుతుందని స్థానికులు చెపుతున్నారు. ఆలయ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని వందలమంది భక్తులు రాముడిని దర్శించుకున్నారు. ఇక్కడి స్థలానికి కూడా ఘనమైన చరిత్ర ఉంది. కరవు పరిస్థితులు తలెత్తినపుడు ఆప్రాంత ప్రజలంతా ఒకేచోటచేరి ప్రార్థనలుచేస్తే వర్షాలు కురుసాన తయనినమ్మకం. అందుకే ఈప్రాంతాన్ని గిరిగోవర్ధన్ అని పిలుసానతరు. సాంప్రదాయ ఒడిశా నిరానమణశైలిలో ఈ



ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. నయాగడ్ జిల్లాలోని ఫతేగడ్‌లో 165 అడుగుల ఎత్తు, 73 అడుగుల పొడవున్న రామాలయాన్ని నిర్మించారు. ఇందుకు అవసరమైన నిధులన్నీ స్థానికులే సమకూర్చుకున్నారు. 2017లో రామాలయ దేవాలయం తీర్చిదిద్దారు. ప్రముఖ తారా తారిణి కోణార్క్ దేవాలయాలను పోలి ఉండేలా నిర్మించారు. ప్రధాన ఆలయం చుట్టూ సూర్యుడు, శివుడు, గణపతి, హనుమాన్ ఉపాలయాలను కూడా నిర్మించారు.

# ఈ చారిత్రక వేడుకకు సాక్ష్యమవడం సంతోషకరం

### ● ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్



**అయోధ్య, జనవరి 22:** చారిత్రక నగరం అయోధ్యలో రామమందిర ప్రాణప్రతిష్ఠ సందర్భంగా దేశ ప్రజలకు ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ శుభాకాంక్షలు తెలిపారు. దేశ ఔన్నత్యాన్ని పునరుజ్జీవింపచేసే ఈ వేడుకకు సాక్ష్యంగా నిలవడం సంతోషంగా ఉందన్నారు. ఈ మేరకు ఆయన సోమవారం ఎక్స్‌లో ఓ సందేశాన్ని పోస్టు చేశారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరంద్రమోడీకి ధన్‌ఖడ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. అయోధ్యలో రామ్‌లల్లా ప్రతిష్టాపన వేడుకకు మార్గనిర్దేశం చేసిన గురువులు, సాధువులు, మహనీయుల సమక్షంలో 11 రోజుల కఠిన అనుష్టానంతో ఆయన పవిత్రమైన ఆచారాలను పాటించారని గుర్తు చేశారు. జనవరి 22వ తేదీ మన నాగరికత పథంలో గొప్ప రోజులు నిలిచిపోతుందన్నారు. ఈ సందర్భంగా జీవితంలోకి జ్ఞానోదయం, శాంతి, సామరస్యం, సదాచారాన్ని తీసుకురావడానికి శ్రీరాముడి క్షమాగుణం, శౌర్యం, చిత్తశుద్ధి, వినయం, శ్రద్ధ,కరుణ అనే విలువలను పెంపొందించుకునేందుకు సంకల్పిద్దామని పిలుపునిచ్చారు. అయోధ్య ఆలయంలో శ్రీరాముడి విగ్రహాన్ని నరేంద్ర మోడీ ఈ రోజు ప్రతిష్టించనున్నారు. మధ్యాహ్నం 12.20 గంటలకు ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం ప్రారంభమై 1 గంటకు ముగియనుంది. ఈ కార్యక్రమంలో దేశ, విదేశాల్లోని అత్యంత ప్రముఖులు, స్వామీజీలు ఏడువేల మంది పాల్గొననున్నారు. రామ్‌లల్లా విగ్రహ ప్రతిష్టాపన కోసం అయోధ్య సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. బహుళ అంచెల భద్రత కోసం వేల మంది పోలీసులను మోహరించింది.

## కంటోన్మెంట్‌లో సైనిక్ స్కూల్ ఏర్పాటు

### ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్న విద్యాశాఖ

**హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సైనిక్ స్కూల్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. సికింద్రాబాద్‌లోని కంటోన్మెంట్‌లో ఈ సైనిక్ స్కూల్‌ను ఏర్పాటు చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆసక్తి చూపుతున్నారు. అందులో భాగంగానే కొద్ది రోజుల క్రితం సీఎం ఢిల్లీ పర్యటనలో కేంద్ర రక్షణ శాఖ మంత్రిని కలిసి వినతిపత్రం అందజేశారు. సైనిక్ స్కూల్‌ను మంజూరు చేయడంతోపాటు పాఠశాలకు అవసరమైన 50 ఎకరాల స్థలాన్ని కూడా కేటాయించాలని.. అందుకు బదులుగా రక్షణ శాఖకు వేరేచోట స్థలం ఇస్తామని కేంద్ర మంత్రి దగ్గర ప్రతిపాదించినట్టు తెలుస్తోంది. ఇందుకు కేంద్రం కూడా సుముఖంగా ఉండటంతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి విద్యాశాఖ అధికారులతో చర్చించారు. పూర్తిస్థాయి గురుకుల తరహాలోనే పాఠశాలను ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు.

## దౌల్తాబాద్‌లో ఉద్రిక్తత

### గ్రామాన్ని సందర్శించిన సంగారెడ్డి ఎస్పీ

**సంగారెడ్డి బ్యూరో జనవరి 22, ప్రభాతవార్త:** సంగారెడ్డిజిల్లా హత్నూర మండలం దౌల్తాబాద్‌లో సోమవారం తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. గ్రామంలో నిర్వహించిన పల్లకిసేవ ఉరేగింపుపై చెప్పుపడటంతో కోపోద్రిక్తులైన భక్తులు అందోళనలకు దిగడంతో తీవ్ర ఉద్రిక్తత పరిస్థిత్తులు నెలకొన్నాయి.బాధ్యులను



కఠినంగా శిక్షించాలని భక్తులు డిమాండ్ చేస్తూ,రోడ్డుపై బైటాయించారు. దౌల్తాబాద్‌లో నెలకొన్న పరిస్థితులను ఆదుపు చేయడానికి ఆదనపు బలగాలను రప్పించారు. పరిస్థితిని పరిశీలించడానికి సంగారెడ్డి ఎస్పీ చెన్నూరి రుపేష్ దౌల్తాబాద్ గ్రామాన్ని సందర్శించి పరిస్థితిని ఆదుపుచేశారు. అనంతరం పల్లకిసేవ ఊరేగింపు కొనసాగిందని పోలీసులు తెలిపారు.

## ఎరవేసి పట్టించారు..

### ఎసిబి అధికారులకు చిక్కిన జడ్చర్ల ఎక్సైజ్ సిఐ



**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 22 ప్రభాతవార్త :** పక్క పథకం ప్రకారం ఎక్సైజ్ సిఐ ఏసిబి అధికారులకు చిక్కారు. వివరాల్లోకి వెళితే భూత్పూర్ మండలం పోతులమడుగు గ్రామానికి చెందిన శ్రీహరి, శ్రీకాంత్, తిరుపతయ్య గౌడ్ ముగ్గురు గీత కార్మికులు టిఎఫ్‌టి లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకున్నట్లు తెలిసింది. అయితే సదరు లైసెన్స్ కోసం జడ్చర్ల ఎక్సైజ్ సిఐ డబ్బులు డిమాండ్ చేసినట్లు సమాచారం. మొత్తం డబ్బులు రూ. 90 వేలు డిమాండ్ చేయగా ఇప్పటికే రూ. వేలు సిఐకి ముట్టచెప్పారు. మిగతా డబ్బు ఇవ్వడానికి సోమవారం జడ్చర్ల ఎక్సైజ్ కార్యాలయానికి చేరుకున్నారు. ముందస్తు పథకం ప్రకారమే ఎక్సైజ్ సిఐకి రూ. 65 వేలు ఇస్తుండగా ఏసిబి అధికారులు రంగ ప్రవేశం చేసి పట్టుకున్నారు.

## అసోంలో ఆలయ ప్రవేశానికి రాహుల్‌కు అనుమతి నిరాకరణ!



**గువాహటి, జనవరి 22:** 'భారత్ జోడో న్యాయ యాత్ర'లో భాగంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రస్తుతం అసోంలో పర్యటిస్తున్నారు. ఈ క్రమంలో సోమవారం నగావ్ జిల్లాలోని బతద్రవ సత్ర ఆలయాన్ని సందర్శించకుండా అధికా రులు అడ్డుకు న్నారని రాహుల్ ఆరోపించారు. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఆయన, తనను అడ్డుకోవడానికి గల కారణమేంటని సిబ్బందిని ప్రశ్నించారు. గుడిలోకి ఎవరు ప్రవేశించాలనేది ఇప్పుడు ప్రధాని మోడీ నిర్ణయిస్తున్నారని విమర్శలు చేశారు. 'మేం ఆలయాన్ని దర్శించుకో వాలనుకున్నాం. ఇక్కడకు రాకూడదనంత నేరం నేనేమీ చేశాను? మేం ఇక్కడకు వచ్చింది ప్రార్థించడానికి.. ఎలాంటి సమస్యలు సృష్టించ డానికి కాదు' అని రాహుల్ మీడియాతో మాట్లాడారు. ఇదిలా ఉండగా, తన యాత్ర మార్గంపై ఒక సారి పునరాలోచించుకోవాలని ఆదివారం రాహుల్‌కు అసోం ముఖ్యమంత్రి హిమంత్ బిశ్వశర్మ కోరారు. అయోధ్యలో ప్రాణప్రతిష్ఠ నేపథ్యంలో ఘర్షణలు చోటు చేసుకునే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

# హైకోర్టులో రాంగోపాల్‌వర్మకు చుక్కెదురు

### 'వ్యూహం' చిత్రాన్ని సమీక్షించి మూడు వారాల్లో నివేదిక ఇవ్వండి

### సెన్సార్ బోర్డును ఆదేశించిన హైకోర్టు

**హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త:** 'వ్యూహం' చిత్రం విడుదలకు బ్రేక్ పడింది. చిత్రం విడుదల ఆలస్యం కానుంది. ఈ చిత్రానికి మంజూరు చేసిన సెన్సార్ సర్టిఫికెట్‌ను పునఃసమీక్షించి మూడు వారాల్లో నివేదిక సమర్పించాలని సెన్సార్ బోర్డును తెలంగాణ హైకోర్టు సోమవారం ఆదేశించింది. తమ నేత ఎన్ చంద్రబాబు నాయుడును రాజకీయంగా దెబ్బతీసేందుకు నిర్మించిన వ్యూహం చిత్రానికి మం జూరు చేసిన సెన్సార్ సర్టిఫికెట్‌ను రద్దు చేయాలని తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఈ పిటిషన్ దాఖలు చేశారు.

లోకేష్‌తోపాటు చిత్ర దర్శకుడు రాంగోపాల్ వర్మ, చిత్ర నిర్మాత దాసరి కిరణ్ కుమార్ తరపు న్యాయవాది వాదనలను న్యాయస్థానం పలు దఫాలు విచారించింది. ఈ నెల 8 న సెన్సార్ బోర్టు సెన్సార్ సర్టిఫికెట్‌ను సమర్పించింది. ఆ తర్వాత జరిగిన విచారణ సందర్భంగా ఈ నెల 11 వరకు సెన్సార్ సర్టిఫికెట్ రద్దు చేస్తూ సింగిల్ జడ్జి మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ దాసరి కిరణ్‌కుమార్ అప్పీల్ చేశారు.

ఎపి సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి అనుకూలంగా, తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎన్ చంద్రబాబునాయుడుకు వ్యతిరేకంగా నిర్మించిన వ్యూహం చిత్రాన్ని నిలిపివేయాలని అభ్యర్థిస్తూ నారా లోకేష్ లోకేష్ తరపు న్యాయవాది మురళీధర్ వాదిం చారు. సినిమా దర్శకుడు రాంగోపాల్ వర్మ జగన్ అభిమాని అనీ, ఈ విషయం వర్మ పలుమార్లు స్వయంగా ప్రకటించారని, ఈ సినిమా ఎపి సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి బయోపిన్ అనీ, రాజకీయంగా చంద్రబాబును దెబ్బతీసేందుకు రూపొందించిన ఈ చిత్రాన్ని నిలుపుదల చేయాలని వాదనలు వినిపించారు. చిత్ర నిర్మాత దాసరి కిరణ్‌కుమార్ తరపు న్యాయవాది వాదనలు ఇవి... సినిమా విడుదలకు అనుమతించాలి... చిత్రం విడుదలను నిలిపివేయడం వల్ల రూ. కోట్లు నష్టం వచ్చిందని. అంతేగాక సంబంధం లేని వ్యక్తి పిటిషన్ దాఖలు చేశారని నివేదిం చారు. వాదనలు విన్న న్యాయస్థానం సెన్సార్ సర్టిఫికెట్ సస్పెన్షన్‌ను మూడు వారాలు పొడిగించింది

## కొడుకు చేతిలో తండ్రి హత్య

### గొడ్డలితో తండ్రిని అతికిరాకంగా నరికి చంపాడు

**వనపర్తి ప్రతినిధి, జనవరి 22, ప్రభాతవార్త :** కొడుకు చేతిలో తండ్రి హత్యకు గురైన సంఘటన వనపర్తి మండల పరిధిలోని చిన్నగుంటపల్లి గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది...రూల్ ఎస్సై నాగన్న వివరాల మేరకు, అదే గ్రామానికి చెందిన తెలుగు బచ్చయ్య (60) కు ముగ్గురు కుమారులు..ముగ్గురు కుమారులకు పెళ్లిళ్లు అయ్యాయి. ప్రతి సంవత్సరం తండ్రిని ఒకరు పోషించాలి. పెద్ద కుమారుడుకి తండ్రి బచ్చయ్యకు వాగ్వాదం జరిగింది. ఈ వాగ్వాదంలో పెద్ద కుమారుడు కురుమయ్య కోపంతో పక్కల నే ఉన్న గొడ్డలితో గొంతు నరికాడు. ప్రమాదంలో బచ్చయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. చిన్న కురుమయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని ఆయన తెలిపారు.

వార్త

చేయబోయే పనిని గురించి తెలుసుకోవడమే వివేకం. ఎలా చేయాలో తెలుసుకోవడమే నైపుణ్యం, పూర్తి చేయడమే సామర్థ్యం.

-సెక్కర్

# పేదల బియ్యం 'పెద్దల'పాలు!

దారిద్ర్యరేఖకు దిగువన ఉండి ఆకలితో అలమటిస్తున్న పేదలకు కొంతలో కొంత సహాకారం అందించి ఆదుకునే పవిత్ర ఆశయంతో ప్రవేశపెట్టిన ప్రజాపంపిణీ వ్యవస్థ రాజకీయ సుడిగుండంలో చిక్కుకొని కొట్టుమిట్టాడుతున్నది. మితిమీరిన రాజకీయ జోక్యం, అవినీతి, ఆశ్రితపక్షపాతం, దళారుల ఆధిపత్యంతో పేదల కంటే పెద్దలకే ఈ వ్యవస్థ కల్పతరువుగా మారిందేమోననిపిస్తున్నది. ఆకలితో అల్లాడుతున్న అన్నార్తులకు వేలాది కోట్ల రూపాయల సబ్సిడీతో అందిస్తున్న బియ్యం పక్కదారి పడుతున్నాయి. ఈ వ్యవస్థను రాజకీయ ప్రయోజనాలకు ముఖ్యంగా ఓటర్లను ఆకర్షించేందుకు ఉపయోగించుకోవడం రోజురోజుకు పెరిగిపోతున్నది. అసలు వాస్తవంగా పేదలు ఎంత మంది ఉన్నారో అంతుబట్టకుండాపోతున్నది. ఈ పార్టీ, ఆపార్టీ అని తేడా లేకుండా అధికారంలో ఉన్నప్పుడు విచక్షణారహితంగా కేవలం రాజకీయ ప్రయోజనాల ఆశతో కార్డులనుపంపిణీ చేసి మొత్తం పౌరసరఫరాల వ్యవస్థనే అస్తవ్యస్తం చేస్తున్నారు. ఒకపక్క పేదల అభ్యున్నతికి సంక్షేమానికి వేలాది కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి వారిని దారిద్ర్యరేఖ నుంచి దాటించేందుకు ఎనలేని కృషి చేస్తున్నారు. అంకెలతోసహా గ్రామీణాభివృద్ధిశాఖ వివరిస్తుంటే మరొకపక్కరోజురోజుకు పెరిగిపోతున్న నిరుపేదలను ఆదుకునేందుకు తెల్లకార్డులు పెంచుకుంటూ పౌరసరఫరాల శాఖ ముందుకుపోతున్నది. రెండూ ప్రభుత్వశాఖలే. పరస్పర విరుద్ధమైన ఈ గణాంకాలను పరిశీలించే తీరిక,ఓపిక పాలక పెద్దలకు లేకపోవడంతో ఏది సత్యమో, ఏది అసత్యమో తెలియని పరిస్థితులు నెలకొన్నాయి. కొన్ని గ్రామాల్లో కుటుంబాల సంఖ్య కంటే తెల్లకార్డులే ఎక్కువ ఉంటున్నాయి. వాస్తవంగా పౌరసరఫరాల శాఖకు సుదీర్ఘచరిత్ర ఉంది.ఎంతోముందు చూపుతో పెద్దలు ఏర్పాటుచేసిన ఈవిభాగం 1946నుంచి 1952 వరకు అప్పటి హైదరాబాద్ రాష్ట్రంలో హైదరాబాద్ కమర్షియల్ కార్పొరేషన్‌గా పనిచేస్తుండేది.1952లో పౌరసరఫరాల శాఖ ఏర్పాటు అయినా 1958 జులై ఒకటో తేదీన ఆంధ్రప్రదేశ్ పౌరసరఫరాల శాఖగా ఏర్పడింది. మొదట్లో ఈ శాఖ రెవెన్యూబోర్డులో భాగంగా ఉండేది. 1977లో రెవెన్యూబోర్డు రద్దు కావడంతో పౌరసరఫరాల శాఖకు ప్రత్యేక గుర్తింపు లభించింది. ఆదిలో ఈశాఖ కేవలం రెగ్యులేటరీ శాఖగా ఉన్నా క్రమేపీ విస్తరించి కనీస మద్దతు ధరకింద ఆహార ధాన్యాల సేకరణ, సబ్సిడీ బియ్యం పథకాల పంపిణీ ధరల పర్యవేక్షణ, వినియోగదారుల వ్యవహారాలు తదితర కార్యక్రమాలు చేపట్టడంతో ఈ శాఖకు ప్రాముఖ్యత పెరిగింది. ప్రధానంగా రెండు రూపాయలకు కిలో బియ్యం ప్రవేశపెట్టిన తర్వాత ఎక్కడలేని ప్రాధాన్యత సంతరించుకున్నది. ప్రారంభంలో నాలుగు కోట్ల సబ్సిడీతో ఆరంభమైన ఈ పంపిణీ వ్యవస్థ ప్రస్తుతం దాదాపు మూడువేల ఐదువందల కోట్ల రూపాయలకుపైగా యేటా సబ్సిడీ రూపంలో వెచ్చిస్తున్నది. యేడాది యేడాదికి కార్డుల సంఖ్య పెరిగిపోతున్నది.అయితే ఇందులో దళారులది పైచేయిగా ఉందని ఏనాటి నుంచో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రతినెలా పేదలకు పంపిణీ అవుతున్న 1.80లక్షల మెట్రిక్ టన్నుల బియ్యంలో అధికశాతం బియ్యం పక్కదారిపడుతున్నాయి. పిడిఎస్ బియ్యంలో నాణ్యత లోపించడం, ఉత్తరభారతదేశం నుంచి ఇక్కడికి తెప్పించిన దొడ్డుబియ్యం కావడంతో వినియోగదారులు అవి తినలేక ఎంతోకొంతకు అమ్ముకుంటున్నారు.ఈ బియ్యాన్ని దశలవారీగా ఒక వ్యూహం ప్రకారం దళారులు కిలో పది, పన్నెండు రూపాయలకు కొని తిరిగి మిల్లింగ్ చేయించి (పాలిష్) కిలో ముప్పై తొమ్మిది రూపాయల చొప్పున ప్రభుత్వానికి ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా అప్పగిస్తున్నారు. ఈ రీసైక్లింగ్‌లో కోట్లాది రూపాయలు గడించిన పెద్దలు ఎందరో ఉన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారం చేపట్టిన తర్వాత ఈ వ్యవహారంపై దృష్టి సారించింది.సబ్సిడీ బియ్యాన్ని మిల్లర్లుగాని, ఇతరులు ఎవరైనా సేకరించి రీసైక్లింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి తీవ్రంగానే హెచ్చరించారు.అయినా తగ్గే సూచనలు ఏమీ కన్పించడం లేదు. అన్నింటికంటే ముందు అనర్హుల వద్ద ఉన్న కార్డులను ఏరివేయాల్సిన అవసరం ఉంది.ఈ ఏరివేత కార్యక్రమం గతంలో ఉన్న ప్రభుత్వాలు చేపట్టినా రాజకీయ ఒత్తిడిలతో ఓట్ల భయంతో మధ్యలో విరమించుకున్నారు. ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో 90.14లక్షల ఆహార భద్రత కార్డులతో 2.83కోట్ల మంది లబ్ధిదారులు ఉన్నారు.వారికి ప్రతినెలా ఆరుకిలోల చొప్పున 1.8లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం పంపిణీ చేస్తున్నట్లు రికార్డులు వెల్లడిస్తున్నాయి. అంటే దాదాపు నెలకు మూడువందల కోట్ల రూపాయలకుపైగా బియ్యానికి వెచ్చిస్తున్నారు. మరొకపక్క రోజురోజుకు పౌరసరఫరాల శాఖ అప్పుల ఊబిలోకూరుకుపోతున్నది.2014-15లో మూడు వందల ఎనభై కోట్ల రూపాయల బకాయిలున్న పౌరసరఫరాల కార్పొరేషన్ ఇప్పుడు పద్నాలుగువేల మూడు వందల యాభైనాలుగు కోట్లకు చేరుకున్నది. మరొకపక్క లక్షలాది మంది కొత్త తెల్లరేషన్‌కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నా రు. అవన్నీ ఇస్తే కుటుంబాల కంటే ఈ తెల్లరేషన్ కార్డులే ఎక్కువ అవుతాయని అధికారవర్గాలే అభిప్రాయపడుతు న్నాయి.మనది సంక్షేమ ప్రభుత్వం. నిరుపేదలకు చేయూ తనివ్వాల్సిందే. అందుతో మరో వాదనకు తావులేదు.కానీ ఆ పేరుతో అనర్హులకు కూడా ఈసబ్సిడీలు అందివ్వడం ఏ కోణంలో చూసినాన్యాయం కాదు. నిజమైన అర్హులైన పేదలకు నిర్దిష్టమైన అర్హతలు నిర్ణయించి వారందరికి తెల్ల కార్డులు ఇవ్వాల్సిందే. కానీ నిరుపేదల పేర్ల మీద పెద్దలు,దళారులు భోంచేయడం ఏ పరిస్థితిలోనూ అనుమతించకూడదు.

> విజయం సాధించగలమనే విశ్వాసం ఉన్నవాళ్లు విజయం సాధించి తీరుతారు.



డబ్ల్యు.ఎమర్సన్

> చెడును సహించి ఊరుకుంటే అది మొత్తం వ్యవస్థనే విషపూరితం చేస్తుంది.



నెహ్రూ

# ప్రజలు మెచ్చే పాలన సాగాలి

**ప్రజలకు నచ్చే కొన్ని విషయాలను కెసిఆర్ నాయకత్వం పరిగణనలోకి తీసుకోకపోవడం వల్ల అధికారాన్ని కోల్పోవల్సి వచ్చింది. దానిని దృష్టిలో పెట్టుకొనే రేవంత్ ప్రభుత్వం పాలన సాగించాలి. ఏదో సినిమాలో చెప్పినట్లు ప్రజలు మెచ్చిందే ఇవ్వాలి. పరిపాలన అయినా, సౌకర్యాలైనా, మరేదైనా సరే కాలానుగుణంగా మార్పులు, చేర్పులు చేరుస్తూ జనరంజకంగా పాలన ఉండేట్లు చూసుకోవడం అధికారంలో ఉన్న పార్టీ నిరంతరం చేయాల్సిన పని. అహం ఏమాత్రం కనపర్చినా, ఎంతమంచి పాలన ఇచ్చినా ప్రజలు మెచ్చరు. ప్రజలకు కావల్సింది ఒక రకంగా తమ పట్ల విధేయత. ఇబ్బందికరంగా ఈ భావన ఉండొచ్చు కానీ ప్రజలు ఈ ప్రభుత్వం నేను ఎన్నుకున్నది, నాకోసం ఉన్నది, నా చెప్పుచేతల్లో ఉండాలి అని బలంగా కోరుకుంటారు. ప్రజాసేవకులుగా పాలనలోకి ప్రతినిధులు ఉండక తప్పదు.**



రావులపాటి సీతారాంరావు

రెండువేల ఇరవై నాలుగు సంవత్సరంలో మనదేశంలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలు బలమైన పాలక పక్షం, బలమైన ప్రతిపక్షాలకు ప్రాణప్రతిష్ఠ కావిస్తాయో లేదో చూడాలి. ప్రజాస్వామ్యం అప్పుడే అంటే రెండు పక్షాలు బలంగా ఉంటేనేబతికి బట్టకడుతుంది. ఈ మధ్యకాలంలో బలమైన పాలకపక్షం, బలహీనమైన ప్రతిపక్షం ఉండటంచేత ఏకపక్షంగా పాలన సాగింది. కొన్ని రోజుల క్రితం వరకూ ప్రధాన మంత్రి మోడీకి సరితూగ గల నాయకుడు అవతలవైపు నుంచి ఎప్పుడు ఉద్భవిస్తాడా అని ప్రజాస్వామ్యవాదులు ఎదురు చూడటంతోనే సరిపోయింది. రాహుల్ గాంధీకి ఆ సత్తాలేకపోవచ్చు.అన్ని కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల వరకూ అనుకున్నారు. కాంగ్రెసు పార్టీ బలహీనపడింది. ఉద్ధండులైన నాయకులు అప్పటిదాకా పదవులు అనుభవించి తెప్పతగలేసి తీరం చేరే నావఎక్కేశారు. రాహుల్ గాంధీ జోడో యాత్రతో కాంగ్రెసు పార్టీ జూలు విదిలించుకున్న సూచనలు కనపడ్డాయి. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలు కాంగ్రెసుకు తొడకట్టి సవాలుచేసే పరిస్థితిని కల్పించాయి. సినిమా ఉత్కంఠ భరితంగా నడుస్తున్న సమయంలో తెలంగాణలో అనుకోని రీతిలో కాంగ్రెసు పార్టీ జెండా ఎగురవేసింది. కాని మిగతా మూడు రాష్ట్రాలలో చతికిలబడటంతో మోడీ బిజెపి 'ఎగరకు ఎగరకు కోడిపిల్లా -ఎన్నాళ్లకైనా బిసిమిల్లా' అని ప్రతిపక్షాలను పరిహసించే స్థితిలో ఉన్నప్పుడు సినిమా క్లైమాక్స్‌కు చేరుకుంది. రాహుల్ గాంధీలో ఉన్న ఒక మంచి లక్షణం ఏమిటంటే ఓటమిని కూడా స్వీకరించి కృంగిపోని మనస్తత్వాన్ని బయటకు కనపర్చటం. మళ్లీజోడో యాత్ర మణిపూర్‌లో 'భారత్ జోడో న్యాయ యాత్ర'గా ప్రారంభించారు. మణిపూర్‌లో ప్రారంభించిన ఒక సంకేతాన్ని దేశానికి కాంగ్రెస్ రాహుల్ ద్వారా ఇవ్వగలిగింది. మొదటి యాత్ర ముఖ్యోద్దేశ్యం 'సామరస్యం' అయితే రెండో యాత్రన్యాయం కోసం అన్న సందేశాన్ని ఇవ్వడానికి అని చెప్తున్నారు. మహారాష్ట్రలో (ముంబయి)మార్చి 20 నాటికి 6,713 కిలోమీటర్ల 15 రాష్ట్రాలను చుట్టేసి యాత్ర పూర్తి చేసినట్లవుతుంది. ఈసారి కొన్ని కిలోమీటర్లు ప్రజలతో నడిచి మమేకం కావటం,మిగతాదూరం బస్సుద్వారా కవర్ చేయటంగా రాహుల్ ఈ యాత్రను ప్రారంభించారు. మొదట నార్త్ ఈస్ట్ ప్రాంతాలు, తర్వాత అస్సాం (900 కి.మీ) బెంగాల్ రాష్ట్రాలతో పాటు ఉత్తరప్రదేశ్ కూడా ఈ యాత్రలో ఉన్నాయి.కాంగ్రెసు విజయం ప్రస్తుతానికి సదూరాన కూడా కానరావటం లేదు. కారణాలు అనేకంఉన్నాయి.'ఇండియా' పేరుతో కొన్ని విపక్ష పార్టీలు కూటమిగా ఏర్పడ్డ లుకలుకలు అంతే ఉన్నాయి.

ఎవరికి వారు బలవంతులమని అనుకోవటం వల్లనే పార్టీల మధ్య సఖ్యత సద్భావన కొరబడ్డాయి.లక్ష్యం ఏమిటో తెలుసు కానీ ఆ లక్ష్యం చేరుకోవడానికి కావల్సిన సహనం, సంయమనం, కలుపుకొనే తత్వం లేకపోవడంతోపాటు వ్యక్తుల మధ్య ఉన్న మనస్పర్థలు లక్ష్యాన్ని మరింత దుర్లభం చేసే విధంగా ఇండియా కూటమి అడుగులువేస్తున్నదా అని అనిపిస్తున్నది. నార్త్ ఈస్ట్ ప్రాంతంలో బిజెపి మిత్రపక్షాలు బలపడ్డాయి. ఒకప్పటి కాంగ్రెసు కంచుకోట ప్రస్తుతం చేజారిపోయింది. రాహుల్‌యాత్ర ఎంతవరకు బలాన్ని చేకూరుస్తుందో ఇప్పుడే చెప్పటం కష్టం. అస్సాంలో 15 సంవత్సరాల అప్రతిహత కాంగ్రెసు పాలన 2016లో బిజెపి మిత్రపక్షాలు విజయ దుందుభి మ్రోగించడంతో ముగిసింది. యు.పిలో చేజారిన బలహీన వర్గాలను, తిరిగి యాత్ర ద్వారా తిప్పుకోగలుగుతే కొంతలో కొంత కాంగ్రెసుకు మిత్రపక్షాలకూ మేలు చేకూరుతుంది. అమేథిలో ఓడిపోయిన రాహుల్ ఎంతవరకు



ప్రజలను తిప్పుకోగలడో వేచి చూడాలి. యు.పిలోనే కాదు దేశమంతటా శ్రీరాముని జపమే వినిపిస్తున్నది. జనవరి 22న బాలరాముని ప్రతిష్ఠా కార్యక్రమానికి తలంబ్రాల సేకరణ కొత్త ఊపును బిజెపికి ఎలక్షన్ల ముందు ప్రసాదించినట్లయింది. నిజానికి విపక్షాలు బిజెపి కావాలనే ఈ కార్యక్రమం ఎన్నికల కోసం ముందుకు తెచ్చిందనే వాదనను వినిపిస్తున్నాయి.కానీ దేవుని భజనముందు అయోధ్య రామ మందిరం నిర్మాణం ముందు ఆ వాదన ప్రజల చెవులలో దూరుతున్న దాఖలాలులేవు. మతం, మత్తుమందు కంటే ఎక్కువ 'కిక్' ఇస్తుందన్న సత్యాన్ని ఎవరూ కాదనలేరు. 'కులగణన' చేయాలనే వాదనను రాహుల్ బలంగా ఈ ప్రాంతాలలో సామాజిక న్యాయం కోసం ఎలుగెత్తి చెబుతున్నారు. దీనిని ప్రజలు పట్టించుకొని బలపరుస్తే సామాజికపరంగా కాంగ్రెసుకూ మిత్రపక్షాలకూ లాభం చేకూరే అవకాశంలేకపోలేదు. ఇందిరాగాంధీ పాలనలో మైనార్టీలు, బలహీన వర్గాలతో పాటు కొన్ని ఫార్వర్డ్‌కులాలు ఏకతాటిపై సామాజికన్యాయం పేరుతో రాగలుగుతే రాహుల్‌కూ, కాంగ్రెసు కూటమికీ అవకాశాలు మెరుగుపడ్తాయి. ఎంతవరకు ఇది సాధ్యమవుతుంది అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న. ఇండియా కూటమి దేశంలోని ఇన్‌ఫ్లేషన్, నిరుద్యోగం బలహీన వర్గాల పట్ల నిరాదరణ లాంటి సమస్యలను ప్రజల దృష్టికి బలంగా తీసుకొని వెళ్లగలిగితే కొంతలో కొంత బలాన్ని పుంజుకోగలదు. అయితే ఈ యాత్ర కేవలం ప్రజలలో చైతన్యం కలిగించడానికి సమస్యల పట్ల ఆలోచనలు ప్రేరేపించడానికి మాత్రమే. ఓట్ల కోసంకాదు అన్న భావనతో రాహుల్ ప్రజలలోకి వెళ్లాలని భావిస్తున్నట్లుంది. సైద్ధాంతిక దృక్పథాలు మంచివే కానీ, ఓటర్లు పీఠం ఎక్కిస్తే తప్ప సిద్ధాంతాలు ఆచరణకు నోచుకోవు. అలాంటి దృక్పథంతో కాంగ్రెసు పని చేయాల్సిన అవశ్యకత ఉంది.ఎలక్షన్లలో బలమైన నాయకులను ఏరికోరి పోటీకి పెట్టి గెలిపించగలుగుతేనే ఏ పార్టీ అయినా పదికాలాలపాటు మన గలుగుతుంది. కొన్నాళ్ల పాటు అధికారంలో మరికొన్నాళ్ల ప్రతిపక్షంగా ఉండటం ప్రతిపార్టీకి కాలమే ఏర్పరుస్తుంది. ప్రజాస్వామ్యంలో రెండు కానీ అంతకు మించికానీ బలమైన పార్టీలు ఉంటేనే ప్రజల అవసరాల కనుగుణంగా ఎంపిక చేసుకోగలుగుతారు. నిజానికి బిజెపి కూటమి(ఎన్‌డిఎ)ని బలహీనపరిచి కాంగ్రెసును గద్దెనెక్కించాలని ఏ ఓటరూ కోరుకోడు. అతనికి రావల్సింది ఒకే పార్టీ ఎక్కువ కాలం అధికారంలో ఉంటే అవసరాలకు తగ్గ ప్రభుత్వాన్ని అనేక కారణాల వల్ల ఇవ్వడం కష్టం. అధికార పార్టీ బలం తగ్గినప్పుడు మరో పార్టీ అందుబాటులో ఉండాలి. అలాంటిదే ప్రజలు కోరుకుంటారు. ఒక విధంగా రాహుల్ మొదటి జోడోయాత్ర తెలంగాణలో ఆశ్చర్యపరిచే ఫలితాన్ని ఇచ్చింది. అంతమాత్రాన బి.ఆర్.యస్ కెసిఆర్ నాయకత్వంలో మంచి పాలనను అందివ్వలేదని అనలేం. పదేళ్ల మెచ్చిన పాలనకు గీటురాయిగా అనుకోవచ్చు. ప్రజలకు నచ్చే కొన్ని విషయాలను కెసిఆర్ నాయకత్వం పరిగణనలోకి తీసుకోకపోవడం వల్ల, అధికారాన్ని కోల్పోవల్సి వచ్చింది. దానిని దృష్టిలో పెట్టుకొనే రేవంత్ ప్రభుత్వం పాలన సాగించాలి. ఏదో సినిమాలో చెప్పినట్లు ప్రజలు మెచ్చిందే ఇవ్వాలి. పరిపాలన అయినా, సౌకర్యాలైనా, మరేదైనా సరే కాలానుగుణంగా మార్పులు, చేర్పులు చేరుస్తూ జనరంజకంగా పాలన ఉండేట్లు చూసుకోవడం అధికారంలో ఉన్నపార్టీ నిరంతరం చేయాల్సిన పని. అహం ఏమాత్రం కనపర్చినా, ఎంతమంచి పాలన ఇచ్చినా ప్రజలు మెచ్చరు. ప్రజలకు కావల్సింది ఒక రకంగా తమ పట్ల విధేయత. ఇబ్బందికరంగా ఈ భావన ఉండొచ్చు కానీ ప్రజలు ఈ ప్రభుత్వం నేను ఎన్నుకున్నది, నాకోసం ఉన్నది, నా చెప్పుచేతల్లో ఉండాలి అని బలంగా కోరుకుంటారు. ప్రజా సేవకులుగా పాలనలోకి ప్రతినిధులు ఉండక తప్పదు.మోడీ ప్రభుత్వం ఎన్ని విధాలుగా ప్రజలను ఆకర్షించాలని చూసినా, విధేయత తక్కువవుతుందని ప్రజలు అనుకున్ననాడు మోడీ ప్రభుత్వమే కాదు ఏ ప్రభుత్వమైనా మనగలగటం కష్టం. ●

# ప్రపంచానికి నూతన సవాల్‌గా శరణార్థులు!

ఐ.ప్రసాదరావు


ప్రస్తుత ప్రపంచానికి నూతన సవాల్‌గా శరణార్థులు మారుతున్నారు. 2010 నుంచి ప్రపంచవ్యాప్తంగా మంగోలియా నుండి మెక్సికోవరకూ, ఐస్‌లాండ్ నుంచి సౌత్ ఆఫ్రికా వరకూ వాతావరణ శరణార్థులు పెరుగుతూపలుదేశాల్లో నూతన సమస్యలకు కారణం అవుతున్నారని తెలుస్తోంది. ఉద్యోగ ఉపాధి అవకాశాలకు సంబంధించి, అవిద్య, అనారోగ్యం, పోషకాహారం, ప్రాదేశిక సమగ్రతకు రకరకాల వివక్షతలకు, పేదరికం, మానవ హక్కుల సమస్యలకు ఈ వాతావరణ శరణార్థులు కారణం అవుతున్నారు. ఏప్రిల్ 2021 ఐక్యరాజ్యసమితి శరణార్థుల కమిషనర్ డేటా ప్రకారం 2010 నుంచి 21.5 మిలియన్ల మంది వాతావరణ శరణార్థులుగా మారినట్లు చెబుతున్నారు. ఆస్ట్రేలియాకు చెందిన 'ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ పీస్ అంచనా 2018 ప్రకారం2030 నాటికి 1.2 బిలియన్ల మంది శరణార్థులుగా మారే అవకాశం ఉందని తెలిపారు. దీనిని బట్టి భవిష్యత్తులో ప్రపంచంలో అత్యంత ప్రమాదకరమైన సమస్యగా శరణార్థులు మారుతున్నారు.ప్రపంచ దేశాలు ఈ సమస్య పరిష్కారానికి సత్వరమే చర్యలు చేపట్టాలి. ఈ సమస్యను ముందుగా అంచనా వేసిన ఐక్యరాజ్యసమితి 'గ్లోబల్ కాంపాక్ట్ ఆన్ సేఫ్' అనే ప్లాట్‌ఫాం ఏర్పాటు చేసి, సుమారు 130దేశాల్లో వాతావరణ శరణార్థుల నిమిత్తం బ్రాంచీలు ఏర్పాటు చేసింది.2026 నాటికి శరణార్థులు ఎక్కువగా మారుతున్న 22దేశాలపై ఈ సమస్య పరిష్కారానికి కృషి చేస్తుంది. అమెరికా, మెక్సికో మధ్య ఎక్కువగా శరణార్థులు మారుతున్నారు. వేల సంఖ్యలో మెక్సికో నుంచి అమెరికాకు గత కొన్ని సంవత్సరాలుగా వలసలు ఎక్కువగా ఉంటున్నాయి. సెంట్రల్ అమెరికా నుంచి అమెరికా దేశానికి ఒక్క 2022లోనే 2,50,000 మంది వలసబాట పట్టినట్లు గణాంకాలు చెబుతున్నాయి. 'డేరియన్ గ్యాప్' ఈ వలసలకు పెద్ద ఉదాహరణగా చెప్పవచ్చు. ఇటీవల కాలంలో ముఖ్యంగా కొవిడ్-19 అనంతరం శ్రీలంక, మాల్దీవులు, ఫిజి నుంచి ఇతర దేశాలకు వలసలు పెరిగాయి. ఈ వలసలకు వాతావరణం మార్పులు తుఫాన్లు, వరదలు, కరవులు, భూకంపాలు అగ్నిపర్వతాలు విస్ఫోటనం, అడవులు, తగలబడుట, కొండలు గుట్టలు విరిగిపడుట, మంచు తుఫాన్లు,హరికేన్లు, ఎడారీకరణ, భూతాపం, సునామీలు వంటి ప్రకృతి విపత్తులే కారణం కాకుండా మానవతప్పిదాలు కూడా ప్రధానపాత్ర పోషిస్తున్నాయి. యుద్ధాలు, వివక్షతలు, అసమానతలు, గ్లోబల్ వార్మింగ్ వంటివి కూడా శరణార్థులుగా మారడానికి కారణం అవుతున్నాయి. ముఖ్యంగా వాతావరణం మార్పులను అదుపు చేయాలి. కాప్ సదస్సుల్లో తీసుకున్న నిర్ణయాలు అన్ని దేశాలూ తు.చ తప్పకుండా అమలు చేయాలి. ముఖ్యంగా అభివృద్ధి చెందిన దేశాలు కార్బన ఉద్గారాలు అదుపుకు చర్యలు చేపట్టాలి. అడవుల నరికివేత ఆపాలి. ముఖ్యంగా ఆధునీకరణ పేరుతో జరుగుతున్న ప్రకృతి వనరుల ధ్వంసం ప్రపంచంలో ఉన్న అన్నిదేశాలు యుద్ధ ప్రాతిపదికన నియంత్రించకపోతే భవిష్యత్తులో ఈ భూమి మీద మనుషులే కాదు ఏరకమైన జంతుజాలం మనజాలదని అందరూ గ్రహించాలి. ●

# గుదిబండగా మారిన పంచాయతుల నిర్వహణ!



మన్నారం నాగరాజు

స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లయినా గ్రామాల పరిస్థితి ఇంకా మారలేదు. వివిధ రూపాల్లో ఎన్నో వేల కోట్లు ఖర్చు పెట్టినప్పటికీ ఫలితం కానరావడం లేదు. గ్రామాల్లో ఎక్కడి సమస్యలు అక్కడే తిష్టవేసి ఉన్నాయి. ఎవరికి వారు బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్నారు.ప్రజల భాగస్వామ్యంతో గ్రామాలను బాగు చేసుకునే పద్ధతి రావడం లేదు. ఈ పరిస్థితిలో గుణాత్మక మార్పురావాలి.కొత్త పంచాయతీరాజ్ చట్టాలు వచ్చినా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే చందంగా మారింది. గ్రామాల్లో గుణాత్మక మార్పు రావడం లేదు.అంతారాజకీయం.అధికార ప్రభుత్వాలు,పార్టీల కుమ్ములాటల్లో గ్రామస్వరాజ్యం సుసాధ్యంగా మారుతుంది. గ్రామస్వరాజ్యం పేరుతో భారతదేశంలో మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థను ప్రారంభించిన తొలి రాష్ట్రం రాజస్థాన్ కాగా 1959 నవంబరు 1న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో, దేశంలోనే రెండవదిగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా, షాద్‌నగర్‌లో ప్రారంభమైంది.తెలంగాణలో మొత్తం 12,769గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ప్రతి గ్రామ పంచాయతీలో సర్పంచ్‌తో కలిపి కనిష్టంగా 5, గరిష్టంగా 21 మంది వరకు సభ్యులు ఉంటారు. వార్డుల విభజన గ్రామ జనాభాను బట్టి కింది విధంగా ఉంటుంది. కనిష్టంగా 300 మంది గ్రామ ప్రజలు ఉంటే5వార్డులు, గరిష్టంగా 15వేల మంది గ్రామప్రజలు ఉంటే 21వార్డులుగా గ్రామపంచాయతీలు ఉన్నాయి.గ్రామంలో వీధి దీపాలఏర్పాటు,నిర్వహణ, గ్రామీణ విద్యుదీకరణ, ఆరోగ్యం, పారిశుధ్యం, అంటువ్యాధుల నివారణ చర్యలు, వైద్యశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, గ్రామ ఆస్తుల పర్యవేక్షణ, పరిరక్షణ, జనన,మరణాల నమోదు. పరిధిలోని మార్కెట్ల నిర్వహణ,తాగునీరు సరఫరా,రాష్ట్ర ప్రభుత్వం అప్పగించిన విధుల నిర్వహణ, భూమిశిస్తు వసూలు, ప్రాథమిక పాఠశాలల స్థాపన, నిర్వహణ,గ్రంథాలయాల ఏర్పాటు, వాటి నిర్వహణ జరుగుతుంటుంది. గ్రామాల్లో ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో వ్యవహరించి, ప్రజల భాగస్వామ్యంతో పచ్చదనం,పరిశుభ్రత పెంచే కార్యక్రమం ప్రజలకు సుపరిపాలన అందించటమే ధ్యేయంగా గ్రామపంచాయతీలు నడుస్తున్నాయి. గ్రామానికి సర్పంచు అయితే చాలు. గ్రామంలో ఉండే ప్రతి సమస్య పరిష్కరించి తీరాలి. మంచినీరు, విద్యుత్, మురికి కాల్వలు, సిసిరోడ్లు, గ్రామాభివృద్ధి అంటూ ప్రతి గ్రామపంచాయతీలో సమస్యలు కోకొల్లలు. ఎక్కడైనా ఒక సదుపాయం కావాలి అంటే భూమి, డబ్బు కావాలి. కానీ తెలంగాణలో అలా లేదు. నెలలో శ్మశాన వాటిక నిర్మించాలి.లేదంటే డంపింగ్ యార్డు పెట్టాలి. గ్రామానికి చెందిన ఖాళీ భూములు ఎక్కడ ఉన్నాయో రెవెన్యూవారు చెప్పరు. మరి ఆ స్థలాలు సర్పంచ్‌లు ఎక్కడి నుంచి తేవాలి?ఏదైనా ఖాళీస్థలం చూస్తేదాని రికార్డు సంగతి తెలీదు. కొన్నిసందర్భాల్లో చుట్టుపక్కల వాళ్లు ఒప్పుకోరు.అదో సమస్య. దీనికి మించిన సమస్య టార్గెట్లు. అవి పూర్తిచేయడానికి అప్పోసొప్పో చేసి ఖర్చుపెడుతున్నారు.కానీ ఆ నిధులు విడుదల కావు. వడ్డీలకు తెచ్చి ఖర్చుచేసి చివరకు ఆత్మహత్యకు కూడా పాల్పడే సందర్భం వస్తుంది అని తెలంగాణ సర్పంచ్‌ల సంఘం ఆరోపిస్తుంది. సర్పంచ్‌లను



ప్రధానంగా వేధిస్తోన్న సమస్యల్లో హరితహారం నర్సరీలు నిర్వహించడం ఒకటి. దానికి స్థలాలు వెతకాలి. మొక్కలు పెంచాలి. అదే సమయంలో తెలంగాణలో హరితహారం సర్పంచులకు గుదిబండలా మారుతున్నాయి. గ్రామాల్లో హరితహారం కింద నాటినమొక్కల్లో 85శాతం బతకపోయినా సర్పంచ్‌లనే బాధ్యులు చేస్తున్నారు. ఇదికాక డంపింగు యార్డులకు స్థలాలు వెతకడం. ఈ మూడు సర్పంచ్‌లకు భారం అవుతున్నాయి. కొత్తగా వచ్చిన 2018 చట్టం ఎలా ఉందంటే గ్రామంలో పన్నులు వసూలుకాకపోయినా సర్పంచ్‌నే బాధ్యుడిని చేస్తున్నారు.200ఓటర్లు,300జనాభా ఉన్న పెల్లలను కూడా పంచాయతీలు చేశారు. ఆ పంచాయతీ యేడాది మొత్తం ఆదాయం కలిపినా రానంత డబ్బును, ఆ పంచాయతీ అభివృద్ధి కోసమని సర్పంచ్ ఎక్కడి నుంచి తెస్తాడు?వీధిదీపాల (స్ట్రీట్ లైట్స్)కి కరెంటు బిల్లులు కూడా కట్టుకోలేని పంచాయతీలు లక్షల రూపాయలు పెట్టి స్థలాలు కొనలేవు. అసలు స్థల సేకరణ రెవెన్యూ పనిఅయితే సర్పంచ్‌ని వేధిస్తున్నారు. ఈ కొత్తపద్ధతివల్ల కొత్తగా సర్పంచ్‌లుగా ఎన్నికై, ఆర్థికంగా బలం లేని దళితులు, పేదలు, మహిళా రెవెన్యూ పనిఅయితే సర్పంచ్‌ని వేధిస్తున్నారు.ఈకొత్త పద్ధతి వల్ల కొత్తగా సర్పంచ్‌లుగా ఎన్నికై, ఆర్థికంగా బలం లేని దళితులు, పేదలు,మహిళా సర్పంచ్‌లే ఇబ్బంది పడుతున్నారు.2018 చట్టం వారికి అధికారాలు ఇవ్వకుండా బాధ్యతలనే ఇచ్చిందనే అభిప్రాయం వ్యక్తంఅవుతుంది. ఇదే విషయాన్ని సర్పంచులు రాష్ట్రంలోని మండలవారిగా సర్వసభ్య సమావేశాలలో తమ ఇబ్బందులను ఎంపిడివోల ముందు వెళ్లగక్కుతుంటారు.బిల్లులురాక నానాఇబ్బందులు పడుతున్న సర్పంచులు తమ గోడు వెళ్లబోసుకుంటారు. గ్రామాలను అభివృద్ధిచేస్తే తమకు ఇప్పటివరకు బిల్లురాలేదని అధికారుల ముందు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాము అప్పు తెచ్చి అభివృద్ధి చేశామని, ఇక తమవల్ల కాదని, ఆత్మహత్యలే శరణ్యమని అధికారులకు నైరాశ్యంతో చెపుతున్నారు. సర్పంచ్‌ల ఘోరం రెండు చేతులు జోడించి సర్పంచులు తరపున వేడుకున్న సందర్భాలు కోకొల్లలు. అధికారంలో ఉన్నామని చెప్పుకోవడమే తప్ప సర్పంచులకు అభివృద్ధిచేసిన డబ్బులు ఇప్పటివరకు రావడంలేదని వాపోతున్నారు.ఆర్థిక ఇబ్బందులు, బిల్లులు రాక అప్పులకు వడ్డీ కట్టుకోలేక, సర్పంచులు తమ భార్యలపై ఉన్న నగలు,ఉపాధిహామీ పనికిపోతున్నారు. హైదరాబాద్‌లో వాచ్మెన్ డ్యూటీలు చేస్తున్నారంటే గత ప్రభుత్వం చేసిన వాగ్దానాలు బిల్లులు లేకపోవడమే కారణం కాదా! తమ తోటిసర్పంచు ఆత్మహత్యకు పాల్పడితే సర్పంచ్ ఘోరం దహన సంస్కారాలకు సాయం చేయాల్సిన పరిస్థితి రావడం సర్పంచుల దీనావస్థను బయటపెడుతుంది.గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ కూడా బిల్లులు రాక ఎవరికీ చెప్పుకోలేక కుమిలి చస్తున్నామని, పేరుకుమాత్రమే సర్పంచ్ అనే ఆవేదన వందలాది సర్పంచుల్లో వ్యక్తమవుతుంది.కారుపై సర్పంచ్‌అని రాసుకుని తెల్లబట్టలు వేసుకుని తిరిగితే సర్పంచ్‌ల వద్ద ఎన్నో డబ్బులు ఉన్నాయని ప్రజలు అనుకుంటున్నారని, కానీ లోపల అప్పులు బయట గొప్పలతో తిరుగుతున్న విషయం చాలామందికి తెలియదని వాపోతున్నారు.తెలంగాణలో 4,745గ్రామ పంచాయతీలకు కొత్త భవనాలను నిర్మిస్తామని గతప్రభుత్వంప్రకటించింది. రాష్ట్రంలోని 12,769 పంచాయతీలలో భవనాలులేని పంచాయతీ తండాలు, 1,097ఉండగా ఏజెన్సీప్రాంతాల్లో 688 ఉన్నాయి. అలాగే మైదాన ప్రాంత గ్రామపంచాయతీల్లో 2960 పంచాయతీలకు భవనాలు లేవు. దీంతో మొత్తం 4,745 రాష్ట్రంలో 119 అసెంబ్లీ, 17 లోక్‌సభ స్థానాలు భవితవ్యం 12769 గ్రామ పంచాయతీలపై ఆధారపడి ఉంది. గ్రామాధికారాలను సర్పంచులకు ఇవ్వకపోతే, అభివృద్ధికి నిధులు, ప్రజలకు చేరువకాకపోతే ఎంతటిబడానేతనైనా చివరకు గ్రామాల ఆగ్రహంలో కాలగర్భంలోకలిసిపోవాల్సిందే. ఇదిరాష్ట్ర రాజకీయనగ్నసత్యం. మరి అధికారనాయకులకు ప్రభుత్వానికి అర్థమైతే గ్రామస్వరాజ్యం సాధించటం సునాయసమే. ●

# ప్రజావాక్కు



### విద్య,వైద్యం మేనిఫెస్టోలో ఉంటేనే ఓటు!

మన స్వాతంత్ర్యభారతంలో ఇప్పుడు తక్షణం కావలసింది ఉచిత విద్య,వైద్యం. మాకు ఉచితంగా ఏ పథకాలు ఒద్దు నాయకుల్లారా. మేము చదువుకుంటాం , మాకు చక్కని వసతి కల్పించండి, మేము మా కాళ్ల మీద నిలబడతాం, మాకు పుస్తకాలు ఇవ్వండి,మేము ఈదేశానికి గర్వకారణం అవుతాం.మమ్మల్ని స్వేచ్ఛగా ఆలోచించే ప్రయోజకులను చేయండి.మాకు మంచి వైద్యంఅందించండి, మాకు ఆరోగ్యం ఇవ్వండి. మాకు నిజంగా ఉచితంగా ఇవ్వవలసినది విద్య,వైద్యం.ఇంకా మాకు చదువుకుతగ్గ ఉపాధి అవకాశాలు చూ పించండి. ఇంకేం వొద్దు. చదువుకొనలేక చాలా మంది చదవాలి అనిఉన్నా చదువుకు దూరంఅవుతున్నారు. మరి కొందరు చదువుకున్నా సరైన ఉపాధి లేక చదువట్లేదు. దయచేసి మీ మేనిఫెస్టోలో ఉచితంగా విద్యని చేర్చండి. వైద్యసదుపాయాలు లేక, కార్పొరేట్ ఫీజులు చెల్లించలేక చాలా మంది జీవితాలు చిన్నాభిన్నం అవుతున్నాయి. విద్యవైద్యం మేనిఫెస్టోలో ఉంటేనే ఓటు.

-కొనసి వెంకట్ మణిధర్, నల్గొండ

### ఫలిస్తున్న పిఎం గతిశక్తి

నిజమే పిఎం గతిశక్తి ఫలితం ఇస్తున్నది. చిన్న చిన్న పట్టణాలకు విమానాశ్రయాలు తీసుకొనిరావడం అలాగే అతిపెద్ద సముద్ర వంతెనలు రూపకల్పన చేయడం పిఎం గతిశక్తి ఫలితమే.అంతేకాదు గంగావిలాస్ ద్వారా గంగ భగీరథ హుగ్లీ నదులమీద నదుల పర్యాటకానికి రూపకల్పన చేయడం పిఎం గతిశక్తిలో భాగంగానే చూడాలి. అంతేకాదు నదుల పర్యాటక అభివృద్ధిని 115 నది మార్గాల కోణంలో చూడడం కూడా పిఎం గతిశక్తిలో భాగంగానే చూడాలి. అయితే ఇది 2003లో అటల్ వాజపేయి వేసిన మార్గానికి కొనసాగింపుగానే దీనిని చూడాలి.

-భారత అవినాష్, జనగామ

### సొంత వైద్యం వద్దు

ఏ అనారోగ్యం వచ్చినా వైద్యుడికి చూపించుకోకుండా, మెడికల్ షాపులకి వెళ్లి, మందులు తెచ్చుకొని, సొంత వైద్యం కొంతమంది చేసుకుంటుంటే, సెల్‌లోవెతికి, మందులు తెచ్చుకొని, సొంతవైద్యం మరికొంతమంది చేసుకుంటున్నారు.ఈపనులుప్రమాదకరమైనవి.ఇలా యాంటి బయాటిక్స్ మందులు అతిగా వాడితే మూత్రపిండాల్లో రాళ్లుగామారడం,యూరిన్ ఇన్ఫెక్షన్‌కి దారితీస్తుంది.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

### మేడారానికి జాతీయ హోదా కల్పించాలి

మేడారం జాతరకు జాతీయ హోదా కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం 2008 నుంచే కోరుతుంది.ప్రతి జాతర సమయంలో ప్రతిపాదనలుకేంద్రప్రభుత్వానికి పంపిస్తున్నది.కేంద్రం మాత్రం ఎలాంటి నిర్ణయం తీసుకోవడం లేదు. ప్రభుత్వం కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖకుపూర్తి వివరాలతోకూడిన నివేదిక సమర్పించింది. 2020 జాతర సమయంలో అమ్మవారి దర్శనానికి వచ్చిన అప్పటి కేంద్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అర్జున్ ముండాకు కూడా వినతులు సమర్పించారు. జాతీయ హోదా వస్తే కేంద్రం నుంచి నిధులు రావడమే కాకుండా దేశవ్యాప్తంగా గుర్తింపుతోపాటు పర్యాటక ప్రదేశంగా కూడా అభివృద్ధి చెందుతుంది. జాతీయహోదా వస్తే యునెస్కో గుర్తింపునకు అవకాశం ఉంటుంది. కోల్‌కతా దుర్గాపూజ ఎలాగైతే యునెస్కో గుర్తింపు పొందినట్లే మేడారం జాతరకు కూడా యునెస్కో వారసత్వ హోదా పొందేందుకు అన్ని అర్హతలు ఉన్నాయి.

-పుల్లూరు వేణుగోపాల్, హైదరాబాద్

### వైద్యసౌకర్యాలు కల్పించాలి

సింగరేణి ఉద్యోగులు చావుతో సాహసం చేస్తూ దేశానికి విద్యుత్ శక్తి ఇంధనం సృష్టిస్తున్నారు. ఉద్యోగ విరమణ తర్వాత వారు మూసివేసిన గనులుగా ఎందుకు పనికిరాని వస్తువుగా శేష జీవితాన్ని అత్యంత దుర్భరంగా గడుపుతున్నారు. ఉచితంగా అపరిమితంగా వైద్యసౌకర్యాలు కల్పించాలని సింగరేణి యాజమాన్యానికి రాష్ట్రప్రభుత్వానికి ఎన్నిసార్లు వినతి పత్రాలు సమర్పించినా చెత్తబుట్టలో దాఖలు చేస్తున్నారు. ఒక్కసారి కూడా వారి సమస్యలపై స్పందించడం లేదు. కనీసం చర్చలకు కూడా పిలవడం లేదు. జాతీయ కార్మిక సంఘాలు ఈ విషయమై యాజమాన్యంతో సంప్రదింపులు జరిపినట్టు కనిపించదు. ఉచిత అపరిమిత కార్పొరేట్ వైద్యసౌకర్యాలు కల్పించాలి.

-దండంరాజు రాంచందర్‌రావు, హైదరాబాద్

### ఉద్యమకారులకు నామినేటెడ్ పదవులు

తెలంగాణ రాష్ట్ర సాధనకోసం అలుపెరగని పోరాటం చేసి 2001 నుండి2014వరకు అనేక పోరాటాలుచేసి పోలీసు కేసులు, బైండోవర్ కేసులు నమోదైన తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి మండల స్థాయిలోనూ, జిల్లాస్థాయిలోను, రాష్ట్రస్థాయిలోనూ ఉన్న నామినేటెడ్ పదవులలో తెలంగాణ ఉద్యమకారులకు అందులో ఎస్సీ ఎస్టీ బిసి వికలాంగులకు విద్యావంతులకు అవకాశాలు కల్పించాలి. తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది సోనియాగాంధీ.

-రాపాక రవీందర్, జనగాం

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com



# చూచువారలకు చూడ ముచ్చటగ..అయోధ్య

## రామకథే మనకు స్ఫూర్తి: ప్రధాని మోడీ



**అయోధ్య, జనవరి 22:** అంగరంగ వైభవంగా జరిగిన బాలరాముని ప్రాణప్రతిష్ట అనంతరం జరిగిన సభలో ప్రసంగించిన మోడీ ఉద్విఘ్నభరితం అయ్యారు. తన ప్రసంగంలో రామాయణ ఇతివృత్తంలోని ప్రధాన అంశాలను కూడా ప్రస్తావించారు. భక్తశబరి, తీరప్రాంత రాజు గుహుడు, పక్షిరాజం జటాయువుల సాయాన్ని ప్రస్తావించారు. అలాగే ఉడుత వారధి నిర్మాణంలో అందించిన సేవలను గుర్తుచేస్తూ వీరందరి స్ఫూర్తితోనే నవభారత నిర్మాణానికి అందరూ నడుం బిగించాలన్నారు. శబరి శ్రీరాముని అపరభక్తురాలు అని మాతంగ ఆశ్రమంలో ఆదివాశిమహిళ శబరిచేరి ఏరోజైనా రాముడు తన వదనదకు వస్తాడని రామజపంచేస్తూ కొన్నేళ్లు ఎదురుచూసిందని, సీతాపతికోసం వేకువజామునే ఆశ్రమాన్ని శుభ్రంచేసేదని గుర్తుచేసారు. ఆమె నిరీక్షణ ఫలించి వనవాసంలోఉన్న సీతాలక్ష్మణ సమేత శ్రీరాముడు ఆమె ఆశ్రమానికి విచ్చేసారు. దీనితో శబరి ఆనందానికి అవధుల్లేకుండాపోయాయి. తనరాముడికోసం తెచ్చిన పండ్లు రుచిచూసి ఇచ్చింది. ఎంగిలిచేసినా శ్రీరాముడు వాటిని స్వీకరించాడని, అంతటి మహాభక్తురాలు శబరిని ప్రతి భారతీయుడు ఆదర్శంగా తీసుకోవాలన్నారు .ఏరోజుకైనా తాను కొలిచేభగవంతుడు వస్తాడన్న విశ్వాసం తరహాలోనే గొప్ప నవీనభారతావని ఏర్పడుతుందన్న నమ్మకంప్రతి ఒక్కరిలో ఉండాలన్నారు. వృత్తిరీత్యా వేటగాడైన గుహుడి గురించి కూడాప్రస్తావించారు. నదీతీరప్రాంతానికి గుహుడు రాజు అని తన రాజ్యంలోకి ప్రవేశించిన సీతారామలక్ష్మణు లకు ఆతిథ్యంఇచ్చి వారిని నది దాటించడంలో సాయపడ్డాడన్నారు. అలాంటి పరోపకారిని రాముడు తన జీవితాంతం గుర్తుంచుకున్నాడ న్నారు. వారి స్నేహం ప్రస్తావిస్తూ భారతీయులందరిమధ్య ఈ స్నేహ బంధం ఉండాలన్నారు. అలాగే ఓపక్క రావణ లంకకు వెళ్లేందుకు వానరాలన్ని వారధిని నిర్మిస్తుంటే ఒక చిన్న ఉడుత కూడా తన వంతు సాయంగా చిన్న గులకరాళ్లు ఇసుకను వారదిపై వేసిందని, ఉడత సాయాన్ని వానరాలు వెక్కిరించినా బలవంతుడయినా, బలహీను డయినా వారు చేస్తున్న సాయం మాత్రమే గుర్తించాలని రాముడు ఉపదేశించాడు. అప్పుడే ఉడత వెన్నును చేతితో నిమిరాడని, అందు వల్లనే ఉడత వీపుభాగంలో చారలు ఏర్పడ్డాయని చెపుతా రన్నారు. చిన్నదా పెద్దదా అనిచూడకుండా భారత్‌ను ఉన్నతస్థానంలో నిలబెట్టేందుకు తనవంతుగా ఏంచేయగలమో అదేచేయాలని దేశప్రజలకు విజ్ఞప్తిచేసారు. తాను ఓటమి చెందుతానని తెలిసినాకూడా శ్రీరామునికోసం పక్షిరాజం జటాయువు ప్రాణాలకు తెగించి పోరాటంచేసిందని, అయినా అడ్డుకోలేక పోయిందని ప్రధాని గుర్తుచేసారు. అయినా కూడా శ్రీరామునికి సీతాదేవి జాడను తెలియజేసి ఆమహనీయుని చేతుల్లోనే ప్రాణాలు విడిచిందని గుర్తుచేసారు. ధృఢమైన భారతావనిని నిర్మాణా నికి ఇదే అంకితభావం ప్రతిఒక్కరిలోనూ ఉండాలని మోడీ స్పష్టంచేసారు.



## 11 రోజుల దీక్ష విరమించిన ప్రధాని

**అయోధ్య, జనవరి 22:** అయోధ్యలో రామ్‌లల్లా ప్రాణప్రతిష్ఠ అనంతరం ప్రధాని మోడీ తన ఉపవాసాన్ని విరమించారు. ఈ క్రతువు కోసం 11 రోజుల నుంచి ఆయన ఉపవాస నియమాలను పాటిస్తున్న విషయం తెలిసిందే. నేడు కార్యక్రమం అనంతరం రామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ సభ్యుడు గోవింద్ దేవ్ గిరి మహారాజ్ ప్రధాని మోడీకి 'చరణామృత్'ను తాగించారు. అనంతరం ప్రత్యేక అనుష్టానం పాటించినందుకు ఆయనను అభినందించారు. తాను 11 రోజులపాటు ప్రత్యేక అనుష్టాం పాటించనున్నట్లు ప్రధాని మోడీ జనవరి 12వ తేదీన ప్రకటించారు. ఈ మేరకు ఆయన యూట్యూబ్ ఛానల్‌లో సందేశాన్ని పోస్టు చేశారు. అయోధ్యలో చారిత్రక ఘట్టానికి సాక్షిగా ఉండటం తన అదృష్టమని పేర్కొన్నారు. రామ మందిరంలో ప్రాణ ప్రతిష్ఠకు ఇంకా 11 రోజులే ఉన్నాయి. ఈ కార్యక్రమానికి ప్రజల తరఫున ప్రాతినిథ్యం వహించే అదృష్టం దేవుడు నాకిచ్చాడు. దీనిని దృష్టిలో పెట్టుకుని నేటి నుంచి ప్రత్యేక అనుష్టానం పాటిస్తున్నా అని నాడు పేర్కొన్నారు.

ఇందులో భాగంగా కేవలం దుప్పటి మాత్రమే వేసుకుని నేలపైనిద్రించారు. కొబ్బరినీళ్లు మాత్రమే తాగారు. అనుష్టానంలో భాగంగా పాటించే నియమాల మేరకు సూర్యోదయానికి ముందే నిద్ర లేవటం, యోగా, ధ్యానం చేయటం వంటివి ఆచరించారు.



## చలి వాతావరణం వల్ల హాజరుకాని అద్వానీ, జోషి

**అయోధ్య, జనవరి 22:** అయోధ్యలో సోమవారం జరిగే బాలరాముని ప్రాణప్రతిష్ఠ కార్యక్రమానికి బిజెపి సీనియర్ నేతలు లాల్‌కృష్ణఅద్వానీ, మురళీ మనోహర్ జోషి హాజరుకావడం లేదంటూ పలు వార్తలు వినిపిస్తున్నాయి. తీవ్రమైన చలి వాతావరణం కారణంగా అద్వాని అయోధ్యకు వెళ్లడం లేదని సమాచారం. పెరుగుతున్నవయస్సు, ఆరోగ్య సంబంధిత సమస్యల దృష్ట్యా ఈ సీనియర్ నేతలిద్దరూ బాలరాముని ప్రాణప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొనడం లేదనే వార్తలు వినిపిస్తున్నాయి.

లాల్‌కృష్ణ అద్వానీ 90వ దశకంలో రామమందిర ఉద్యమానికి నాయకత్వం వహించారు. ఆయన నేతృత్వంలో 1990లో గుజరాత్‌లోని సోమనాథ్ నుంచి బిజెపి రథయాత్రను ప్రారంభించింది. విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు అలోక్‌కుమార్‌తో పాటు ఇతర ప్రముఖులు స్వయంగా ఎల్‌కె అద్వానీ ఇంటికివెళ్లి, శ్రీరాముని ప్రాణప్రతిష్ఠ కార్యక్రమానికి ఆహ్వానించారు. రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్‌రాయ్ ఇటీవల మీడియాతో మాట్లాడుతూ.. '96 యేళ్ల వయస్సులో ఉన్న లాల్‌కృష్ణ అద్వానీ, 90 యేళ్ల వయస్సు కలిగిన మురళీమనోహన్ జోషిలను ప్రాణప్రతిష్ఠకు ఆహ్వానించాం. అయితే వారు వయస్సు, అనారోగ్య కారణాల దృష్ట్యా ఈ కార్యక్రమానికి హాజరు కాలేని స్థితిలో ఉన్నారని' తెలిపారు.

## 500 యేళ్ల కల నెరవేరింది: యోగి ఆదిత్యనాథ్



**అయోధ్య, జనవరి 22:** ఐదు శతాబ్దాలనాటి కల నేడు నెరవేరిందని ఉత్తరప్రదేశ్‌ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అన్నారు. ఈక్షణంకోసమే 500 ఏళ్లుగా భారతీయులంతా ఎదురుచూసారని, చనేడు దేశమంతా రామనామమే మారుమోగుతోందని అన్నారు. రాంనగరికి వచ్చినవారందరికీ స్వాగతం చెపుతున్నామన్నారు. అన్ని దారులూ రామమందిరానికే దారితీస్తున్నాయన్నారు. ప్రాణప్రతిష్టకు హాజరైనవారి జీవితం ధన్యమైందన్న యోగి మనమంతా త్రేతాయుగంలోకి వచ్చినట్లుందని తెలిపారు. బాలరాముడిరూపాన్ని చెక్కి శిల్పి జీవితం ధన్యమైందని అన్నారు. సోమవారం రోజునప్రతి రామభక్తుడు సంతోషం, గర్వం సంతృప్తితో ఉన్నారని యోగి అన్నారు. తన ఆలయం కోసం సాక్షత్తూ శ్రీరాముడే పోరాడాల్సి వచినచందన్నారు. అనుకున్న చోటే రామాలయం నిర్మించామని తెలిపారు. అయోధ్య భవ్యమందిరంలో దివ్యరామయ్య విగ్రహం అవిష్కృతం అయిందని, వైభవంగా బాలరాముడిప్రాణప్రతిష్ట నేడు చేసుకోగలిగామన్నారు. అభిజిత్‌ముహూర్తంలో రాముడు తొలిదర్శనం ఇచ్చాడని అన్నారు. పసిడి కిరీటం,పట్టువస్త్రం, ముత్యాల కంఠాభరణంతో రాముడిని సుందరంగా అలంకరించారని, రమణీయంగా రామయ్య ప్రతిష్టమహోజ్వల ఘటం పూర్తిచేసుకున్నామన్నారు. అయోధ్య మార్గంలో ఏ అడ్డంకి ఉండదని, ఈనగరం బుల్లెట్ల శబ్దాలతోప్రతిధ్వనించదని, కర్ఫ్యూలు ఉండవని, ఇక్కడ ఇకపై దీపోత్సవం, రామోత్సవాలే కనిపిసానతయని యోగి అన్నారు. రామ్‌లల్లాప్రతిష్టాపనతో ఈ ప్రాంతం రామకీర్తనలతో మారుమోగుతుందన్నారు. 500 ఏళ్ల కల నెరవేరిందని, అనుకున్న చోటనే రామాలయం నిరినమంచామని, బాలరాముడి ప్రాణప్రతిష్ట రామరాజ్యాన్ని సాకారంచేస్తుందనిమోడీ దూరదృష్టి అంకితభావంతోనే ఇదంతా సాధ్యమైందన్నారు. ప్రాణప్రతిష్టకు ముందుసీఎం యోగి ఇంట్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా తన ఎక్స్ ఖాతాలోకూడా సీఎంయోగి దిగ్విజయ్‌నాథ్‌మహరాజ్, మహంత్ అవేదనయనాథ్‌మహారాజ్‌లకు ఉద్వేగభరితమైన నివాళులు అర్పిస్తున్నానని, జైజైశ్రీరామ్ అని అన్నారు.

## నిర్మించిన కార్మికులపై పూలజల్లు


### వారిని ప్రశంసించి, సన్మానించిన ప్రధాని మోడీ



**అయోధ్య, జనవరి 22:** అయోధ్య రామమందిర్ ప్రాణప్రతిష్ట కార్యక్రమం అనంతరం ప్రధాని మోడీ ఆలయ నిర్మాణంలో భాగమైన కార్మికులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మోడీ కార్మికులపై గులాబీ పూల వర్షం కురిపించారు. బుట్టలో పూలను తీసుకుని కూర్చున్న కార్మికులపై చల్లారు. ఇప్పటి వరకు మీరు దేవుడి ఆశీస్సులు పొందారని, ఇప్పుడు మీరు దేశం మొత్తం ఆశీస్సులు పొందుతున్నారని మోడీ అన్నారు.

అంతకుముందు ప్రధాని నరేంద్ర మోడీ కూడా ప్రాణ ప్రతిష్ఠకు హాజరైన అనంతరం ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. శ్రీరాముని పవిత్రోత్సవాన్ని చారిత్రాత్మక ఘట్టంగా అభివర్ణించారు. ప్రస్తుతం రామ మందిర నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ప్రస్తుతం మొదటి దశ పనులు పూర్తిచేసి, అనంతరం శంకుస్థాపన చేశారు. దీని తరువాత చాలా పని మిగిలి ఉంది. ఈ మిగిలిపోయిన పనులకు సబంధించి ప్రధాని మోడీ కార్మికులతో మాట్లాడుతూ తమ పనుల్లో వేగం పెంచాలన్నారు. రామమందిర నిర్మాణంలో పెద్ద సంఖ్యలో కార్మికలు పనిచేస్తున్నారని వారు పగలు, రాత్రి అనే తేడా లేకుండా శ్రమిస్తున్నారని వారందరినీ కలుసుకుని వారిని మరింతగా ప్రోత్సహించారన్నారు.

## వస్తున్నది ఇక రామరాజ్యమే!: మోహాన్ భగవత్




**అయోధ్య,జనవరి 22:** ఆధ్యాత్మికనగరి అయోధ్యలో బాలరాముని విగ్రహ ప్రతిష్ట అనంతరం జరిగిన సభలో ఆర్‌ఎస్‌ఎస్ అధినేత మోహన్ భగవత్ మాట్లాడుతూ ఇక వస్తున్నది రామరాజ్యమేనని పేర్కొన్నారు. దేశంలోని ప్రతి ఒక్కరూ వివాదాలను పక్కనపెట్టి ఐకమత్యంతో ముందుకు కొనసాగాలని అన్నారు. మనలో మనమే దాడులు ప్రతిదాడులు చేసుకోవడం ముగించాలని పిలుపునిచ్చారు. చిన్నచిన్న విషయాలకే దాడులు ప్రతిదాడులు మానుకోవాలన్నారు. బాలరాముడు 500 యేళ్ల తర్వాత తిరిగి తన సొంత ఇటికి వచ్చాడని ఇది భారత్ ఆత్మగౌరవానికి నిదర్శనమని అన్నారు. అయితే ఇన్నాళ్లకూడా ఆయన వివాదాలకారణంగానే ఇన్నాళ్లు మనల్ని వదిలివెళ్లిపోయారన్నారు. అనేకమంది వివాదాలు సృష్టించినా బాలరాముడు సొంత నివాసంలో అడుగుపెట్టాడని అన్నారు. ప్రధాని నరేంద్రమోడీతో సహా అందరూ ఒక తపస్సులా కృషిచేసి రాముడిని తన సొంత ఇంటికి తీసుకువచ్చారన్నారు. శ్రీరాముడు ప్రతిచోటా ఉన్నాడని, మనలో మనమే సమన్వయం చేసుకోవాలని అన్నారు. అంకితభావం అనేది అందరికీ ముఖ్యమని, ప్రజలు తమ సంపాదనలో కొంత తమవరకు ఉంచుకుని స్వల్పమొత్తం అయినా ధాతృత్వాలకు వెచ్చించాలని కోరారు. మన కోరికలను పునరాలోచించుకోవాలని, నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు ఎలా ఉపశమనం కలిగిస్తున్నాయో అదేవిధంగా సమాజంలో అన్ని వర్గాలప్రజలు మనకు సహోదరులుగానే పరిగణించాలని అన్నారు.

## అయోధ్యలో వెల్లివిరిసిన మత సామరస్యం

### రామ్‌లల్లా ప్రాణప్రతిష్ఠకు ముస్లిం మతపెద్ద



**లక్నో, జనవరి 22:** రామరాజ్యం అంటే అలా ఉండేది.. ఇలా ఉండేది అని పురాణాల్లో చదివి తెలుసుకోవడమే కానీ.. ప్రత్యక్షంగా చూసినవారు లేరు. కానీ, ఇప్పుడు ప్రత్యక్షంగా కనిపిస్తోంది. అవును, అయోధ్య రామమందిర ప్రాణప్రతిష్ఠ కార్యక్రమంలో మత సామరస్యం వెల్లివిరిసింది. ఏ రాముడి గుడి కోసం అయితే పోరాటం జరిగిందో.. అదేగడ్డపై ఇప్పుడు మతాలన్నీ వెనక్కి వెళ్లి.. మానవత్వం పరిఢవిల్లింది. రామమందిరం ప్రాణప్రతిష్ఠను ముస్లిం మత పెద్దలు స్వాగతిస్తున్నారు. అంతేకాదు.. ఈ ప్రతిష్టాత్మక కార్యక్ర మంలో పాల్గొని పులకించిపోయారు. అందుకే దీనిని నవ భారతదేశ ముఖం అని పేర్కొనడం జరుగుతోంది. సోమవారం అయోధ్యలో జరిగిన రామ్‌లల్లా ప్రాణప్రతిష్ఠ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఇమామ్ ఆర్గనైజేషన్ చీఫ్ ఇమామ్ డాక్టర్ ఇమామ్ ఉమర్ అహ్మద్ ఇల్యాసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓ సాధువుతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. 'ఇది నవ భారతదేశం ముఖచిత్రం. మన అతిపెద్ద మతం మానవత్వం. మనకు దేశమే ఫస్ట్' అని ఇల్యాసీ పేర్కొన్నారు. కాగా, ఈ విడియోను చూసి సోషల్ మీడియాలో నెటిజన్లు 'నేడు గర్వంగా ఉంది' అంటూ కామెంట్స్ పెడుతున్నారు. ఈ సీన్‌ను చూస్తుంటే నిజంగా రామరాజ్యం ఇలాగే ఉండేదేమో అని పేర్కొంటున్నారు.




## ఇది చరిత్రలో నిలిచిపోయే రోజు

### నోబెల్ గ్రహీత కైలాశ్ సత్యార్థి

**అయోధ్య, జనవరి 22:** అయోధ్యలో రామ్‌లల్లా ప్రాణప్రతిష్ఠ చారిత్రకమైన రోజు అని నోబెల్ శాంతి బహుమతి గ్రహీత కైలాస్ సత్యార్థి పేర్కొన్నారు. సోమవారం ఆయన అయోధ్యలో జరుగుతున్న కార్యక్రమానికి వచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 'ప్రపంచం యుద్ధాలు, హింస నుంచి బయటపడాలి. అలా చేయడమే మన బాధ్యత, ఇదే అయోధనయ సందేశం. ఇది కచ్చితంగా చరిత్రలో నిలిచిపోయే రోజు. రాముడు మానవులకు ఆదర్శం. మనం ఆయన్ను ఆరదిస్తున్నప్పుడు కరుణ, సోదర భావం, న్యాయంతో జీవించడం అనేది మనలో అసలైన సవాలు' అని కైలాస్ సత్యార్థి పేర్కొన్నారు. ప్రాణప్రతిష్ఠ సందర్భంగా రామ జన్మభూమి తీర్ధ క్షేత్ర పూజారి ఆచర్య సత్యేంద్ర దాస్ మాట్లాడుతూ రామరాజ్యం మొదలైందని తెలిపారు. సోమవారం ప్రాణప్రతిష్ఠ నుంచి రామరాజ్యం మొదలైంది. అన్ని అసమానతలు తొలగిపోతాయి. ప్రతిఒక్కరూ ప్రేమతో జీవిస్తారు. అయోధ్య నుంచి మొదలై, ఈ మార్పు దేశం మొత్తం వ్యాపిస్తుంది. ప్రతిఒక్కరూ సామరస్యంతో జీవిస్తారు. ప్రతి ఒక్కరికీ రాముడి ఆశీస్సులు ఉంటాయి అని అన్నారు.

## ఈ భూమ్మీద అత్యంత అదృష్టవంతుడిని నేనే

### రామ్‌లల్లా విగ్రహ రూపకర్త యోగిరాజ్



**అయోధ్య, జనవరి 22:** ఈ భూమ్మీద తనకంటే అదృష్టవంతులు ఎవరూ లేరని విగ్రహ రూపకర్త అరుణ్ యోగిరాజ్ అమితానందం వ్యక్తం చేశారు. ఈ మైసూరు శిల్పి తయారుచేసిన విగ్రహాన్ని అయోధ్యలో ప్రాణప్రతిష్ఠకు ఎంపిక చేయగా.. అది ఈ రోజు ఆలయంలో కొలువుదీరింది. 'ఈ క్షణం ఈ భూమ్మీద అత్యంత అదృష్టవంతుడిని నేనే అనే భావన కలుగుతోంది. నా పూర్వీకులు, కుటుంబసభ్యులు, రామ్‌లల్లా ఆశీస్సులు ఎల్లప్పుడూ నాతో ఉంటాయి. ఒక్కోసారి ఇదంతా కలలా అనిపిస్తుంది' అని మీడియా ఎదుట ఆనందంతో ఉబ్బితబ్బియ్యారు. ముగ్గురు శిల్పులు వేర్వేరు శిలలతో రాముడి శిల్పాలను చెక్కగా అందులో ఒక్క విగ్రహాన్ని గర్భగుడి కోసం ఎంపిక చేశారు. అది యోగిరాజ్ చెక్కినది. మిగిలిన వాటిని కూడా ఆలయంలోనే ఇతర ప్రాంతాల్లో ఉంచుతారు. రామ్‌లల్లా అని భక్తులు పిలుచుకునే ఈ చిన్నారి రాముడి విగ్రహాన్ని 51 అంగుళాల ఎత్తుతో (దాదాపు 4.25 అడుగులు) ఆకర్షణీయమైన కృష్ణశిలతో తీర్చిదిద్దారు. శ్రీరామనవమి రోజున సూర్యకిరణాలు రాముడిపై ప్రసరించే విధంగా ఈ విగ్రహం ఎత్తును నిర్ణయించారు. సోమవారం ప్రధాని నరేంద్రమోడీ చేతుల మీదుగా ఈ ప్రాణప్రతిష్ఠ క్రతువు పూర్తయింది.

## న్యూయార్క్ టైమ్స్ స్క్వేర్ వీధుల్లో రామ భజనలు



**న్యూయార్క్, జనవరి 22:** అయోధ్యలో రామమందిర ప్రారంభోత్సవ వేళ న్యూయార్క్‌లో ఉన్న ప్రఖ్యాత టైమ్స్ స్క్వేర్ ప్రాంతం రామనామ జపంతో మార్మోగింది. ప్రవాస భారతీయులు మన సంప్రదాయాలు ఉట్టిపడేలా భజనలు, కీర్తనలతో ఈ కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించుకుంటున్నారు. కూడలిలోని విద్యుత్ బిల్‌బోర్డుపై రాముడి చిత్రాలను ప్రదర్శించారు. ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని ఇక్కడ లైవ్‌లో ప్రసారం చేసేందుకు ఏర్పాట్లు చేశారు. ప్రవాస భారతీయులు టైమ్స్ స్క్వేర్ ప్రాంతానికి పెద్దఎత్తున చేరుకున్నారు. సంప్రదాయ దుస్తులు ధరించి, శ్రీరాముడి చిత్రాలున్న జెండాలు చేతబూని వేడుకలు చేసుకున్నారు.

మసాచుసెట్స్‌లోని వొర్సెస్టర్ నగర మేయర్ జో పెట్టీ హిందూ సమాజానికి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. అక్కడ ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అయోధ్య ఆలయంలో శ్రీరాముడి విగ్రహాన్ని ప్రధాని నరేంద్ర మోడీ సోమవారం ప్రతిష్ఠించారు. మధ్యాహ్నం 12.20 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభమై ఒంటి గంటకు ముగిసింది.

ఈ కార్యక్రమంలో దేశ, విదేశాల్లోని అత్యంత ప్రముఖులు, స్వామీజీలు ఏడు వేల మంది పాల్గొన్నారు. రామ్‌లల్లా విగ్రహ ప్రతిష్ఠాపన కోసం అయోధ్య సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. బహుళ కోసం వేల మంది పోలీసులను మోహరించింది. ఫ్రాన్స్‌లోని ప్రవాస భారతీయులు సైతం ప్యారిస్‌లో ఉన్న ప్రముఖ పర్యాటక ఈఫిల్ టవర్ వద్దకు చేరి జైశ్రీరామ్ నినాదాలు చేస్తూ సంబురాలు చేసుకున్నారు.

## నేటినుంచి బాలరాముడి దర్శనం, హారతి వేళలు..

**అయోధ్య, జనవరి22:** కోట్లాది మంది భక్తుల కల సాకారమైఅయోధ్య భవ్యమందిరంలో బాలరాముడు కొలువుదీరాడు. సోమవారం మధ్యాహ్నం దివ్యమైన ముహూర్తంలో అభిజిత్ లగ్నంలో ప్రధాని మోడీ చేతులమీదుగా ప్రాణప్రతిష్ట ఉత్సవం వైభంగా జరిగింది. రాజకీయ, సినీ, క్రీడారంగ ప్రముఖులు, సాధువులు హాజరై ఈ మహోన్నత ఘట్టాన్ని కనులారా వీక్షించారు. అయితే భద్రతా కారణాల దృష్ట్యా ఈ రోజు సామాన్య పౌరులు అయోధ్య ధర్శనానికి రావొద్దని కోరారు. మంగళవారం నుండి బాలరాముడి దర్శన భాగ్యం అందరికీ కలగనుంది. అయోధ్యలో బాలరాముడి దర్శనం, హారతి వేళల వివరాలను శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ తమ వెబ్‌సైట్‌లో వెల్లడించింది. ఆ వివరాలు దర్శనవేళలు: ఉదయం 7 నుంచి 11.30 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి రాత్రి 7 గంటల వరకు. జాగరణ హారతి: ఉదయం 6.30 గంటలకు. సంధ్యాహారతి : రాత్రి 7.30 గంటలకు. రాముడి దర్శనం చేసుకోవాలనుకునే భక్తులు తప్పనిసరిగా ఆధార్‌కార్డు లాంటి ఏదో ఒక గుర్తింపు పత్రం తీసుకెళ్లాలి. హారతి కార్యక్రమానికి ఉచితంగానే పాస్ ఇస్తారు. కానీ అవి పరిమితంగా ఉంటాయి. ఆన్‌లైన్‌లో కానీ, ప్రత్యక్షంగా కానీ ఆలయం వద్ద కానీ పాస్ తీసుకున్న వాళ్లకే హారతి సమయంలో అనుమతిస్తారు. పదేళ్లలోపు పిల్లలకు మినహాయింపు ఉంటుంది. బాలరాముడి దర్శనం, హారతి పాస్‌లకు ఆన్‌లైన్ బుకింగ్‌లకు శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర అధికారిక వెబ్‌సైట్‌కు వెళ్లాలలి. మొబైల్ నంబరుతో సైన్ ఇన్ అయి ఒటిపి ఎంటర్ చేస్తే రిజిస్ట్రేషన్ నమోదు పూర్తవుతుంది. ఒకసారి లాగిన్ అయిన తర్వాత మై ప్రొఫైల్ సెక్షన్‌లోకి వెళ్లి గుర్తింపు వివరాలు, చిరునామా వంటివి ఎంటర్ చేయాలి. ఆ తర్వాత హారతి, దర్శనం టైమ్ స్లాట్లను ఎంచుకుని పాస్ బుక్‌కోసం బుక్ చేసుకోవాలి. ఆలయ ప్రాంగణంలోకి వెళ్లిన తర్వాత కౌంటర్‌లో పాస్‌లు తీసుకుని దర్శనానికి వెళ్లవచ్చు.

# విమాన విడిభాగాల తయారీ కేంద్రానికి మంత్రి శ్రీధర్‌బాబు శంకుస్థాపన

**కొత్తూర్, జనవరి 22, ప్రభాతవార్త :** కొత్తూర్ లాజిస్టిక్‌లో ఏర్పాటు చేసిన విమాన విడిభాగాలు, రక్షణ సంబంధిత విభాగాల కేంద్రాన్ని సోమవారం స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తో కలిసి శంకుస్థాపన చేసిన ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు. కొత్తూర్ పురపాలికలో కొత్తూర్ కాంగ్రెస్ ప్రభుత్వం ఇండస్ట్రీకి సంబంధించి అన్ని విధాలుగా ఆదుకుందన్నారు. ఇప్పుడు కూడా ఇండస్ట్రీకి మా ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.

ఈ సందర్భంగా కొత్తూర్‌లో ఏర్పాటు చేస్తున్న విమాన విడిభాగాలు, రక్షణ సంబంధిత


విమాన విడిభాగాల తయారు కేంద్రానికి శంకుస్థాపన చేసిన మంత్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

లాజిస్టిక్‌లో 23కోట్ల బడ్జెట్‌తో ఫౌండర్స్ విశాల్ సాన్వి, వెంకట్ ఏర్పాటు చేస్తున్న విమాన విడి భాగాలు, రక్షణ సంబంధ విడిభాగాలు తయారు కేంద్రాన్ని శంకుస్థాపన చేసేందుకు ముఖ్య అతిథులుగా ఐటీశాఖ మంత్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కొత్తూర్‌లో గతంలో విడిభాగాలు తయారి కేంద్రంలో స్థానికులకు అవకాశాలు కల్పించాలని యజమాన్యాన్ని కోరారు. పారిశ్రామిక అభివృద్ధి కోసం మేము అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. ఈకార్యక్రమంలో ఇండస్ట్రియల్ ప్రిన్సిపల్ సెక్రటరీ జయస్ రంజన్, కంపెనీకి సంబంధించిన వర్కర్లు పాల్గొన్నారు.

# ధరణిలోని లోపాలను సరి చేయాలి

## భూమాత కమిటీ సభ్యులకు సిపిఐ మాజీ ఎమ్మెల్యేల విజ్ఞప్తి

**హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అమలులో ఉన్న ధరణిలోని లోపాలను సరి చేయాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సీపీఐ మాజీ ఎమ్మెల్యేలు చాడ వెంకట్‌రెడ్డి, పల్లా వెంకట్‌రెడ్డి సీసీఎల్‌ఏలోని భూమాత కమిటీ సభ్యులకు విజ్ఞప్తి చేశారు. ధరణి లోపాలను సరిదిద్దడానికి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక కమిటీని వేయడం హర్షణీ యమన్నారు. గత ప్రభుత్వం 2020లో రెవిన్యూ సేవలు పారదర్శకంగా ఉండాలనే ఉద్దేశంతో ధరణిని ప్రారంభించిందని గుర్తు చేశారు. ధరణి అమలు సందర్భంగా అనేక సమస్యలు పరిష్కరించబడకపోగా.. లక్షలాది ఎకరాల భూమి వివాదాల వైపు నెట్టబడిందని వారు ఆందోళన వ్యక్తం చేవారు. సాదాబైనామాల ద్వారా గతంలో ఎప్పుడో భూములు కొనుగోలు చేసుకొని గత 12 సంవత్సరాల కంటే ఎక్కువ కాలం కాస్తు చేసుకుంటున్న రైతులకు సంబంధించి సమగ్రవిచారణ జరిపించి వారిపేరున పట్టాదారులుగా నమోదు చేయించాలని కోరారు. కుటుంబ పెద్ద మరణం తరువాత వారి వారసులకు పట్టా బదలాయింపు చేయడం చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వాటిని కూడా సరి చేయాలని కోరారు. పట్టాపై ఆధార్ లింక్ కాకపోవడంతో సన్న, చిన్న, నిరుపేద రైతులు రైతుభీమా, రైతుబంధు పొందలేక పోతున్నారని.. వాటిని సరి చేయా లన్నారు. సాగుకు ఉపయోగపడని భూములకు కూడా రైతుబంధు ఇస్తున్నారని వాటి మూలంగా వాస్తవ లబ్ధిదారులకు ఉపయోగం లేకుండా పోతుందన్నారు. ఇటువంటి అంశాలను పరిశీలన చేసి లోపాలను సరిచేయాలని కోరారు.

# ఇక గూగుల్ పే ద్వారా విద్యుత్ బిల్లులు

**హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త:**తెలంగాణలో కరెంటు బిల్లులను వినియోగదారులు ఇక నుండి నేరుగా గూగుల్ పే ద్వారా చెల్లించే వెసులు బాటును విద్యుత్ పంపిణీ సంస్థలు నిర్ణయించాయి. ఈ మేరకు దీనికి సంబంధించి తెలంగాణ స్టేట్ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన కంపెనీ (టిఎస్ఎస్పీడీసీఎల్), తెలంగాణ స్టేట్ నార్తరాన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీలు (టిఎస్ఎన్పీడీసీఎల్) గూగుల్ పేతో ఒప్పందం కుదుర్చుకున్నాయి. గూగుల్ పే యాప్‌ను ఉపయోగించి వినియోగదారులు వారి విద్యుత్ బిల్లులను సౌకర్యవంతంగా చెల్లించడానికి వీలు కల్పిస్తున్నట్లు ఈ సందర్భంగా విద్యుత్ పంపిణీ సంస్థల అధికారులు వెల్లడించారు. ఇటీవల కాలంలో డిటిహెచ్, ఇంటర్నెట్, గ్యాస్, ఫాస్టాగ్, ప్లే రీచార్జ్ మరియు విద్యుత్‌తో సహా వివిధ రకాల బిల్లులను చెల్లించడానికి ఎక్కువ మంది వినియోగదారులు చెల్లింపు చెల్లింపు ప్లాట్‌ఫారమ్‌లను (యాప్‌లు) ఎంచుకోవంతో రాష్ట్రంలో స్థిరమైన పెరుగుదల చోటు చేసుకుంది. ఈ నేపథ్యంలో విద్యుత్ పంపిణీ సంస్థలు గూగుల్ పే కొత్త ఫీచర్ ద్వారా తెలంగాణలో యుపిఐ చెల్లింపులను మరింతగా పెంచడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.

# హైదరాబాద్ బిడిఎల్‌కు నరకాస్ అవార్డు

**హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త :** హైదరాబాద్‌లోని భారత్ డైనమిక్స్ లిమిటెడ్ (బీడీఎల్)కు 20022-23 సంవత్సరానికి నరకాస్ అవార్డు లభించింది. సంస్థలో అధికారిక భాషను అమలు చేయడంలో చేసిన కృషికి గాను దక్షిణ ప్రాంత నరకాస్ అధికారిక భాషా అవార్డును అందుకుంది. బెంగుళూరులో జరిగిన దక్షిణ, తూర్పు రీజియన్ అధికార భాషా సదస్సులో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి అజయ్‌కుమార్ మిశ్రా బీడీఎల్ ఫైనాన్స్ అధికారి ఎన్ శ్రీనివాసులకు ఈ అవార్డును అందచేశారు. ఈ సందర్భంగా బీడీఎల్ సిఎండి కమాండర్ ఏ మాధవరావు ఒక ప్రకటనలో హైదరాబాద్ టౌన్ అధికార భాష అమలు కమిటీ (అండర్ టేకింగ్) అంకితభావాన్ని, నిబద్దతను ఈ అవార్డు నిరూపిస్తుందన్నారు.


మంటలను ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

# ఆర్టీసీ డిపోలో రెండు బస్సులు దగ్ధం

## బ్యాటరీలో తలెత్తిన షార్ట్‌సర్క్యూట్‌తో ప్రమాదం జరిగి ఉండవచ్చన్న పోలీసులు

## మంటలను ఆర్పివేసిన అగ్నిమాపక సిబ్బంది

**హైదరాబాద్ (మలక్‌పేట), జనవరి 22, ప్రభాతవార్త :** దిల్‌సుక్‌నగర్ ఆర్టీసిడిపోలో తెల్లవారుజామున రెండు ఆర్టీసి బస్సులు దహనమైన సంఘటన మలక్‌పట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ జయంత్ కథనం ప్రకారం దిల్‌సుక్‌నగర్ ఆర్టీసి డిపోలో తెల్లవారు జామున విధులకు హాజరై డ్రైవర్ దేవయ్య తను నడపాల్సిన బస్సు వద్దకు వచ్చి వాటర్ తీసుకోవడానికి కొంతదూరం వెళ్లాడు. ఈ బస్సు దిల్‌సుక్‌నగర్ నుండి ఉదయం 5.30 గంటలకు చౌటుప్పల్‌కు వెళ్లాలి. అయితే డిపోలో విధులలో ఉన్న మరో డ్రైవర్ శంకర్ వచ్చి నీ బస్సు కింద మంటలు వస్తున్నాయని డ్రైవర్ దేవయ్యకు సమాచారం అందించాడు. ఒక్కసారిగా మంటలు వ్యాపించడంతో సిబ్బంది వెంటనే మలక్‌పేట పోలీసులకు, అగ్ని మాపక సిబ్బందికి సమాచారం అందించారు. దీంతో ఎస్ఐ జయంత్ తన సిబ్బందితో కలిసి దిల్‌సుక్‌నగర్ బస్ డిపోకు వచ్చి పరిస్థితిని సమీక్షించారు. అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను ఆర్పివేసారు. ఈ ప్రమాదంలో రెండు పూర్తి కాలిపోయాయి. మొదటి బస్సులో మంటలు వ్యాపించడంతో పక్కనే ఉన్న మరో బస్సుకు కూడా మంటలు వ్యాపించి పూర్తి దగ్ధమ య్యాయి. ఈ బస్సు డిపో నుండి ఉదయం 8 గంటలకు దిల్‌సుక్‌నగర్ నుండి చౌటుప్పల్‌కు వెళ్లాల్సి ఉంది. బస్సులోని బ్యాటరీలో తలెత్తిన షార్ట్ సర్క్యూట్‌తో అగ్నిప్రమాదం జరిగి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. సంఘ టనా ప్రాంతాన్ని హైదరాబాద్ సిటి రీజినల్ మేనేజర్ వరప్రసాద్, డిసిపి జానకి, అడిషనల్ డిసిపి మనోహార్, ఎసిపి శ్యాంసుందర్, సిఐ శ్రీనివాస్ తదితరులు సంఘటనా స్థలాన్ని సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఎంవిఐ అభ్యర్థుల సమస్యలు పరిష్కరిస్తాం

## మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త :** రాష్ట్రంలో మోటార్ వెహికిల్ ఇన్స్‌పెక్టర్ అభ్యర్థుల సమస్యలు పరిష్కరిస్తామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. సోమవారం సచివాలయంలో మంత్రిని ఆయన చాంబర్‌లో మోటార్ వెహికిల్ ఇన్స్‌పెక్టర్ అభ్యర్థులు కలిశారు. గత ప్రభుత్వంలో అప్పటి మంత్రి కేటీఆర్ చేసిన ట్వీట్ కారణంగా సర్వీస్ రూల్స్ మార్చి నోటిఫికేషన్ వేశారనీ మంత్రికి పిర్యాదు చేశారు. కేటీఆర్ ట్వీట్‌తో 6 నెలలు నోటిఫికేషన్ విత్ డ్రా చేసుకుని వారికి అనుకూలంగా ఉన్న వారికి లైసెన్స్ ఇప్పించి తిరిగి నోటిఫికేషన్ వేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. పరీక్ష నిర్వహణలో కూడా ఆటో మొబైల్ విద్యార్థులకు అన్యాయం జరిగిందనీ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ పరీక్ష నిర్వహణలో లోపంపై కేసు నమోదైన కారణంగా డిప్లొమా ఆటో మొబైల్ నిపుణుల కమిటీ సలహాలు సూచనలు తీసుకుని ఎంఎంవిఐ అభ్యర్థులకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. కష్టపడే అభ్యర్థులకు ఫలితం చేకూర్చేలా సర్వీస్ రూల్స్ మార్చడం జరుగుతుందని ఈ సందర్భంగా మంత్రి హామీ ఇచ్చారు.

### హుస్నాబాద్‌లో తాగునీటి సమస్య తీర్చండి

హుస్నాబాద్ నియోజకవర్గంలో తాగు నీటి సమస్యను పరిష్కరించాలని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కకు మంత్రి పొన్నం విజ్ఞప్తి చేశారు. ఈమేరకు మంత్రి పొన్నం సీతక్కను ఆమె చాంబర్‌లో కలసి వినతి పత్రం సమర్పించారు.

### బిసి గురుకుల విద్యార్థులకు అభినందన

జాతీయ స్థాయి ఫెన్సింగ్ పోటీల్లో పతకాలు సాధించిన బీసీ గురుకుల విద్యార్థులను సచివాలయంలోని తన చాంబర్‌లో మంత్రి పొన్నం అభినందించారు. నల్గొండ జిల్లా తుమ్మడం బీసీ గురుకుల పాఠశాలకు చెందిన భవజ్ఞ జాతీయ స్థాయి ఫెన్సింగ్ పోటీలో బంగారు పతకం సాధించగా, ముగ్గురు విద్యార్థులు అక్షయ, హరిప్రియ, మనస్విని రజత పతకం సాధించారు. భవిష్య త్తులో మరిన్ని పతకాలు సాధించాలని ఈ సందర్భంగా మంత్రి పొన్నం ఆకాంక్షించారు.



# 'రామ' సంబరాలకు భారీ బందోబస్తు

**హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త:** పురాణ పురుషుడు శ్రీరాముడి జన్మ స్థలమైన అయోధ్యలో సుదీర్ఘకాల నిరీక్షణ తరువాత సోమవారం బాలరాముడి విగ్రహ ప్రతిష్ఠాపన ఘనంగా జరగగా అదే సమయంలో హైదరాబాద్‌లో ఓవైపు అన్ని ఆలయాల్లో సంబరాలు, వేడుకలు, ఊరేగింపులు, అన్నదాన కార్యక్రమాలు అంతే ఘనంగా జరిగాయి. వాడవాడలా జైశ్రీరాం...అంటూ నినాదాలు మారు మ్రోగాయి. మరోవైపు ఈ సంబరాలు ఎక్కడా అదుపు తప్పకుండా వుండేందుకు పోలీసులు అనేకచోట్ల భారీ బందోబస్తు ఏర్పాటుచేశారు.

సాయంత్రం వరకు కొనసాగిన సంబరాలు ప్రశాంతంగా ముగియడంతో పోలీసులు ఊపిరి పీల్చు కున్నారు. జంట నగరాలు, శివార్లలోనూ ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అన్ని దేవాలయాలతో పాటు మఠాలలోనూ అయోధ్యలో బాలరాముడి విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా ప్రత్యేక పూజలు జరిగాయి. అంతకుముందు ఉదయం నుంచే అన్ని దేవాలయాలు, మఠాలను సర్వాంగ సుందరంగా అలంకరించారు.

సరిగ్గా మధ్యాహ్నం 12.20 గంటల సమయంలో ప్రధాని మోడీ బాలరాముడి విగ్రహాన్ని వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య ప్రతిష్ఠించడం, ప్రాణప్రతిష్ఠ చేసిన సమయంలోనే హైదరాబాద్‌లోనూ వేడుకలు జరిగాయి. దీని తరువాత అన్ని దేవాలయాల వద్ద ప్రత్యేక పూజలు, హోమాలు జరిగాయి. దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాలు ఈ సందర్భంగా సెలవుదినం ప్రకటించగా రాష్ట్ర ప్రభుత్వం సెలవు ఇవ్వలేదు. అయినప్పటికీ అనేకచోట్లవేల సంఖ్యలో ప్రజలు వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. దేవాలయాలతో పాటు విద్యా సంస్థల్లోనూ ఈ వేడుకలు జరిగాయి. విద్యా సంస్థల్లోనూ అన్నదానాలు జరిగాయి. పలు పాఠశాలలో ఈ వేడుకలను పురస్కరించుకుని ప్రత్యేక డ్రెస్‌కోడ్‌ను అమలు చేశారు. పలుచోట్ల దేవాలయాలు, విద్యా సంస్థల్లో బాలలు శ్రీరాముడు, లక్ష్మణుడు, సీతమ తల్లి వేషధారణలో పాల్గొని ఆహుతులను అలరింపచేశారు.

### పోలీసు బందోబస్తు మధ్య ముగిసిన వేడుకలు

ఇదిలా వుండగా అయోధ్యలో బాలరాముడి విగ్రహ ప్రతిష్ఠాపన, ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా జంట నగరాలు, శివార్లలో జరిగిన పూజలు, వేడుకలు, అన్న దానాలు, ఊరేగింపులు సాయంత్రం వరకు కొనసాగాయి. ఈ సందర్భంగా ఈ వేడుకలు ఎక్కడా అదుపుతప్పకుండా వుండేందుకు ఆయా ప్రాంతాల పోలీసులు ముందుగానే భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. పాతబస్తీలో పరిస్థితులపై నిఘా వుంచారు. ఇదే సమయంలో దేవాలయాల సమీపంలో వున్న ఇతర వర్గాల ప్రార్థనా స్థలాల వద్ద పోలీసు పహారా ఏర్పాటు చేశారు.

# పదేళ్లు గుర్తుకురాని పూలే ఇప్పుడే గుర్తుకొచ్చారా?

## ఎమ్మెల్సీ కవితకు మంత్రి పొన్నం కౌంటర్

**హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త :** అధికారంలో ఉన్న పదేళ్లలో గుర్తుకు రాని పూలే బీఆర్ఎస్ నేతలకు ఇప్పుడే గుర్తుకొచ్చారా ? అని మంత్రి పొన్నం ఎమ్మెల్సీ కవితకు కౌంటర్ ఇచ్చారు. ఆ మహనీయుడి విగ్రహం అసెంబ్లీలో ప్రతిష్టించాలని కవిత కోరడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు. అణగారిన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన పూలే విగ్రహాన్ని అసెంబ్లీలో ప్రతిష్టించాలన్న డిమాండ్‌పై మంత్రి పొన్నం సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ వేదికగా స్పందించారు. పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు యాదికి లేని పూలేను మీకు ఎరుక చేసిన తెలంగాణ ఓటర్ల చైతన్యానికి వందనం అని పేర్కొన్నారు. అణచివేతకు వ్యతిరేకంగా పూలే సలిపిన పోరాటమే తమ ప్రభుత్వానికి ఆదర్శమనీ, అందుకే పూలే ప్రజా భవన్ అని పేరు పెట్టుకుని ప్రజా పాలన అందిస్తున్నామని చెప్పారు.

# భద్రాద్రిలో శ్రీరామ శోభాయాత్ర

## ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

## నయనానందకరంగా రామయ్య కళ్యాణం

**భద్రాచలం, ప్రభాతవార్త :** శ్రీరాముని జన్మభూమి అయిన అయోధ్యలో శ్రీరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా భారతదేశ వ్యాప్తంగా కోట్లాది మంది భక్తులు ఆద్యంతం.. శ్రీరామ నామజపం పఠిస్తూ శ్రీరాముని సేవలో తరించారు. భద్రాచలం డివిజన్ వ్యాప్తంగా ఊరు .. వాడ తేడా లేకుండా ప్రతి గ్రామంలోను, సోమవారం ఉదయం నుండే భక్తులు కాషాయ జెండాలు చేతబుని రోడ్లపైకి వచ్చి జై శ్రీరామ్ జైజై శ్రీరామ్ నామాన్ని స్మరిస్తూ ఊరేగింపుగా ర్యాలీలు నిర్వహించారు. అనేకచోట్ల రాముని పుట్టిన ప్రదేశంలో బాలరామ విగ్రహ ప్రాణ ప్రతిష్ఠతను ఉద్దేశించి అన్నదానం కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయం బాలరాముని ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాన్ని పురస్కరించుకుని శ్రీసీతా రామచంద్ర స్వామి వారి సన్నిధిలో ఉదయం 7 గంటల నుండి 7.30 గంటల వరకు నిత్యాకళ్యాణ (బేడా) మండపంలో శ్రీస్వామి వారికి అర్చక స్వాములు సువర్ణ పుష్పార్చన కార్యక్రమా న్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. బేడా మండపంలో పురుషోత్తంపల్లి గ్రామానికి చెందిన గరుడాద్రి కోలాట భజన మండలి ఆధ్వర్యంలో యువతులు చేసిన డోలు వాయిద్యం భక్తులను మంత్రముగ్ధులను చేసింది. శ్రీరాముల వారి ప్రచార రథంను ప్రత్యేక పుష్పలంకరణ చేసి శోభయాత్రకు సిద్ధంగా చేయగా అర్చకస్వాములు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి కొబ్బరికాయ కొట్టి స్వామి వారి శోభాయాత్రను ప్రారంభించారు. ప్రచార రథం ముందు మహిళల సాంస్కృతిక నృత్యాలు, డోలు వాయిద్యాలు, కోలాట నృత్యాలు, శ్రీరామ గీతాలాపన, అర్చకస్వాముల వేదమంత్రోచ్చరణాల నడుమ భక్తులు శ్రీరామ జయ రామ జయ జయ రామ నామ స్మరణలతో ఊరేగింపు సాగించారు. ఈ మేరకు భక్తులకు అసౌకర్యం కలుగకుండా అధికారులు పలు ఏర్పాట్లను చేపట్టారు. ఈ శోభాయాత్ర తానీషా కళ్యాణమండపం, ఏఎస్పీ కార్యాలయం మీదుగా అంబేద్కర్ సెంటర్ నుండి తిరిగి ఆలయం వద్దకు చేరింది. ప్రచార రథంలో ఉన్న స్వామి వారికి భక్తజనం హారతులతో నీరాజనం పలికారు. పట్టణ ప్రముఖులు, భక్తులు కాషాయ జెండాలతో చేతపట్టుకుని స్వామి ప్రచార రథం ముందు శ్రీరామ జయ రామ జయ జయ రామ అనే నామజపంతో నడిచారు. ట్రాఫిక్ పోలీసు అధికారులు యాత్రకు వాహనదారుల వలన ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు జాగ్రత్త చర్యలు చేపట్టారు. రథయాత్రలో



పాల్గొన్న భక్తులకు పలు స్వచ్ఛంద సేవా సంఘాల ఆధ్వర్యంలో ఉచితంగా మజ్జిగ ప్యాకెట్లు, ప్రసాద వితరణ కార్యక్రమాలను నిర్వహించారు. అదేవిధంగా దేవస్థానంలో ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు సంక్షేమ రామాయణ హవనం నిర్వహించారు. సాయంత్రం 4 గంటల నుండి 5.30 నిమిషాల వరకు ఆలయ ప్రాంగణంలో సుందరాకాండ పారాయణం నిర్వహించారు. సాయంత్రం 5.30 నిమిషాల నుండి ఆలయ ప్రాంగణంలో దీపోత్సవ కార్యక్రమంగా శాస్త్రోక్తంగా నిర్వహించారు. సోమవారం స్వామి వారి దర్శనార్థం విచ్చేసిన భక్తులందరికి బెల్లం పొంగలి ప్రసాదంను ఉచితంగా అందజేశారు.

### నయనానందకరంగా రామయ్య కళ్యాణం

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం నయనానందకరంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేకమంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణ గావించారు.

# టిఎస్ఆర్టీసిలో అప్రెంటిస్‌షిప్ పోస్టులకు నోటిఫికేషన్

## పలు రీజియన్లలో 150 ఖాళీలు

**హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వివిధ రీజియన్లలో నాన్ ఇంజినీరింగ్ విభాగంలో గ్రాడ్యుయేట్ అప్రెంటిస్‌షిప్ శిక్షణ ఖాళీల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతూ నోటిఫికేషన్ విడుదల చేసింది. నాన్ ఇంజినీరింగ్ విభాగానికి బీఏ, బీకాం, బీబీఏ, బీసీఏ అర్హత కలిగిన నిరుద్యోగులు ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ నోటిఫికేషన్ కింద మొత్తం 150 అప్రెంటీస్ ఖాళీలను సంస్థ భర్తీ చేయనుంది. వీటిలో హైదరాబాద్ రీజియన్‌లో 26, సికింద్రాబాద్ రీజియన్‌లో 18, మహబూబ్‌నగర్, వరంగల్ రీజియన్‌లో 14, నల్గొండ, రంగారెడ్డి, మెదక్ రీజియన్‌లో 12, ఆదిలాబాద్, ఖమ్మం, నిజా మాబాద్ రీజియన్‌లో 9, కరీంనగర్ రీజియన్‌లో 15 ఖాళీలు ఉన్నాయి. 2018, 2019, 2020, 2021,2022, 2023 విద్యా సంవత్సరాలలో ఏదైనా గుర్తింపు పొందిన యూనివర్సిటీలో బీకాం, బీఎస్సీ, బీఏ, బీబీసీ సమాన డిగ్రీలో ఉత్తీర్ణత పొందిన వారు దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే, దరఖాస్తుదారుని వయోపరిమితి 21 నుంచి 35 సంవత్సరాల మధ్య ఉండాలి. ఎంపైన వారిని మొదటి, రెండు, మూడు సంవత్సరాలకు వరుసగా 15000, 16000, 17000ల చొప్పున ప్రతీ నెలా స్టైపెండ్ రూపంలో చెల్లిస్తారు.

# రంగారెడ్డి కలెక్టరేట్ ఉద్యోగులకు 24 శాతం హెచ్ఆర్ఎ ఇవ్వాలి

## ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శికి టిఎన్‌జిఒ విజ్ఞప్తి

**హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త:** తెలంగాణ రంగారెడ్డి కలెక్టరేట్ ఉద్యోగులకు 24 శాతం హెచ్ఆర్ఏ అమలు చేయాలని టీఎన్‌జీవో కేంద్ర సంఘం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. కలెక్టరేట్ ఉద్యోగులకు 24 శాతం హెచ్ఆర్ఏ అమలు చేయాలని కోరుతూ సంఘం ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్, అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకట్, ఎం సత్యనారాయణ గౌడ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్, నాయకులు బుచ్చిరెడ్డి, మాధవ్ గౌడ్ సోమవారం ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావుని సచివాలయంలో కలిసి విజ్ఞప్తి చేశారు. లకిడికాపూల్‌లో ఉండే రంగారెడ్డి కలెక్టరేట్ కార్యాలయం కొంగర కలాన్‌కు మారడం వల్ల ఉద్యోగులకు 24 శాతం హెచ్ఆర్ఏ అమలు చేయడం లేదని.. కానీ కొంగరకలాన్ ప్రాంతం, ఆదిభట్ల జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్నందున హెచ్ఆర్ఏను 24 శాతం అమలు చేయాలని దాంతోపాటు ఉద్యోగుల పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని కోరారు.

# రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్‌లు

## వ్యవసాయ సేవలు విస్తరించే దిశగా రాష్ట్ర సర్కార్

**హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త:** తెలంగాణలోని రైతు వేదికలను ఆధునీకరించే కార్యాక్రమాన్ని చేపట్టేందుకు రేవంతరెడ్డి సర్కార్ నిర్ణయించింది. ఇందులో భాగంగా ప్రస్తుతం అంతంత మాత్రంగా కార్యకలాపాలను నిర్వహిస్తున్న రైతు వేదికల్లో సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించనుంది. తద్వారా రైతులకు నేరుగా సచివాలయ నుండి కింది స్థాయి వరకూ వ్యవసాయ సేవలను మరింత విస్తరించేందుకు సన్నాహాలు చేస్తోంది. ఇందుకు గాను రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ సేవలను అందించేందుకు వ్యవసాయ శాఖ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. హైదరాబాద్ మినహా 32 జిల్లాల్లోని 2,600 రైతుల వేదికల్లో మొదటి దఫాగా ప్రతీ జిల్లాకు ఏడీఈ స్థాయి అధికారుల పరిధిలోని రైతు వేదికల్లో ఆధునీకరించనుంది. ఈ వీడియో కాన్ఫరెన్స్ సౌలభ్యం కల్పించే నిమిత్తం రైతు వేదికల్లో ఆండ్రాయిడ్ టెలివిజన్లు, ఇంటర్నెట్ సౌకర్యాలను కల్పించేందుకు చర్యలు చేపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా 110 రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ సేవలను అందుబాటులోకి తీసుకొస్తున్నారు. ప్రత్యేక సాఫ్ట్‌వేర్ ద్వారా వీడియో కాన్ఫరెన్స్ టెస్టింగ్ ప్రక్రియ దాదాపు పూర్తి కావచ్చింది. రాష్ట్ర స్థాయి అధికారులు క్షేత్ర స్థాయిలో ఉంచే వ్యవసాయ విస్తరణ అధికారులతో పాటు, రైతులతో నేరుగా కమ్యూనికేట్ చేస్తూ వ్యవసాయ రంగంలో తీసుకొస్తున్న సంస్కరణలపై అవగాహన కల్పించనున్నారు. అలాగే వ్యవసాయ నిపుణులు, శాస్త్రవేత్తలు, అధికారులు, పశుసంవర్ధక శాఖ డాక్టర్లు సైతం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో సమావేశాలు నిర్వహించి వారికి సూచనలు, సలహాలతో పాటు, అనుమానాలను నివృత్తి చేయనున్నారు.

## మద్యం ధరలు పెంచకుండా..
# ఎక్సైజ్ ఆదాయాన్ని పెంచే మార్గాలు గుర్తించండి
### డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క

**హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త :** మద్యం ధరలను పెంచకుండా ఎక్సైజ్ ఆదాయాన్ని పెంపొందించే మార్గాలను గుర్తించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులకు సూచించారు. ఎలైట్ బార్‌లు, ఎలైట్ షాప్‌లు ఏర్పాటు చేయడానికి ఏకీకృత విధానంలో మార్గదర్శకాలను రూపొందించాలని పేర్కొన్నారు. ప్రీబడ్జెట్ సమావేశాల్లో భాగంగా సోమవారం తెలంగాణ సచివాలయంలో ప్రొహిబిషన్, ఎక్సైజ్, టూరిజం, సాంస్కృతిక శాఖ అధికారులతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ ఎక్సైజ్, పోలీసు, సమాచార శాఖలతో కూడిన మల్టీ డైమెన్షనల్ టీమ్‌లను ఏర్పాటు చేసి డ్రగ్స్ ముప్పుపై అవగాహన కలిగించేందుకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలన్నారు. డ్రగ్స్ ముప్పును అరికట్టేందుకు సరైన యంత్రాంగాన్ని కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. రాష్ట్రంలో పురాతన కట్టడాలు, దేవస్థానాలు ఉన్న ప్రదేశాలలో టెంపుల్ టూరిజం, ఎకో టూరిజం అభివృద్ధికి అత్యున్నత అవకాశాలు కలిగి ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలో టెంపుల్ టూరిజం అభివృద్ధి చెందాలంటే ఎండోమెంట్, టూరిజం, ఆర్టీసీ శాఖలు సమన్వయంతో పనిచేయాల్సి ఉంటుందన్నారు.
రాష్ట్రంలో సహజమైన సమృద్ధి టూరిజం ప్రదేశాలు ఎన్నో ఉన్నాయనీ, సరైన మార్కెటింగ్ వ్యవస్థ లేకపోవడం వల్ల వాటిని సరిగా ఉపయోగించుకోలేక పోతున్నామని చెప్పారు. తెలంగాణ వారసత్వ సంపదను అంతర్జాతీయ స్థాయిలో తెలియజేసేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. మంత్రి జూపల్లి మాట్లాడుతూ ప్రభుత్వం మాత్రమే అన్ని టూరిజం ప్రాజెక్టులను చేపట్టదనీ, పర్యాటక మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేసేందుకు ప్రైవేటు సంస్థల సహకారం తీసుకోవాలని సూచించారు. సమావేశంలో ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ఎక్సైజ్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సునీల్ శర్మ, టూరిజం, కల్చరల్ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రియల్ ఎస్టేట్ అభివృద్ధికి ప్రాధాన్యత
### డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క



**హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త:** తెలంగాణలో రియల్ ఎస్టేట్ అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని డిప్యూటీ సీఎం మల్లుభట్టి విక్రమార్క అన్నారు. ఖజానాకు భారీ ఆదాయాన్ని తెచ్చే వెల్త్ క్రియేటర్లను ఏ మాత్రం ఇబ్బంది పెట్టమని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో సోమవారం నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్‌మెంట్ కౌన్సిల్, తెలంగాణ విభాగానికి చెందిన ప్రతినిధి బృందం కలిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ రంగం ఎదుర్కొంటున్న సమస్యలను తీర్చేందుకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. మూసీ నదీ పరివాహక ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని, అలాగే రీజినల్ రింగ్ రోడ్ వల్ల హైదరాబాద్ మరింత వృద్ధి చెంతుందన్నారు, ఫుడ్ కోర్టులు, ఎంటర్మైంట్ ఈవెంట్లు జరిగే అవకాశం ఉందని, తద్వారా రాష్ట్ర ఆర్థికవ్యవస్థకు ప్రధాన శక్తిగా మారుతుందని చెప్పారు.
కాలుష్య రహిత నగరంగా మార్చేందుకు హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో ఇండస్ట్రియల్, ఫార్మా క్లస్టర్లను ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ధరణిపై తగు సూచనలు, సలహాలు ఇవ్వాలని కోరారు. డబ్బులు కట్టి మూడేళ్లగా పెండింగ్‌లో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించేందుకు తగు నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. కాగా రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధికి పలు సూచనలును కౌన్సిల్ డిప్యూటీ సీఎంకు అంద చేసింది. భవన నిర్మాణం విషయంలో ఉన్న 10 శాతం మార్టిగేజ్‌ను ఎత్తి వేయాలని, రిజిస్ట్రేషన్ చార్జీలు తగ్గించాలని, జీవో 50ని ఎత్తి వేయాలని విజ్ఞప్తి చేసింది. టీఎస్‌బీ పాస్ కింద పెండింగ్‌లో ఉన్న వివిధ ప్రాజెక్టుల దరఖాస్తులు పరిష్కరించాలని, ఎన్విరాన్ మెంట్ కమిటీని వేయాలని కౌన్సిల్ ప్రతినిధులు కోరారు.



# సాయుధ దళాల పతాక నిధికి రూ.34.16 లక్షలు విరాళం
### గవర్నర్ తమిళిసైసౌందరరాజన్‌కు చెక్‌ను అందించిన ఎస్‌బిఐ

**హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త:** సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి ఎస్‌బిఐ 34,16,750 రూపాయలను విరాళంగా ఇచ్చింది. ఈ మేరకు దీనికి సంబంధించిన చెక్కును సోమవారం సాయుధ దళాల చైర్‌పర్సన్, రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌కు ఎస్‌బిఐ హైదరాబాద్ సర్కిల్ సీజీఎం రాజేశ్‌కుమార్ అందచేశారు. ఈ సందర్భంగా గవర్నర్ ఎస్‌బిఐ అందించిన సహకారం ఒక ఉదాత్తమైనదని వ్యాఖ్యానించారు.
ఇటువంటి పనులు మిగిలిన వారికి స్ఫూర్తినిస్తాయని చెప్పారు. సైనికులు, మాజీ సైనికులు, యుద్ధంలో మరణించిన సైనికుల కుటుంబాల సంక్షేమానికి మద్దతుగా ఎస్‌బిఐ విలువైన సహ కారం అందించడం అభినందనీయమన్నారు. సీజీఎం రాజేశ్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలతో పాటు, సమాజానికి, దేశానికి సహాయ పడే లక్ష్యంతో ఉన్నట్లు చెప్పారు. పిల్లల సంక్షేమం కోసం తామంతా సహాయ సహకారాలు అందించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. సైనికులు, వారి కుటుంబాలకు మద్దతు ఇచ్చేందుకు ఎప్పుడూ ముందుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరక్టర్ కల్నల్ రమేష్‌కుమార్, సైనిక్ వెల్ఫేర్ డిజిఎం జితేంద్రకుమార్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ మెట్రో ఫేజ్-2 విస్తరణ
### 70 కి.మీ. రూట్‌మ్యాప్ ఖరారు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 22:** హైదరాబాద్ మెట్రో ఫేజ్-2 విస్తరణకు రూట్ మ్యాప్ ఖరారైంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలతో అధికారులు రూట్ మ్యాప్‌ను సిద్ధం చేశారు. ఫేజ్2లో భాగంగా 70 కిలోమీటర్ల మేర కొత్త మెట్రో మార్గాన్ని నిర్మించేలా అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. పేజ్-2 ద్వారా నగరం నుంచి ఎయిర్‌పోర్టుకు మెట్రో కనెక్టివిటీ రానుంది. ఈమేరకు మెట్రో రెండో దశ రూట్ మ్యాప్ వివరాలను సిఎంకు అందించారు. విస్తరణలో భాగంగా జేబీఎస్ నుంచి ఎంజీబిఎస్ మీదుగా చంద్రాయణగుట్ట క్రాస్ రోడ్డు వరకు మెట్రో మార్గాన్ని పొడిగించనున్నారు. కొత్తగా మరో నాలుగు కారిడార్లలో నిర్మాణం చేపట్టనున్నారు.

**ప్రతిపాదించిన మెట్రో మార్గాలివే..**

**కారిడార్ 2:** హైదరాబాద్ మెట్రా కారిడార్2లో మహాత్మాగాంధీ బస్ స్టేషన్(ఎంజీబిఎస్) మెట్రో స్టేషన్ నుంచి ఫలక్‌నుమా వరకు -(5.5 కి.మీ), కారిడార్2: ఫలక్‌నుమా నుంచి చంద్రాయణగుట్ట క్రాస్‌రోడ్డు వరకు- (1.5 కి.మీ)య మెట్రో మార్గాన్ని నిర్మించాలని అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు.

**కారిడార్ 4:** హైదరాబాద్ మెట్రో కారిడార్ 4లో నాగోల్ నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టు (నాగోల్-ఎల్బీనగర్-చంద్రాయణగుట్ట-మైలార్‌దేవ్ పల్లి నుంచి ఏయిర్‌పోర్టు)వరకు- (29 కి.మీ) మెట్రో లైన్ విస్తరించాలని ప్రతిపాదించారు. నాగోల్ నుంచి ఎల్బీనగర్ మెట్రో స్టేషన్ మీదుగా చంద్రాయణగుట్ట క్రాస్ రోడ్డు,మైలార్‌దేవ్‌పల్లి మెట్రో నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ వరకు మెట్రో వెళ్లేలా రూట్ మ్యాప్ సిద్ధం చేశారు. ఇదే కారిడార్ 4లో మైలార్‌దేవ్‌పల్లి నుంచి ఆరంఘర్ మీదుగా ప్రతిపాదించిన హైకోర్టు వరకు - (4 కి.మీ) మెట్రో లైన్ ప్రతిపాదనలు చేశారు.

**కారిడార్ 5:** రాయదుర్గం నుంచి అమెరికన్ కాన్సులేట్ (రాయదుర్గం నుంచి నానక్‌రామ్‌గూడ-విప్రో జంక్షన్ మీదుగా ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్) వరకు-(8 కి.మీ) విస్తరించాలని ప్రతిపాదించారు.

కారిడార్6: హైదరాబాద్ మెట్రా కారిడార్ 6లో మియాపూర్ నుంచి పటాన్‌చెరు (మియాపూర్-పటాన్‌చెరు-బిహెచ్‌ఈఎల్ నుంచి పటాన్‌చెరు) వరకు -(14 కి.మీ) విస్తరించాలని అధికారులు ప్రతిపాదన చేశారు.

**కారిడార్ 7:** కారిడార్ 6లో ఎల్బీనగర్ నుంచి వనస్థలిపురం మీదుగా హయాత్‌నగర్ (ఎల్బీ నగర్- వనస్థలిపురం-హయాత్‌నగర్) వరకు-(8కి.మీ) మెట్రో వెళ్లేలా ప్రతిపాదనలు చేశారు.

## రాహుల్‌గాంధీపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం
### ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 22:** భారత్ న్యాయ్ యాత్రలో భాగంగా అస్సాంలో పర్యటిస్తున్న రాహుల్‌గాంధీపై స్థానిక బిజెపి స్పాన్సర్డ్ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. రాహుల్ యాత్రకు అడుగడుగునా అడ్డంకులు సృష్టించడం,గుడి సందర్శనకు అనుమతి ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఇలాంటి ధోరణి మంచిది కాదని, రాహుల్ భద్రత విషయంలో సైతం ఇక్కడ రాష్ట్ర ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తోందన్నారు. ఇలాంటి చర్యలతో ఆయన మానసిక స్థయిర్యాన్ని దెబ్బతీయాలన్న కుట్రలు ఫలించవన్నారు. మరింత మనోధైర్యంతో రాహుల్ ముందుకు సాగుతారన్నారు. లక్షలాది మంది కాంగ్రెస్ కార్యకర్తలు ఆయనకు అండగా ఉన్నారని తెలిపారు. ఈ దేశ ప్రజలు మద్దతు ఆయనకు ఉందని,తెలంగాణ సమాజం కూడా రాహుల్ గాంధీకి అండగా ఉందన్నారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా ప్రజలకు అండగా,పేదలకు న్యాయం జరగాలన్న లక్ష్యంతో రాహుల్‌గాంధీ తలపెట్టిన యాత్ర దిగ్విజయంగా ముందుకు సాగుతుందన్నారు.



## మాజీ ఎంపి కెవిపితో మల్లు రవి భేటీ

**హైదరాబాద్, జనవరి 22, ప్రభావార్త:** తెలంగాణ ప్రభుత్వం తరుపున ఢిల్లీ అధికార ప్రతినిధిగా నియమించబడిన మల్లు రవి సోమవారం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మాజీ ఎంపి కెవిపి రామచందర్‌రావు ఇంటికి వెళ్లి కలిశారు. కెవిపి ఈ సందర్భంగా రవిని సాదరంగా ఆహ్వానించారు. పుష్పగుచ్ఛం ఇచ్చి సత్కరించారు. మరోవైపు బిజెపితో సఖ్యతగా వ్యవహరించే ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ కూడా మల్లు రవిని కలిసి అభినందించారు. మల్లురవి ఇంటికి కృష్ణ వెళ్లి శాలువ కప్పి ఆయనను అభినందించారు.

## ముఖ్యమంత్రి రేవంత్, కర్ణాటక డిప్యూటీ సిఎం డికె భేటీ

**హైదరాబాద్, జనవరి 22, ప్రభావార్త:** విదేశి పర్యటన ముగించుకొని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం ఉదయం హైదరాబాద్‌కు చేరుకున్నారు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో ప్రభుత్వ ప్రోటోకాల్ సలహాదారు హర్కర వేణుగోపాల్ సిఎం రేవంత్‌కు స్వాగతం పలికారు. వేణుగోపాల్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు చేరుకొని ఆహ్వానం పలికారు. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సులో ముఖ్యమంత్రి పాల్గొని దాదాపు రూ.40వేల కోట్ల పెట్టుబడి ఒప్పొందాలు చేసుకున్నారు. గత ఏడాది సదస్సులో కేవలం 19,900 కోట్ల రూపాయల మాత్రమే ఒప్పందం జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితోపాటు మంత్రి శ్రీధర్‌బాబు కూడ విదేశి పర్యటకు వెళ్ళారు. బ్రిటన్, దుబాయి దేశాలలో రేవంత్, మంత్రి శ్రీధర్‌బాబు సందర్శించారు. వారు సోమవారం ఉదయం హైదరాబాద్‌కు చేరుకున్నారు. కర్ణాటక డిప్యూటీ ముఖ్యమంత్రి డికె శివకుమార్ హైదరాబాద్‌కు సోమవారం ఉదయం 11గంటలకు చేరుకున్నారు. ఆయనకు కూడా శంషాబాద్ ఏయిర్‌పోర్టులో ప్రోటోకాల్ సలహాదారుడు హార్కర వేణుగోపాల్, టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేశ్‌కుమార్‌గౌడ్ స్వాగతం పలికారు. ఆయన అభిమానులు పెద్దఎత్తున విమానాశ్రయంకు వచ్చి పుష్పగుచ్చాలు అందించారు. ఇదిలా ఉండగా, హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్, కర్ణాటక డిప్యూటీ సిఎం శివకుమార్ ఒక కార్యక్రమం సందర్భంగా సమావేశమాయ్యరు.

**దీపాదాస్ మున్షీని ఆహ్వానించిన హర్కర వేణుగోపాల్**

ప్రభుత్వ ప్రోటోకాల్ సలహాదారుడిగా నియమించబడిన హర్కరవేణుగోపాల్ రెండవ రోజునే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జిదీపాదాస్ మున్షీని శంషాబాద్ విమానశ్రయంలో ఆహ్వానించేపనిలో బిజీబిజిగా గడిపారు. తొలి రోజునే ముగ్గురు ప్రముఖులను ఆయన ఆహ్వానించే పనిలో పడ్డారు.ఏఐసిసి కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ 12గంటలకు హర్కర వేణుగోపాల్ ఆహ్వానించారు.

### మానసిక అనారోగ్యంతో తప్పిపోయిన..
## హారితను స్వరాష్ట్రం చేర్చిన న్యాయసేవల సంస్థ

**హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త :** మానసిన అనారోగ్యంతో తప్పిపోయి చత్తీస్‌గఢ్‌లో తిరుగుతున్న మహిళను రాష్ట్ర న్యాయసేవల సంస్థ స్వరాష్ట్రం చేర్చింది. వివరాలు ఇలా ఉన్నాయి. తెలంగాణకు చెందిన హరిత అలియాస్ హరితారాజా అనే మహిళ తప్పిపోయి చత్తీస్‌గఢ్ సరిహద్దులోని గరియాబాద్ తిరుగుతుండగా స్థానికులు గమనించి సః వన్ స్టాప్ సెంటర్‌కు సమాచారం ఇవ్వగా సంస్థ సభ్యులు బిలాస్‌పూర్‌లోని ఇన్సిటిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ సెంటర్‌లో చేర్పించారు. హరితకు బాషా సమస్య ఉండడంతో ఆస్పత్రి సూపరింటెండెంట్ చత్తీస్‌గఢ్ న్యాయసేవల సంస్థ సభ్య కార్యదర్శికి లేఖ రాశారు. ఆయన తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ సభ్య కార్యదర్శి గోవర్ధనరెడ్డికి లేఖ రాశారు. ఈ విషయం గోవర్ధనరెడ్డి తెలంగాణ న్యాయసేవల సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మన్, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి శ్యాంకోషి దృష్టికి తీసుకుపోయారు. శ్యాంకోషీ వెంటనే స్పందించి హరితను హైదరాబాద్ తీసుకువచ్చేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. జస్టిస్ శ్యాంకోషీ ఆదేశాల మేరకు చత్తీస్‌గఢ్ వెళ్లేందుకు ఏర్పాట్లు చేశారు. రాష్ట్ర న్యాయసేవల సంస్థలో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న కె అనిల్‌కుమార్‌తో పాటు మహిళా కానిస్టేబుల్స్ ఎస్ స్వాతి, ఎ వెన్నెలదేవిలను బిలాస్‌పూర్ పంపించారు. వాళ్లు బిలాస్‌పూర్ వెళ్లి హరితను హైదరాబాదుకు తీసుకువచ్చారు. హరితను ఎర్రగడ్డలోని మానసిక వికలాంగుల ఆస్పత్రిలో చేర్పించారు. హరిత సంబందీకులు, బంధువులు ఎవరైనా గుర్తిస్తే ఫోన్ నంబర్ 040- 23446723 నంబర్‌ను లేదా తెలంగాణ న్యాయసేవల సంస్థ కార్యదర్శిని సంప్రదించాలని గోవర్ధనరెడ్డి కోరారు.

## నిప్పులో సైతం తలెత్తుకుని బలంగా నడవాలి
### ఐఎఎస్ స్మితాసబర్వాల్ ట్వీట్

**హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త :** సంచలన ట్వీట్‌లు చేయడం సీనియర్ ఐఎఎస్ అధికారి స్మితా సబర్వాల్‌కు అలవాటు. భావోద్వేగంతో కూడిన అంశమైనా...విమర్శనైనా.., ఏ అంశంపై నైనా ధైర్యంగా ఎక్స్‌వేదికగా స్పందిస్తారనే పేరుంది. సోమవారం అలాంటి ట్వీట్‌నే తన అకౌంట్‌లో పోస్ట్ చేసి మరోమారు సంచలనం సృష్టించారు... ఎలాంటి సమస్యలు ఎదురైనా.. నిప్పులో సైతం తలెత్తుకుని బలంగా నడవాలి...అని ట్విట్ చేయడం చర్చనీయాంశమైంది. అగ్నిలో తలెత్తుకుని నడవాలన్న ఆమె పిలుపు ఇవ్వడంపై సోషల్ మీడియాలో రకరకాలుగా స్పందిస్తున్నారు. బిఆర్ ఎస్ సర్కార్ హయాంలో ఆమె ఒక వెలుగు వెలిగారు. సిఎం ప్రత్యేక కార్యదర్శిగా నీటి పారుదల శాఖ, మిషన్ భగీరథ ప్రత్యేకాధికారిగా పర్యవేక్షించేవారు. ప్రభుత్వం మారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోని వచ్చిన తర్వాత ఆమెకు సిఎంఓ నుంచి స్థానచలనం కలిగింది.

## కెసిఆర్ అసెంబ్లీకి వస్తే ఇంకెలా ఉంటుందో ఊహించుకోండి
### నల్లగొండ లోక్‌సభ నియోజకవర్గ సన్నాహక సమావేశంలో మాజీ మంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 22:** పార్టీకి,ప్రభుత్వానికి మధ్య సమన్వయం లేకపోవడం వల్లే అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయామని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. సోమవారం నల్లగొండ లోక్‌సభ నియోజకవర్గ సన్నాహక సమావేశంలో కెటిఆర్ మాట్లాడుతూ... ఫిబ్రవరి మొదటి వారం నుంచి అసెంబ్లీ నియోజకవర్గాలు సమీక్షలు మొదలవుతాయన్నారు. సోషల్ మీడియాలో జరిగిన అసత్య ప్రచారాన్ని గట్టిగా తిప్పి కొట్టలేకపోయారన్నారు. కాంగ్రెస్ అభూత కల్పనలు, అబద్దాలతో ప్రజలను తప్పుదోవ పట్టించిందని విమర్శించారు. తాము ఇంకా మాట్లాడటం మొదలు పెట్టనే లేదని, కాంగ్రెస్ వాళ్లు ఉలిక్కి పడుతున్నారన్నారు. కెసిఆర్ అసెంబ్లీకి వస్తే ఇంకెలా ఉంటుందో ఊహించుకోవాలన్నారు. హామీలకు కాంగ్రెస్ పంగనామాలు పెట్టే ప్రయత్నం చేస్తోందని,అయినా వదిలి పెట్టేది లేదని స్పష్టం చేశారు. ఎన్నికల్లో గెలిచేందుకు రేవంత్‌రెడ్డి అడ్డమైన మాటలు చెప్పారని మండిపడ్డారు. కార్యకర్తలు, ఉదాసీన వైఖరిని, మీమాంసను వీడాలన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ నేతలు ఏం మాట్లాడారు. ఇప్పుడేం చేస్తున్నారో ప్రజలకు విడమరిచి చెప్పాలని సూచించారు.

## బాలరాముని ప్రతిష్ఠ కార్యక్రమాన్ని తిలకించిన హైకోర్టు న్యాయవాదులు

**హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త :** అయోధ్యలో సోమవారం జరిగిన బాలరాముని ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని హైకోర్టు బార్ అసోసియేషన్ హాలులో న్యాయవాదులు ప్రత్యక్ష ప్రసారం ద్వారా తిలకించారు. కుల, మతాలకు అతీతంగా న్యాయవాదులు ఈ కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో చూసి ఆనందించారు. శ్రీరామ చంద్రుడి చిత్రపటాన్ని ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. తదనంతరం అసోసియేషన్ హాలుతో పాటు గేట్ నంబర్ 6 వద్ద మహాప్రసాదాన్ని పంచి పెట్టారు.



అత్తాపూర్‌లో శ్రీరామ్‌జీ సవారీరథ శోభాయాత్ర

## అత్తాపూర్‌లో వైభవంగా శ్రీరామ్‌జీ శోభాయాత్ర

**హైదరాబాద్ (మైలార్‌దేవ్‌పల్లి), జనవరి 22, ప్రభాతవార్త :** అయోధ్యలో శ్రీరామ మందిరం ప్రాణప్రతిష్ఠ సందర్భంగా అత్తాపూర్ పరల్స్ కంట్రీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారంరాత్రి శ్రీరామ్‌జీ సవారీరథ శోభాయాత్ర అత్యంత వైభవంగా జరిగింది. భక్తుల శ్రీరామనామ స్మరణంతో మార్మోగింది. జై శ్రీరామ్ అంటూ భక్తులు పెద్దఎత్తున నినాదాలు చేశారు. రథయాత్రలో శ్రీరాముడు, సీత, లక్ష్మణుడు, హనుమంతుల వేషధారణాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా అత్తాపూర్ పరల్స్ కంట్రీ వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధి వినయ్ నరేడీ మాట్లాడుతూ దేశ సంస్కృతి, సంప్రదాయాలు చాలా గొప్పవని తెలిపారు. కాలనీకి చెందిన వందలాది మంది భక్తులు యాత్రలో పాల్గొని జైశ్రీరామ్ అంటే నినాదాలు చేశారు. భజన గీతాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. భక్తులకు అన్న ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అత్తాపూర్ పరల్స్ కంట్రీ వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు వినయ్ నరేడీ, రితేష్‌లోయతోపాటు పలువురు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవాల్లో తెలంగాణ శకటం
### ● మూడు సంవత్సరాల అనంతరం ప్రదర్శన

**హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త :** దాదాపు మూడు సంవత్సరాల తరువాత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో న్యూఢిల్లీలో జరిగే భారత గణతంత్ర దినోత్సవ వేడుకల్లో తెలంగాణ శకటం ప్రదర్శనకు చోటు దక్కింది. 2015, 2020 సంవత్సరాల అనంతరం ఈ సంవత్సరమే తెలంగాణ శకటానికి అవకాశం దక్కింది. ఈ సంవత్సరంతో పాటు వచ్చే మరో రెండేళ్ల పాలు కూడా తెలంగాణలో శకటం ప్రదర్శనకు అనుమతి లభించింది. స్వీయ పాలన, ప్రజాస్వామ్య ఉద్యమ పరిరక్షణ ఉద్యమ స్ఫూర్తిని మరోసారి ప్రపంచానికి తెలియజేసే విధంగా రిపబ్లిక్ దినోత్సవ వేడుకల్లో ప్రదర్శనకు రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాతో శకటాన్ని రూపొందించడం జరిగింది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తోడ్పాటుతో ఈ శకటం అతి స్వల్ప సమయంలో ఏర్పాటుకు మార్గం సులభమైంది. సమకాలీన కాలంలో ప్రజా సమస్యల పరిష్కారానికి గ్రామ సభలు, గ్రామ పంచాయతీల ఏర్పాటుకు దారితీసింది. గిరిజనులకు అధికారాలను అందించింది. జల్ జంగల్ జమీన్ నినాదం ద్వారా అట్టడుగు వర్గాల భూములకు రక్షణ కల్పించడం జరిగింది. ఈ స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తి అట్టడుగు వర్గాల్లో ప్రజాస్వామ్య విలువలను కొనసాగించేలా తెలంగాణ ప్రభుత్వ నిబద్ధతకు ఈ శకటం స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది.



# మహేశ్, బల్మూరి ఎన్నిక ఏకగ్రీవం
### వారికి ధృవీకరణ పత్రాలు అందజేసిన రిటర్నింగ్ అధికారి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 22:** ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీలుగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు మహేశ్‌కుమార్‌గౌడ్, బల్మూరి వెంకట్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నామినేషన్ ఉపసంహారణ గడువు ముగిసినందున రెండు స్థానాలకు ఇద్దరు మాత్రమే నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. బరిలో ఎవరూ లేకపోవడంతో మహేష్‌కుమార్‌గౌడ్, బల్మూరి వెంకట్ ఎమ్మెల్సీలుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు శాసనసభ రిటర్నింగ్ అధికారి ఉపేందర్‌రెడ్డి ప్రకటించారు. ఐటీ, పరిశ్రమలు, అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, పార్టీ నాయకులతో కలిసి అసెంబ్లీకి వెళ్లిన మహేశ్‌కుమార్‌గౌడ్, బల్మూరి వెంకట్ రిటర్నింగ్ అధికారి నుంచి ధృవీకరణ పత్రాలను అందుకున్నారు. ఏకగ్రీవంగా ఎన్నికైన ఇద్దరికి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి శ్రీధర్‌బాబు పార్టీ కోసం కష్టపడిన ప్రతికార్యకర్తకు కాంగ్రెస్‌లో గుర్తింపు ఉంటుందన్నారు. మహేశ్‌కుమార్‌గౌడ్ ఎలాంటి పదవి ఆశించకుండా పార్టీ గెలుపు కోసం పనిచేశారని ,బల్మూరి వెంకట్ చేసిన ఉద్యమాలను పార్టీ గుర్తించిందని మంత్రి పేర్కొన్నారు. వీరిద్దరు ఏకగ్రీవంగా ఎన్నిక అవ్వడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. పని చేసిన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీలో గౌరవం ఉంటుందని వెల్లడించారు. ఇరువురు ఈనెల 18న కాంగ్రెస్ పార్టీ తరఫున నామినేషన్ దాఖలు చేశారు. నోటిఫికేషన్ విడుదల అవ్వక ముందు నుంచి ఈ రెండు ఎమ్మెల్సీ స్థానాలు కాంగ్రెస్‌కే దక్కుతాయని పార్టీ నాయకులు భావించారు. కాంగ్రెస్‌లో పనిచేస్తే పదవులు వస్తాయని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నా వంతు ప్రయత్నం చేస్తానని తెలిపారు. నాకు ఎమ్మెల్సీ అయ్యేందుకు సహకారం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. చిన్న వయసులో ఎమ్మెల్సీ అవకాశం ఇచ్చిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు అని బల్మూరి ప్రకటించారు. విద్యార్థి,నిరుద్యోగులకు ప్రభుత్వానికి మధ్య సంధానకర్తగా ఉంటానన్నారు.

## అయోధ్యకు తరలివచ్చిన వివిధ రంగాల ప్రముఖులు

**అయోధ్య, జనవరి 22:** అయోధ్యలో శ్రీరాముడి ప్రాణప్రతిష్ట కార్యక్రమం వైభవంగా కొనసాగింది. జై శ్రీరామ్ నినాదాలతో అక్కడి వీధులన్నీ మార్మోగాయి. పలువురు సినీ, రాజకీయ, క్రీడా ప్రముఖులు, పారిశ్రామిక వేత్తలు రామ మందిరం వద్దకు చేరుకుని ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. టిడిపి అధినేత చంద్రబాబు, ప్రముఖ సినీ, క్రీడా ప్రముఖులు రజనీకాంత్, చిరంజీవి, ఆయన సతీమణి సురేఖ, కుమారుడు రామ్‌చరణ్ ఉన్నారు. ఇంకా అమితాబ్‌బచ్చన్, అభిషేక్ బచ్చన్, సచిన్‌టెండూల్కర్, అనిల్ కుంబ్లే, జాకీష్రాఫ్, రామ్‌దేవ్ బాబా తదితరులు వచ్చారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ అధినేత ముఖేశ్ అంబానీ దంపతులు హాజరయ్యారు. ముఖేష్ అంబానీ కూతురు ఇషా అంబానీ, ఆమె భర్త ఆనంద్‌తో కలిసి అయోధ్యకు చేరుకున్నారు. బిర్లా గ్రూప్‌కు చెందిన కుమార్ మంగళం బిర్లాతో పాటు అనన్య బిర్లా సైతం వేడుకకు హాజరయ్యారు. అనిల్‌అగర్వాల్, రేమండ్ గ్రూప్‌కు చెందిన అనిల్ సింఘానియా,సునీల్ భారతీ మిట్టల్ రామ మందిర ప్రాణ ప్రతిష్టలో పాల్గొన్నారు.





సోమవారం అయోధ్యలో శ్రీబాలరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొన్న ప్రముఖ సెలబ్రిటీలు

# అనాథ పిల్లల కోసం 'గుంటూరు కారం' స్పెషల్ స్క్రీనింగ్

సూపర్‌స్టార్ మహేష్‌బాబు కుమార్తె సితార అందరి మనసులు గెలుచుకునే గొప్ప పనిచేసింది.. చీర్స్ ఫౌండేషన్‌లోని అనాథ పిల్లల కోసం , సంక్రాంతి కానుకగా విడుదలైన తన తండ్రి తాజా చిత్రం గుంటూరుకారం.. ప్రత్యేక ప్రదర్శనను నిర్వహించింది.. మహేష్‌బాబు ఫౌండేషన్ సహకారంతో ఎంబి సినిమాస్‌లో ఈ కార్యక్రమం జరిగింది.. చీర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పసి హృదయాలకు సినిమాటిక్ ట్రీట్ అందిస్తూ ఎంఎబి సినిమాస్‌లో అద్భుత సాయంత్రం ఆవిష్కృత




మైంది. పిల్లలతోపాటు వారి సంరక్షకులు కూడ మహేష్ బాబు నటించిన ఈచిత్రం ప్రత్యేక ప్రదర్శనకు హాజరయ్యారు. సితార ఘట్టమనేని తన సహజసిద్ధమైన ఆకర్షణతో పిల్లలందరూ ప్రత్యేకంగా భావించేలా , సినిమా వేడులో భాగమయ్యేలా అద్భుతంగా హోస్ట్‌చేసింది..

# 'నటరత్నాలు' ట్రైలర్ రిలీజ్

ఇనయన సుల్తానా,సుదర్శన్‌రెడ్డి, రంగస్థలం మహేష్, తాగుబోతు రమేష్ కీలకపాత్రల్లో నటించిన చిత్రం నటరత్నాలు. ప్రముఖ డైరెక్టర్లు కూడ ఈసినిమాలో యాక్టర్లుగా యాక్ట్ చేశారు. చందనా ప్రొడక్షన్స్ సమర్పణలో ఎవరెస్ట్‌ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మించిన నటరత్నాలు. క్రైం, కామెడీ థ్రిల్లింగ్ నేపథ్యంలో దర్శకుడు శివనాగు తెరకెక్కించిన చిత్రమిది.. ఈసినిమాకు సంబంధించిన ట్రైలర్ లాంచ్



ఈవెంట్ చాలా ఘనంగా జరిగింది.. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ ప్రెసిడెంట్ దామోదర్ ప్రసాద్, తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్ కౌన్సిల్ సెక్రటరీ టి.ప్రసన్న కుమార్, దర్శకుడు కెఎస్‌రవికుమార్ చౌదరి, దర్శకుడు సముద్ర, డిఎన్‌రావు, రామ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో నిర్మాత చంటి యలమాటి, దర్శకుడు కెఎస్ రవికుమార్ తదితరులు మాట్లాడారు.

# 'బూట్ కట్ బాలరాజు' ఆకట్టుకుంటుంది


బిగ్‌బాస్ ఫేం సోహెల్ టైటిల్ రోల్‌లో నటించిన చిత్రంబూట్ కట్ బాలరాజు.. శ్రీ కోనేటి దర్శకత్వంలో గ్లోబల్ ఫిలిమ్స్ , కథ వేరుంటాది బ్యానర్లపై ఎండి పాషా నిర్మిస్తున్నారు.. బూట్ కట్ బాలరాజు మేఘ లేఖ, సునీల్, సిరిహన్మంత్, ఇంద్రజ, ఇతర పాత్రల్లో నటిస్తున్నారు.. ఇప్పటికే విడుదలైన ఈ చిత్రం పాటలు, టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. బూట్‌కట్ బాలరాజు



ఫిబ్రవరి 2న విడుదలకానుంది.. ఈనేపథ్యంలో మేకర్స్ ట్రైలర్‌ను విడుదల చేశారు. హీరో సోహైల్ మాట్లాడుతూ, విజయ్‌గారు లాంటివారు వచ్చి సపోర్ట్ చేయం చాలా ఆనందంగా ఉందన్నారు.. హీరో వెంకటేష్‌గారికి ఈసినిమా గురించి మెసేజ్ చేశానని, ఆల్‌ది బెస్ట్ చెబుతూ మెసేజ్‌పెట్టారన్నారు. అంత పెద్ద హీరో నాకు రిప్లై ఇవ్వటం చాలా నమ్మకాన్ని ధైర్యానిన ఇచ్చిందన్నారు.. అందరి సపోర్ట్ కావాలన్నారు. కార్యక్రమంలో హీరో శివాజీ, హీరో శివబాలాజీ, హీరో బాలాదిత్య, నిర్మాత బెక్కం వేణుగోపాల్, దర్శకుడు శ్రీకోనేటి, సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియో తదితరులుమాట్లాడారు.

# సంచలనం సృష్టిస్తున్న 'ఏఆర్ఎం' ఫస్ట్‌లుక్

వరుస హిట్‌లతో దూసుకుపోతున్న టోవినో థామస్ తన తాజా పాన్ ఇండియా ఫాంటసీ చిత్రం ఎఆర్‌ఎంతో అలరించబోతున్నారు.. నూతన దర్శకుడ జీతిన్ లాల్ దర్శకత్వం వహిసునతన్న



ఈచిత్రాన్ని మ్యాజిక్ ఫ్రేమ్స్ యుజిఎం మోషన్ పిక్చర్స్ బ్యానర్లపై టిస్టిన్ స్టీఫెన్, డాక్టర్ జకారియా థామస్ నిర్మిస్తునాననరు. పూర్తిగా 3డీలో రూపొందిన ఏఆర్ఎం మలయాళ సినిమా చరిత్రలో అత్యంత భారీ బడ్జెట్ చిత్రాల్లోఒకటి... టోవినో థామస్ పుట్టినరోజు సందర్భంగా విడుదలైన ఈ సినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్‌కు మంచి స్పందన వస్తోంది... మూడు యుగాల కథ, ఎఆర్ఎం టోవినో థీమస్‌ను 3 విభిన్న పాత్రలు, మణియన్, అజయన్, కుంజికేలుగా ప్రజెంట్ చేస్తోంది. ఈచిత్రంలో కృతిశెట్టి, ఐశ్వర్య రాజేష్,. సురభి లక్ష్మి, వంటి భారీ తారాగణం ఉంది. థీమస్ సంగీతం అందించారు.








# డిఫరెంట్ మిస్టీరియస్ సస్పెన్స్ థ్రిల్లర్ 'ఇంటి నెం.13' రిలీజ్ డేట్

హారర్ చిత్రాల్లో ఒకొత్త ట్రెండ్‌ను క్రియేట్ చేసిన చిత్రంకాలింగ్ బెల్.. ఈచిత్రం విజయం సాధించి దర్శకుడు పన్నా రాయల్‌కు మంచి పేరు తెచ్చింది. అదే స్ఫూర్తితో చేసిన రెండో సినిమా రాక్షసి.. కూడ మంచి విజయాన్ని అందుకుంది.. ఇపుడు మూడో సినిమాగా పన్నా రాయల్ రూపొందించిన మరో హారర్ అండ్ మిస్టీరియస్ సస్పెన్స్‌థ్రిల్లర్ ఇంటి నెం13.. ప్రేక్షకుల ముందుకు



రాబోతోంది.. రీగల్ ఫిలిం ప్రొడక్షన్స్ పతాకంపై డాక్టర్ బర్కతుల్లా సమర్పణల హేసన్ పాషా ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. టెక్నికల్‌గా హై స్టాండర్డ్స్‌లో ఉండే ఈ సినిమాను హాలీవుడ్ టెక్నీషియన్లతో రూపొందించటం విశేషం.. ఈసినిమాఫస్ట్‌లుక్, టీజర్, ట్రైలర్ విడుదలై ఆడియెన్స్‌లో సినిమాపై క్యూరియాసిటీని పెంచింది.. ఈ మధ్యకాంలో చక్కటి హారర్ చిత్రాలు రాలేదు.. దాన్నిభర్తీచేస్తూ ఇపుడు ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. కార్యక్రమంలో దర్శకుడు పన్నారాయల్ మాట్లాడుతూ, ప్రేక్షకులకుడిఫరెంట్ ఎక్స్‌పీరియన్ ఇచ్చేలా ఉంటుందన్నారు. నిర్మాత ఖర్చుకు వెనుకాడకుండా నిర్మించారని అన్నారు. నిర్మాత హేసన్ పాషా మాట్లాడుతూ టీం అంతా కష్టపడి పనిచేశారని పేర్కొంటూ ఈచిత్రం మంచి గుర్తింపుతెచ్చుకుంటుందనే నమ్మకంతో ఉన్నామన్నారు.

# 'కెప్టెన్ మిల్లర్' అందరినీ అలరిస్తుంది...

తమిళనాట భారీ విజయాన్ని సొంతంచేసుకున్న ధనుష్ కెప్టెన్ మిల్లర్.. జనవరి 26న తెలుగులో విడుదల కానుంది.. సత్య జ్యోతి ఫిలింస్ నిర్మించిన ఈచిత్రాన్ని ఏషియన్ సినిమాస్ , సురేష్ ప్రొడక్షన్స్ తెలుగులో గ్రాండ్‌గా విడుదల చేస్తున్నాయి.. ఈనేపథ్యంలోదర్శకుడు అరుణ్ మాథేశ్వరన్ కెప్టెన్ మిల్లర్ విశేషాలను తెలిపారు.ఆయన మాటల్లోనే.. కెప్టెన్ మిల్లర్ గురించిన ఆలోచన 10 ఏళ్ల క్రితం వచ్చింది.. బ్రిటీష్ ఆర్మీలో భారతీయ సైనికుడిపై సినిమా తీయాలనేది నా ఆలోచన. స్క్రిప్ట్‌పై పనిచేయటం ప్రారంభించాను.. ఇలా కెప్టెన్ మిల్లర్ ప్రారంభమైంది.. స్క్రిప్టును పూర్తి చేసిన తర్వాత, కెప్టెన్‌మిల్లర్ పాత్రకు న్యాయం చేయటానికి ధనుష్ సరిగ్గా సరిపోతారని భావించాను. ఆయన్ని సంప్రదించాము.. ధనుష్‌గారికి చాలా నచ్చింది.. కెప్టెన్ మిల్లర్‌గా అద్భుతమైన నటన కనబరిచారు.. ధనుష్ అద్భుతమైన నటుడు, సూపర్‌స్టార్.. అతను ఎలాంటి పాత్రనైనా చేయగలడు.. అతనితో పనిచేయటం అద్భుతమైన అనుభవం.. ఈ జర్నీలోఆయన నుంచి చాలా నేర్చుకున్నాను. అతని నుంచి నేర్చుకోవాల్సినవి చాలా ఉన్నాయి. ఇది చాలా ఎమోషనల్ కథచిత్రంలో 40శాతం మాత్రమే యాక్షన్ ఉంది.. మిగిలినది పాత్రయొక్క ప్రయాణం గురించి ప్యూర్ డ్రామా.. ప్రేక్షకులు పాత్రలకు, కథకుచాలా బాగా రిలేజ్ అవుతారు.. ఈచిత్రం ఒక సమిష్టి తారాగణాన్ని కలిగి ఉంది.. ప్రతియాక్టర్ మిల్లర్ కథలో సంక్లిష్టంగా అల్లిన అద్భుతమైన నటనను ప్రదర్శిస్తారు. ప్రేక్షకులు అద్భుతమైన పెర్ఫామెన్స్‌లను చూడబోతున్నారు. ప్రతి ఒక్కరూ తమ పాత్రల్లో ఒదిగిపోయారు.. మేం మొదట్లో ఒకరిద్దరు తమిళ నటులను అనుకున్నాం. కానీ కుదరలేదు.. తర్వాత శివ రాజ్‌కుమార్‌ను సంప్రదించం.. చిత్రంలో ఆయన



నటన ఓం.. ముఖ్యంగా ఉపేంద్ర కొలాబరేషన్‌లో చేసిన ఐకానిక్ స్టయిల్‌ను గుర్తు చేస్తుంది... ఆయన లుక్ పాత్రకు సరిగ్గా సరిపోతుంది.. సినిమాలో శివన్న స్క్రీన్ ప్రజెన్స్ అద్భుతంగా ఉంటుంది.. తన పాత్ర నేపథ్యం ప్రేక్షకులకు ఒక థ్రిల్లింగ్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది. శివన్న, ధనుష్ మధ్య వచ్చే సన్నివేశాలు ప్రేక్షకులను కట్టిపడేస్తాయి.. సందీప్ కిషన్ నాకు మంచి స్నేహితుడు.. ఆయన నాకు 12 ఏళ్లుగా తెలుసు. అతనితో 2012లో సినిమా చేయాలనుకున్నాను కానీ.. అది కార్యరూపం దాల్చలేదు.. నేను సందీప్‌తో టచ్‌లో ఉంటాను.. ఈ పాత్రకు తను సరిగ్గా సరిపోతాడని అనుకు న్నాను.. అతన్నిఅడిగినపుడు వెంటనే ఓకే చెపఅ్పుడు.. సందీప్ అద్భుతమైన నటుడు.. ప్రియాకం అరుల్ మోహన్ చాలా ప్రొఫెషనల్ నటి.. మొదట్లో రెండు రోజులు ఇలాంటి పాత్రలో చేయటం తనకి కష్టమైనా తర్వాత అలవాటు పడింది.. నా చిత్రంలో మహిళా పాత్రలు తమ పాత్రలతో ప్రేక్షకులను ఆశ్చర్యపరచాలని, ఎల్లప్పుడూ కోరుకుంటున్నాను.. ప్రియాంక ఇంతకు ముందు ఇలాంటి పాత్రలు చేయలేదు. వెల్మతి పాత్రకు ఆమె పర్ఫెక్ట్ . ఈసినిమా మాకు బిగ్ ఛాలెంజ్... ఎందుకంటే మేం స్టూడియోలో ఒక్క సన్నివేశాన్ని కూడ చిత్రీకరించలేదు.. అంతా లైవ్ లొకేషన్స్‌లోషూట్ చేశాం.. కాబట్టి..30, 40 వాతావరణాన్ని రిక్రియేట్ చేయటం చాలా పెద్దసవాలు.. మా ఆర్ట్ డైరెక్టర్ రామలింగం దాన్ని అద్భుతంగా తీర్చిదిద్దారు.. కెప్టెన్ మిల్లర్ స్వేచ్ఛ, ఆత్మగౌరవం గురించి కథ. సినిమా ఇతివృత్తం చాలా యూనివర్సల్‌గా ఉంటుంది... ఇది ప్రతిఒక్కరికీ ముఖ్యంగా తెలుగు ప్రేక్షకులకు నచ్చుతుంది.

# అభినవ్ గోమఠం హీరోగా ..


ఈనగరానికి ఏమైంది.. మీకు మాత్రమే చెబుతా... సేవ్ టైగర్‌చిత్రాల్లోకమెడియన్‌గా పాపులారిటీ సంపాదించుకుని, తనకంటూ ఓమార్క్‌ను క్రియేట్ చేసుకున్న నటుడు అభినవ్ గోమఠం... తాజాగా 'మస్తు షేడ్స్ ఉన్నాయ్ రా' టైటిల్‌తో అభినవ్ హీరోగా ఓ చిత్రం రూపొందుతోంది. వైశాలి రాజ్ హీరోయిన్.. కాసుల క్రియేటివ్ వర్క్స్ పతాకంపై తిరుపతిరావు ఇండ్ల దర్శకత్వంలో భవాని కాసుల, ఆరెమ్‌రెడ్డి, ప్రశాంత్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. పొలిమేర2 చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేసి, మంచి అభిరుచి గల నిర్మాతగా పేరొందిన నిర్మాత, పంపిణీదారుడు వంశీ నందిపాటి



ఈచిత్రాన్ని విడుదల చేస్తున్నారు. అయోధ్యలో శ్రీరాముని విగ్రహ ప్రాణప్రతిష్ఠ రోజే మా సినిమా లోగోను ఆవిష్కరించటం చాలా ఆనందంగా ఉందన్నారు. అన్ని భావోద్వేగాల మేళవింపుతో లవ్, కామెడీ, ఎంటర్‌టైనర్‌గా ఈచిత్రాన్ని తెరకెక్కిస్తున్నామని తెలిపారు. కొత్తదనంతో కూడిన ఈచిత్రం తప్పకుండా అలరిస్తుందనే నమ్మకం ఉందన్నారు.. ఫిబ్రవరి ద్వితీయార్థంలో చిత్రాన్ని విడుదల చేస్తున్నామని తెలిపారు.

# బాలరాముని ఆశీస్సులతో 'అరి' ఫస్ట్‌లుక్

ఆర్వీ రెడ్డి సమర్పణలో ఆర్వీ సినిమాస్ పతాకంపై శ్రీనివాస్ రామిరెడ్డి, తిమ్మప్ప నాయుడు పురిమెట్ల , శేషు మారంరెడ్డి నిర్మిస్తున్న ఈసినిమా అరి... వినోద్ వర్మ, సూర్య పురిమెట్ల, అనసూయ భరద్వాజ్ , సాయి కుమార్, శ్రీకాంత్ అయ్యంగార్ కీలక పాత్రల్లోనటిస్తున్నారు. దర్శకుడు జయశంకర్ ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. అరి సినిమా నుంచి సోమవారం ఓముఖ్య పాత్రలో నటించిన పూర్య పురిమెట్ల క్యారెక్టర్‌ను ఇంట్రడ్యూస్ చేశారు.. ఆయన క్యారెక్టర్ ఫస్ట్‌లుక్ ఇంట్రెస్ట్ క్రియేట్ చేస్తూ ఆకట్టుకుంటోంది.. అరి సినిమా అన్నికార్యక్రమాలను పూర్తి చేసుకుని విడుదలకు సిద్ధమవుతోంది.. ఈ మూవీలో ఓ ప్రముఖ నిర్మాణ సంస్థ భాగస్వామి కానుంది.. త్వరలో ఈచిత్రాన్ని గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నారు.



# అందాన్ని పెంచే 'గువా షా'



గువా షా... ఇది పుట్టింది చైనాలోనే అయినా.. ప్రపంచమంతా పాపులర్‌గా మారిందని చెప్పచ్చు. జేడ్ స్టోన్‌గా పిలిచే ఈ రాయితో ముఖానికి మర్దన చేసుకుంటే మొటిమలు, మచ్చలు వంటివి దూరమవుతాయి. చర్మంపై ఏర్పడిన ఎర్రటి దద్దుర్లను కూడా ఈ టూల్‌తో తగ్గించుకోవచ్చు. ఇవే కాదు.. ఈ బ్యూటీ టూల్‌తో ఇంకా చాలా ప్రయోజనాలే ఉన్నాయంటున్నారు నిపుణులు.

**ముఖ కాంతికి...** ఈ టూల్స్‌తో ముఖంపై మర్దన చేసుకోవడం వల్ల రక్తప్రసరణ మెరుగుపడుతుంది. తద్వారా ముఖ భాగాల్లో వాపు, కళ్లకింద నల్లటి వలయాలు.. వంటివి తగ్గి ముఖమంతా ఒకే రంగులోకి వస్తుంది. కాంతివంతంగా కనిపిస్తుంది. అలాగే దీన్ని తరచూ ఆడడం వల్ల సాగిన చర్మం తిరిగి బిగుతుగా మారుతుంది. అందుకే దీని న్యాచురల్ ఫేస్‌లిఫ్ట్ టూల్‌గా పరిగణిస్తుంటారు సౌందర్య నిపుణులు.

**మొటిమలు, మచ్చలకు మందు !.** ముఖంపై ఏర్పడే మొటిమలు, మచ్చల్ని తగ్గించడానికి గువా షా స్టోన్ ఉపయోగపడుతుందని చెబుతున్నారు నిపుణులు. దీంతో ముఖంపై మర్దన చేసుకోవడం వల్ల ముఖ భాగాలకు రక్తప్రసరణ మెరుగుపడడంతోపాటు చర్మ రంధ్రాల్లో ఉన్న దుమ్ము-ధూళి.. వంటివి తొలగిపోతాయి. తద్వారా మొటిమలు క్రమంగా తగ్గుముఖం పడతాయి. ఇక ఈ టూల్‌తో మర్దన చేసుకోవడం వల్ల క్యామేజ్ అయిన చర్మ కణాలు తొలగిపోయి. కొత్త కణాలు పట్టుకొస్తాయి. ఫలితంగా మచ్చలూ మటుమాయమవుతాయి.

**వయసును దాచేస్తుంది ...** ముఖంపై ఏర్పడే ముడతలు, గీతలు మనల్ని వయసు పైబడిన వారిలా కనిపించేలా చేస్తాయి. ఈ సమస్యను దూరం చేసుకోవడానికీ గువా షా టూల్ చక్కగా పని చేస్తుందంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో ఈ రాయితో మర్దన చేసుోవడం వల్ల ముఖ కండరాలు దృఢమవుతాయి. కొత్త చర్మ కణాలు పుట్టుకు రావడానికి ఈ మసాజ్ ప్రక్రియ చక్కగా ఉపయోగపడుతుంది. తద్వారా ముఖంపై గీతలు, ముడతలు క్రమంగా తగ్గుముఖం పట్టి నవయవ్వనంగా కనిపించేలా చేస్తుంది టూల్.

**అక్కడ వాపు తగ్గుతుంది. ..** కొంతమందికి నుదురు భాగం సన్నగా ఉండి.. బుగ్గలు, గడ్డం.. వంటివి ఉబ్బినట్లుగా కనిపిస్తాయి. దీనివల్ల కూడా ముఖ సౌందర్యం దెబ్బతింటుంది. ఇలాంటప్పుడు బుగ్గలు, గడ్డం దగ్గర ఈ స్టోన్‌తో కింది నుంచి పైపైపుగా మసాజ్ చేసుకోవడం వల్ల చక్కటి ఫలితం ఉంటుంది. ఇలా తరచూ చేయడం వల్ల కొన్ని రోజులకు ఆయా భాగాల చర్మం కింద పేరుకున్న కొవ్వులు కరిగిపోతాయి. తద్వారా వాపు కూడా తగ్గుముఖం పడుతుంది.

**వక్షోజాల్లో వాపా? ..** బాలింతలు ఒక్క పూట బిడ్డకు పాలివ్వకపోయినా పాలగడ్డలు ఏర్పడి వక్షోజాల్లో వాపు, భరించలేని నొప్పి రావడం సహజమే! అయితే ఈ సమస్య నుంచి ఉపశమనం పొందడానికి కూడా గువా షా ఉపయోగపడుతుందని ఓ అధ్యయనంలో తేలింది. ఈ క్రమంలో ఈ టూల్‌తో రొమ్ములపూఐ మర్దన చేసుకోవడం వల్ల పాల గడ్డలు ఏర్పడకుండా జాగ్రత్తపడచ్చుట! ఆపై బిడ్డకు పాలిచ్చేటప్పుడు కూడా ఎలాంటి అసౌకర్యం కలగదంటున్నారు నిపుణులు.

**వాడడమూ సులభమే ! .** ఎన్నో సౌందర్య ప్రయోజనాల్ని అందించే ఈ టూల్‌ను వాడడమూ ఎంతో సులువు అంటున్నారు నిపుణులు.

- ముందుగా గువా షా టూల్‌ని సబ్బు నీటితో శుభ్రం చేసికాసేపు ఫ్రిజ్‌లో ఉంచాలి.
- ఇప్పుడు ముఖాన్ని శుభ్రం చేసుకొని సీరమ్/ఫేస్ ఆయిల్/మాయిశ్చరైజర్ రాసుకోవాలి. దీనివల్ల మర్దన చేసుకోవడం సులభమవుతుంది. చర్మంపై టూల్ వల్ల రాపిడి జరగకుండానూ జాగ్రత్తపడచ్చు.
- టూల్‌పై ఫ్లాట్‌గా ఉండే భాగాన్ని ముఖ చర్మంపై, కర్వ్‌గా ఉండే భాగాన్ని గడ్డం, ముక్కు వంటి వంపులు



తిరిగిన భాగాల వద్ద ఉపయోగించాలి.
- దీంతో మెడ, గడ్డం, బుగ్గల నుంచి పైపైపుగా, బయటి నుంచి లోపలి వైపుగా నెమ్మదిగా మర్దన చేయాల్సి ఉంటుంది. ఇలా వాడినప్పుడల్లా ఐదు నిమిషాల పాటు మసాజ్ చేయాలి. రోజూ ఇలా చేయడం వల్ల కొన్ని రోజుల్లోనే ఫలితం కనిపిస్తుందంటున్నారు నిపుణులు. అయితే దీన్ని వాడే క్రమంలో మీకేమైనా సందేహాలున్నా, అసౌకర్యంగా అనిపించినా, ఎలా వాడాలో తెలియక పోయినా.. ఒసారి సౌందర్య నిపుణుల సలహాలు తీసుకోవ డం మంచిది. ❑

# 'సీత పాత్ర నా పూర్వజన్మ సుకృతం'



**రఘురాముడి ప్రాణప్రతిష్ఠ వేళ.. అయోధ్యలోని సీతాదేవి అడుగుపెట్టారు. ఈ సీత ఎవరో కాదు.. 80వ దశకంలో కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు యావత్ దేశాన్ని భక్తి పారవశ్యంలో ముంచి 'రామాయణ్' సీరియల్‌లోని సీత పాత్రదారి దీపికా చిఖలియా. రామానంద సాగర్ నిర్మించిన ఈ సీరియల్ దూరదర్శన్‌లో ప్రసారమై 37 ఏళ్లైనా దేశమంతా దీపికను సీతాదేవిగానే భావిస్తున్నారు. రామమందిర ప్రారంభోత్సవంలో అయోధ్యకు చేరుకున్న ఆమెకు అక్కడి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. 'సీత పాత్ర చేయడం నా పూర్వజన్మ సుకృతం' అంటూ ఆమె భావోద్వేగానికి గురయ్యారు. ఈ సందర్భంగా 'సీతగా తన ప్రయాణం, అది తన జీవితాన్ని మార్చిన వైనాన్ని తెలుసుకుందాం..**

రామానంద్ సాగర్‌తో రెండు సీరియళ్లు చేస్తున్నా. అందుకు సంబంధించిన షూటింగులు ఒక బంగళాలోనే జరుగుతున్నాయి. ఓ రోజు చాలామంది చిన్నారులొచ్చారు. వారంతా రామాయణ్ అనే భారీ సీరియల్‌లో లవకుశ పాత్రల స్క్రీన్ టెస్ట్‌కు వెళితే, అప్పటికే చాలామంది అమ్మాయిలు అక్కడ ఉన్నారు. వారిని చూసి నాకు అవకాశం వస్తుందో లేదోనని భయపడ్డా. ఒకటి, రెండు కాదు ఐదు స్క్రీన్ టెస్టుల తర్వాత అంతిమంగా ఎంపికయ్యాను.

**బ్రహ్మర్షి విశ్వామిత్రలోనూ నటించా...** ముంబయిలో జన్మించా. చిన్నప్పట్నుంచీ నటి కావాలని కోరిక. తొమ్మిదో తరగతిలో ఉండగా 'రాజశ్రీ ప్రొడక్షన్స్' నుంచి హీరోయిన్ అవకాశం వచ్చింది. ఇందుకు నాన్న తొలుత ఒప్పుకోలేదు. చివరకు అంగీకరించారు. ఆ సినిమా పేరు 'సున్ మేరీ లైలా' తర్వాత బాలీవుడ్ సూపర్ స్టార్ రాజేశ్ ఖన్నాతోనూ మూడు సినిమాల్లో నటించా. ప్రాంతీయ భాషల్లోనూ అనేక పాత్రలు చేశాను తెలుగులో ఎన్‌టి రామారావు తీసిన బ్రహ్మర్షి విశ్వామిత్ర సినిమాలో చంద్రమతి పాత్ర చేసే అవకాశం దక్కింది. కానీ సీత పాత్ర నా జీవితాన్ని మార్చేసింది. దేశంలో ఎక్కడికి వెళ్లినా నన్ను సీతాదేవిగా భావించి పాదాలకు నమస్కరిస్తారు. కాళ్లపై పడుతుంటే మొదట్లో భయపడేదాన్ని. నా కంటే వయసులో పెద్దవారు కూడా దండం పెట్టేవారు. నన్ను నటిగా కాదు, సీతాదేవిగా చూస్తున్నారని అర్థమయ్యాక భయం పోయింది. రాముడి దయతోనే 1991లో రాజీకాయల్లోకి ప్రవేశించాను భాజపా తరుఫునపోటీ చేసి బరోడా లోక్‌సభ స్థానం నుంచి విజయం సాధించాను. అలా నా ప్రతి అడుగులోనూ రాముడి ఆశీస్సులు ఉన్నాయి అనిపిస్తుంది. గత జులైలో నిర్మాణంలో ఉన్న అయోధ్య రామ మందిరానికి వెళితే, అక్కడి పూజారులూ నన్ను సీతాదేవిగానే భావించి ఆలయంలోకి తీసుకెళ్లి గౌరవించారు.



**అప్పుడే పెళ్లైంది....** రామాయణ్ సీరియల్ తర్వాత నాకు దమయంతి, పార్వతి లాంటి భక్తి పాత్రలే ఇవ్వడం ప్రారంభించారు. దాంతో సినిమాలు మానేశాను. రాజయకీయాల్లోకి ప్రవేశించిన సమయంలోనే నా వివాహమైంది. నా భర్త పేరు హేమంత్ ఆయన శింగార్ బిందీ, టిప్స్ అండ్ టోస్ కాస్మెటిక్స్ అధినేత. నాకు ఇద్దరు కుమార్తెలు. ప్రస్తుతం టివి ప్రొడ్యూసర్‌గా మారి, సీరియళ్లు నిర్మిస్తున్నాను.

**ఆహ్వానం ఊహించలేదు....** అయోధ్య ప్రాణప్రతిష్ఠకు ఆహ్వానం వస్తుందని ఊహించలేదు. దేశంలోని ఎంతో మంది దిగ్గజాలు, ప్రముఖులు ఉండగా.. సీత పాత్రను చేసిన నన్ను గుర్తుంచుకుంటారని అనుకోలేదు. మనసులో మాత్రం పిలిస్తే బాగుణ్ణు అనుకున్నా. ఆ రాముడే నాపై కరుణ చూపాడేమో రమ్మంటూ ఫోన్ వచ్చింది. నన్ను ఎందు పిలుస్తున్నారన్నప్పుడు 'రాముడి ప్రాణప్రతిష్ఠకు సీతాదేవి లేకపోతే ఎలా' అని సమాధానం విని చాలా సంతోషమేసింది. భావోద్వేగానికి గురయ్యాను ఇది ఆ రామయ్య ఆహ్వానంగానే భావిస్తున్నా.

# చలి వేళ సలాడ్లు మేలు..

**సాధారణంగా చలికాలంలో వేడివేడిగా పొగలుకక్కే ఆహారాన్ని తీసుకోవడానికి ఇష్టపడతాం రద్దై! కానీ సలాడ్స్‌లకీ చోటివ్వాలి. వీటివల్ల బోలెడు ఆరోగ్య ప్రయోజనాలున్నాయి మరి. అవేంటో చూసేద్దామా..**

ఈ కాలంలో జలుబు, ఫ్లూ వంటివి ఎక్కువగా వస్తుంటాయి. కాబట్టి విటమిన్ సి పుష్కలంగా ఉండే నిమ్మ, బత్తాయి, నారింజ వంటి సిట్రస్ ఫలాలు, మిరాయాలు, బ్రొకలి వంటి వాటితో చేసిన సలాడ్స్‌ను ఎక్కువగా తీసుకోవాలి. ఇవి రోగనిరోధకతను పెంచుతాయి. ఇన్‌ఫెక్షన్ల బారి నుంచి ఇంటిల్లిపాదినీ కాపాడతాయి. ఫైబర్ అధికంగా ఉండే పప్పు, శనగలు, క్వినోవా వంటివి కడుపు నింపిన భావనను కలిగించడమే కాదు.. త్వరగా ఆకలినీ దరిచేరనీయవు. దీంతో రక్తంలో చక్కెర స్థాయులు నియంత్రణ లో ఉండటమే కాదు.. బరువూ పెరగరు. జీర్ణశక్తి పెరగడంతో పాటు న్యూట్రియంట్లను శరీరం శోషించు కునే లానూ చేస్తుంది.

**బరువు తగ్గడంలో...** పండ్లలో ఎక్కువ ఫైబర్, తక్కువ కెలోరీలు ఉంటాయి. కాబట్టి, బరువు తగ్గాలనుకునే వారికి సలాడ్లు మంచి ఛాయిస్. చలికాలంలో చారు వంటి ద్రవపదార్థాలు, ఆకుకూరలను ఎక్కువగా తీసుకోవాలి. కూరగాయలను సలాడ్‌లా చేసుకొని తీసు



కోవాలి. దోసకాయ, టొమాటో వంటివాటిని సలాడ్స్‌లో చేర్చు కోవటం వల్ల శరీరానికి కావాల్సిన పోషకాలు అందుతాయి. అంతేకాదు.. ఇవి రోజంతా మనల్ని హైడ్రేటెడ్‌గానూ ఉంచుతాయి.

**ఒత్తిడి తగ్గి...** చల్లటి వాతావరణం.. మనసును స్తబ్ధుగా చేస్తుంది. అన్నింటి నిరాసక్తి, ఒకలాటి దిగులు ఆవరిస్తుంది. చాలాసార్లు ఇది ఒత్తిడికీ దారితీస్తుంది. సలాడ్స్‌లో పాలకూర, అవకాడో, నట్స్ వంటి వాటికి చోటివ్వండి. వీటిల్లో మెగ్నీషియం పుష్కలంగా ఉంటుంది. ఇవి ఒత్తిడిని తగ్గంచి మనసుకు ప్రశాంతత నిస్తాయి. ❑

# వ్యాయామం తర్వాత చర్మ సౌందర్యం

**వ్యాయామం శారీరక, మానసిక సామర్థ్యాలను పెంచుతుంది. అయితే జిమ్ వెళ్లే ముందు, ఆ తర్వాత కొన్ని జాగ్రత్తలు పాటించక పోతే చర్మ సౌందర్యం దూరమవుతుంది. అలా కాకూడదంటే..**

**జిమ్ కేళ్లే ముందు..** సాయంత్రం వేళల్లో జిమ్‌కెళ్లే అలవాటుంటే. ముందుగా మేకప్ తొలగించి, రసాయనాల్లేని క్లెన్సర్‌తో ముఖాన్ని శుభ్రపరచాలి. ఆ తర్వాత మాయిశ్చరైజర్ అప్లై చేస్తే సరి. లేదంటే మొటిమలు, మచ్చలొచ్చే అవకాశం ఉంటుంది. ఉదయాన్నే జిమ్‌కెళ్లే వారైతే.. సన్‌స్క్రీన్ తప్పక రాయాలి. ఇది ఎండ నుంచి చర్మాన్ని రక్షించి, ట్యాన్ రానివ్వదు. ఒంటికి పట్టిని చెమటను పీల్చుకునేలా మృదువైన కాటన్ జిమ్ దుస్తులు ధరించాలి. దీనివల్ల రాషెస్, ఫంగల్ ఇన్‌ఫెక్షన్లు రాకుండా ఉంటాయి.

**జిమ్ తర్వాత ..** వ్యాయామం కోసం ఉపయోగించిన



పరికరాలపై ఉండే బ్యాక్టీరియా తదితర సూక్ష్మజీవులు జిమ్ చేసేటప్పుడు చేతులకు అంటుకుంటాయి. అందుకే వ్యాయామం తర్వాత స్నానం చేసి దుస్తులు మార్చుకోవటం తప్పనిసరి. అప్పుడే అలర్జీలు, బ్యాక్టీరియా, ఫంగల్ ఇన్‌ఫెక్షన్లు వంటివి దరిచేరవు. స్నానం తర్వాత మాయిశ్చరైజర్ అప్లై చేయాలి. వర్కవుట్లతో శరీరంలోని నీరంతా చెమట రూపంలో జయటకు పోతుంది. ఇది డీహైడ్రేషన్‌కు దారి తీయకుండా ఎక్కువ నీటిని తాగాలి. ఇవొద్దు... రసాయానాలెక్కువగా ఉండే క్రీం లేదా నూనె ముఖానికి, ఒంటికి రాయకూడదు. జిమ్ చేసేటప్పుడు చర్మరంధ్రాలకు ఆక్సిజన్ అందాలి. అలానే మనకు అలవాటు లేని సౌందర్యోత్పత్తులు వినియోగించకూడదు. ఇరిటేషన్, బ్రేక్ అవుట్ వంటి సమస్యలొస్తాయి. వ్యాయామాల తర్వాత చేతులతో ముఖాన్ని రుద్దుకోకుండా ఉంటే మంచిది. ఎందుకంటే వాటి ద్వారా సూక్ష్మజీవులు ముఖచర్మాన్ని ప్రభావితం చేసే ప్రమాదం ఉంటుంది. క్లెన్సింగ్ తప్పనిసరి స్నానం చేసిన వెంటనే మేకప్ లాంటివీ వేసుకోకూడదు. అలాగే చెమట ఎక్కువగా పట్టి మాడుపై మృతకణాలతో కలిసి ఇన్‌ఫోక్షన్లకు దారి తీసే అవకాశం ఉంటుంది. కాబట్టి వర్కవుట్స్ తర్వాత తలస్నానం చేసే జుట్టూ ఆరోగ్యంగా ఉంటుంది. ❑

**చెలి చిట్కా**

క్యాబేజీ ఉడికేటప్పుడు వచ్చే వాసన నచ్చక పోతే, దానిలో చిన్న అల్లం ముక్క వేస్తే సరి. ❑


# మెడను మెరిపిద్దాం !

**వాతావరణ కాలుష్యం, సరైన శ్రద్ధ చూపింకపోవడం, దీర్ఘకాలిక అనారోగ్యాలతో మెడ చుట్టూ నల్లగా మారుతుంది. దీనికి ఈ ఇంటి చిట్కాలు కొంతవరకూ పరిష్కారం చూపిస్తాయి.**

- మెడ చుట్టూ ఉండే చర్మాన్ని మెరిపించేందుకు బేకింగ్ సోడా వాడొచ్చు. ఇది స్కిన్ క్లెన్సర్‌గా పనిచేస్తుంది. ఇందుకోసం మూడు చెంచాల బేకింగ సోడాలో సోడాలో కొన్ని నీళ్ల కలిపి పేస్ట్‌లా చేయాలి. ఈ మిశ్రమాన్ని మేడకు రాసి 20 నిమిషాలు ఆరనిచ్చి కడిగేస్తే సరి. ఇలా వారానికి రెండు మూడు సార్లైనా చేస్తే క్రమంగా సమస్య అదుపులోకి వస్తుంది.
- చర్మంలో పిహెచ్ స్థాయులు తక్కువగా ఉన్నా ఇలా నల్లగా మారుతుంది. ఇలాంటప్పుడు రెండు చెంచాల ఆపిల్ సిదార్ వెనగర్‌కు కొన్ని నీళ్లు కలిపి మెడ చుట్టూ రాసుకోవాలి. ఆపై అరగంట ఆరనిచ్చి చల్లటి నీళ్లతో కడిగేయాలి. ఇది చర్మపైనున్న మృతకణాలను, నలుపు ఛాయనూ దూరం ఏసి సహజ కాంతిని తెచ్చిపెడుతుంది.
- పావుకప్పు బంగాళదుపం రసాన్ని సమస్య ఉన్న చోట రాసి ఆరనివ్వాలి. ఓ ఇరవై నిమిషాలు ఆగి గోరువెచ్చని నీళ్లతో కడిగేయాలి. ఈ దుంపలో బ్లీచింగ్ లక్షణాలు ఎక్కువగా ఉంటాయి. దీంతో అక్కడి నలుపు క్రమంగా పోతుంది. ❑

# గుక్కపెట్టి ఏడ్వడానికి కారణం..

పసి పిల్లలు చాలాసేపు గుక్కపెట్టి ఏడుస్తూ ఉంటారు. దానికి కారణం కోలిక్ సిండ్రోమ్ ఉన్నట్టుగా గుర్తించాలి. ప్రతి ఐదుగురు పిల్లల్లో ఒకరిలో ఇది కనిపిస్తుంది. ఇది పాపాయి పుట్టి నాలుగో వారం నుంచి మొదలవుతుంది. ఈ సమస్య ఉన్న పిల్లలు రెండు మూడు గంటల పాటు గుర్క పెట్టి ఏడుస్తుంటారు. దీనికి ప్రత్యేక కారణాలంటూ ఏమీ ఉండవు. అయితే అదే పనిగా ఏడవడం వల్ల తల్లిదండ్రుల్లో ఆందోళన పెరగడం సహజం. దీనికి ప్రత్యేకమైన చికిత్స కూడా ఏమీ ఉండదు. కానీ, చిన్న చిన్న జాగ్రత్తలు పాటించడం వల్ల ఫలితం కనిపించచ్చు. ముఖ్యంగా తల్లి తీసుకునే ఆహార పదార్థాల్లో కొన్ని మార్పులు చేసుకోవాల్సి ఉంటుంది. నట్స్, గోధుమలు, చాక్లెట్స్, ఐస్ క్రీమ్స్, పాల ఉత్పత్తులు. వంటి పదార్థాలకు దూరంగా ఉండాలి. ఎక్కువసేపు ఏడ్చినప్పుడు.. తక్కువ కాంతి, నిశ్శద్ధంగా ఉన్న ప్రదేశంలో పాపాయిని పడుకోబెట్టాలి. కొంతమంది పిల్లల్లో గ్యాస్ సమస్య వల్ల కూడా ఇలా జరుగుతుంటుంది. కాబట్టి పాలు పట్టాక చిన్నారిని భుజంపై వేసుకొని బర్పింగ్ చేస్తుండాలి. ఎక్కువసేపు ఏడుస్తున్నారడంటే ఒకసారి వైద్యుణ్ణి సంప్రదించడం మంచిది. ఎందుకంటే వారి ఏడువుకి కోలిక్ సమస్య కారణమా? లేదంటే ఇతర సమస్యలేవైనా ఉన్నాయా? అనేది చెక్ చేస్తారు. ఒకవేళ కోలిక్ సమస్యైతే కంగారు పడాల్సిన అవసరం లేదు. క్రమంగా దానంతటదే తగ్గిపోతుంది. ❑



# ఆధ్యాత్మిక దృక్పథంలో రామజన్మభూమి..

తాత్త్వికులు అయోధ్యను, అయోధ్య కాండను ఆధ్యాత్మిక దృష్టితోనూ అభివర్ణించారు. రామాయణంలోని మిగతా అన్ని కాండల్లోఎక్కడో ఒక దగ్గర యుద్ధ ప్రస్తావన ఉంటుంది. కానీ అయోధ్యకాండలో మాత్రం కనపించక పోవడం ప్రత్యేకత. అయోధ్య అంటే ఘర్షణ లేని ప్రదేశం. ఇది సరయూనది తీరాన ఉంది. రామభక్తి అనే ఆ నదీ తీరాన నివసిస్తే మన జీవితాలు కూడా శత్రుబాధ లేకుండా సామరస్యంగా సాగిపోతాయి. శ్రీరామచంద్రుడు మన మదిలో నివసించాలంటే ముందుగా వైరుధ్య భావాల్ని తొలగించాలని అయోధ్య కాండ చెబుతోంది. అక్కడి ప్రజలందరూ ఆనందంగా ఉండేవారు కారణం ఇతరుల సౌఖ్యం కోసం వారు తమ సుఖాలను త్యజించేవారు. తమ్ముడి కోసం రాముడు సామ్రాజ్యాన్ని వదిలి అడవికి వెళ్లాడు. లక్ష్మణుడు ఆయన వెంటే నడిచాడు. ఇక భరతుడు అయోధ్యలో ఉన్నా సోదరుడు లేడు కనుక.. అది అడవిలానే భావించాడు. ఆ సామ్రాజ్యం రాముడిదేనని ప్రకటించి సింహాసనం మీద కూర్చోనని తీర్మానించుకున్నాడు. త్రేతాయుగం నాటి ఆలయ నిర్మాణకౌశలాన్ని తలపించేలా అయోధ్యలో రామమందిరం నిర్మితమైంది. అరవై ఏడు ఎకరాల విస్తీర్ణంలో ఆలయ సముదాయాన్ని నిర్మించారు. మూడంతస్థులు, ఆయిదు మండపాలు కలిగిన ప్రధాన ఆలయం . ప్రధాన గర్భాలయం అష్టభుజి ఆకారంలో నిర్మితం కావటం ప్రత్యేకం. గర్భాలయంలో ప్రతిష్ఠించే మూలమూర్తులను నేపాల్‌లోని గండకీ నదిలో లభించే సాలగ్రామ శిలలతో రూపొందించటం విశేషం. అక్షరాలతో వర్ణించనలవి కాని మరిన్ని మందిరాలు, నిర్మాణాలు కొలువైన అయోధ్యను దర్శించటం, ఆ స్ఫూర్తితో రామమార్గంలో ధర్మంగా జీవించటం మన కర్తవ్యం. అయోధ్య రామ మందిరంలో ఆ రామచంద్రుడి ప్రతిమ ప్రాణప్రతిష్ఠతోనే ఉత్సవానికి ముగింపు పలకకూడదు. మన హృదయాలన్నీ ఆ సతీనాథుడి మందిరాలుగా మారాలి. ఆయన గుణగుణాలే ఆ కోవెలకు వాడని పూమాలలుగా అలంకృతమవ్వాలి. జగదభిరాముడి అమృతవాక్కులే ఆ గుడిలో జేగంటలై మోగాలి. దాశరథి ఆదర్శమే ఆ దేవళానికి పై కప్పుగా మారాలి. నిరంతరం రామనామమే మన మనోమందిరంలో మహామంత్రమై ప్రతిధ్వనించాలి. నిరంతరం రామనామమే మన మనో మందిరంలో మహా మంత్రమై ప్రతిధ్వనించాలి.



ఆధ్యాత్మికం

# ఉదయాన్నే ఏంటీ తలనొప్పి?

**చల్లటి వాతావరణానికి కాసేపు ముసుగు తన్ని పడుకోవాలని ఎవరికైనా ఉంటుంది. ఇల్లాళ్లకైతే వీలసలు ఉండదు. దీంతో లేచిన కొద్ది సేపటికే తల పట్టేయడం, నొప్పి వంటివి కనిపిస్తుంటాయి. దీనికి మన అజాగ్రత్తా కొంత కారణమేనట. కాబట్టి..**

- నీళ్ల సరిగా తాగుతున్నారా? చల్లగా ఉంది, దాహంగా లేదని పట్టించుకోం. కానీ.. గుర్తుంచుకొని మరీ తాగాలి. శరీరానికి తగినంత నీరు అందకపోయినా లేచే సరికి ఇలా తలనొప్పి పలకరిస్తుంది.
- చల్లదనం నిద్ర పట్టనివ్వదు. కునుకు సరిగా లేకపోతే తలనొప్పి సాధారణమే. అలాగని రూమ్ హీటర్లను వాడినా సమస్యే! ఇది వాతావరణాన్ని మరింత పొడిబారేలా చేస్తుంది. చాలాసార్లు గొంతుతోపాటు తలనొప్పికీ దారితీస్తుంది. బదులుగా హ్యుమిడిఫయర్లను తెచ్చుకోండి ఈ సమస్యలు ఉండవు.
- పొగమంచు బాగా కమ్మేస్తోంది కదూ! ఇంటి ముందు శుభ్రం చేయాలని ఈ వాతావరణంలో బయటికి వెళ్లొద్దు. ఇది కొందరిలో అలర్జీలకు తద్వారా జలుబు, దగ్గులకు కారణమవుతుంది. సరిగా నిద్ర పట్టదు, తిరిగి తలనొప్పి వేధిస్తుంది.



- హడావుడి పని, మరుసటి రోజు ఏం చేయాలా అన్న ఆలోచనలతో మెదడుకి ఒత్తిడే అని తెలుసా? ఇది కలత నిద్రకే కాదు ఉదయం తలనొప్పికీ కారణమవుతుంది. పనుల మధ్య విశ్రాంతి అలవాటు చేసుకోండి. ముఖ్యంగా నిద్రకు ముందు మనసు వీలైనంత ప్రశాంతంగా ఉంచుకోవడమే దీనికి మందు.
- చలి నుంచి ఉపశమనం.. ఆకలికి అడ్డుకట్ట వేస్తుంది. తోచడం లేదంటూ అతిగా టీ, కాఫీలను తాగేయొద్దు. అప్పటికి బాగానే ఉంటుంది. కానీ అతిగా శరీరంలోకి చేరిన కెఫిన్ తలనొప్పికి కారణమవుతుంది. కావాలనిపిస్తే వేడి సూపులు వగైరా తాగండి. వెచ్చదనంతోపాటు పోషకాలు అందుతాయి. ❑

# శుభ్‌మన్‌గిల్‌కు క్రికెటర్ ఆఫ్‌ది ఇయర్ అవార్డు

**న్యూఢిల్లీ:** టీమిండియా అప్‌కమింగ్ స్టార్ శుభ్‌మన్‌గిల్‌కు క్రికెటర్ ఆఫ్‌ది ఇయర్ 2023 అవార్డు వరిస్తోంది. హైదరాబాద్‌లో మంగళవారం జరిగే బిసిసిఐ వార్షిక అవార్డులప్రధానోత్సవంలో గిల్‌కు ఈ అవార్డుప్రధానంచేయనున్నారు. వన్డేల్లో గత ఏడాది అంతా మంచి ప్రదర్శన



చేసినందుకుగాను గిల్‌కు ఈ అవార్డు లభిస్తోంది. వన్డేల్లో అత్యంత వేగంగా రెండువేల పరుగుల మార్కు అందుకున్నాడు.

ఇప్పటివరకూ 44 వన్డేలు ఆడిన గిల్ ఆరుసెంచరీలు 13 అర్ధసెంచరీలసాయంతో 2271 పరుగులుచేసాడు. టెస్ట్‌ల్లో టి20ల్లో అంత ఆశాజనకమైన ప్రదర్శనలు నమోదు చేయని గిల్ ఈరెండు ఫారానమట్లలో ఓమోస్తరుప్రదర్శనలతో సరిపెట్టాడు. 20 టెస్టులు ఆడిన గిల్ రెండుసెంచరీలు నాలుగు అర్ధసెంచరీలసాయంతో 1040 పరుగడులు 14 టి20ల్లో సెంచరీ, అర్ధసెంచరీసాయంతో 335పరుగులుచేసాడు. ఈ అవార్డుల ప్రధానోత్సవానికి టీమిండియాతో పాటు ఇంగ్లండ్ ఆటగాళ్లుకూడా హాజరవుతారు. బిసిసిఐ అవార్డులప్రధానోత్సవం 2019 తర్వాత మళ్లీ ఇదే తొలిసారి జరగడం గమనార్హం.




# సూర్యభాయ్‌కి అరుదైన గౌరవం!

## ఐసిసి టీమ్ ఆఫ్‌ది ఇయర్‌లో నలుగురు భారతీయులే

**న్యూఢిల్లీ:** భారత క్రికెట్ జట్టు టాప్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్‌కు అరుదైన గౌరవం దక్కింది. గత ఏడాది టి20 ఫార్మాట్‌లో అత్యుత్తమ ప్రదర్శన చూపిన ఆటగాళ్లనుప్రకటించిన ఐసిసి టి20 టీమ్ ఆఫ్ ది ఇయర్‌లో నలుగురు భారత ఆటగాళ్లే ఉండగా ఈజట్టుకు సూర్యకుమార్‌యాదవ్‌నుసారథిగా ఎంపికచేసింది. సూర్యతోపాటు యశస్విజైస్వాల్, రవిబిష్ణోయ్, అర్ష్‌దీప్‌సింగ్‌లు చోటు సాధించారు. బిసిసిఐన రపకటించిన ఈజట్టులోఓ పెనర్లుగా యశస్విజైస్వాల్, ఫిల్‌సాల్ట్‌ను ఓపెనర్లుగాప్రకటించింది. వన్‌డౌన్‌లో విండీస్ కీపర్ బానయటర్ నికొలస్ పూరన్ ఉంటే నాలుగోస్థానంలోసూర్యకుమార్‌నిలిచాడు. తర్వాత మార్క్ చాప్‌మాన్ సికందర్‌రజా, ఉగండాకు చెందిన అల్పేష్‌రంజానీ, ఐర్లాండ్‌కు చెందిన మార్క్ అడైర్, ఇండియానుంచి రవిబిష్ణోయ్, జింబాబ్వేనుంచి రిచర్డ్ ఎంగర్వ, భారత్‌నుంచి అర్షదీప్‌సింగ్‌లు ఉన్నారుర. యశస్వి గత ఏడాదే భారత జట్టులోకి వచ్చినా టి20లలో తనదైన మెరుపు ఆటతో ఐసిసి టీమ్ ఆఫ్‌ది ఇయర్‌లో చోటుసాధించాడు.

పొట్టికప్‌క్రికెట్ అంటే పూనకం వచ్చినట్లుగా ఆడేసూర్య గత ఏడాది హార్థిక్ పాండ్య స్థానంలో ఆసీస్ సిరీస్‌లో సారథిగా నడిపించాడు. బిష్ణోయ్ స్పిన్నర్‌గా అంచనాలకు మించి రాణిస్తుండగా యువపేసర్ అర్షదీప్‌సింగ్ ఈఫార్మాట్‌లో ఛాన్స్ వచ్చినపుడల్లా రాణిస్తున్నాడు. ఇక ఐసిసి టీమ్ ఆఫ్ ది ఇయర్‌గా యశస్విజైస్వాల్, ఫిల్‌సాల్ట్, నికొలస్ పూరన్;సూర్యకుమార్‌యాదవ్, మార్క్ చాప్‌మాన్, సికందర్ రజా, అల్పేష్‌రంజానీ, మార్క్ అడైర్, రవిబిష్ణోయ్,రిచర్డ్ ఎంగర్వ, అర్ష్‌దీప్‌సింగ్‌లున్నారు.







# అయోధ్యలో క్రీడా ప్రముఖుల భావోద్వేగం

**అయోధ్య:** బాలరాముడి ప్రాణప్రతిష్ట వేడుకకు క్రీడారంగ దిగ్గజాలు కూడా హాజరయ్యారు. క్రికెటర్లుసచిన్ టెండూల్కర్; అనిల్‌కుంబ్లే, రవీంద్రజడేజా, మిథాలీరాజ్,స్టార్ షట్లర్‌సైనా నెహ్వాల్ తదితరులు హాజరయ్యారు. అద్భుతమైన ఘట్టం అని చారిత్రక సందర్భం అని రామ్‌లల్లా ఆశీర్వాదంకోసమే వచ్చానని అనిల్‌కుంబ్లే అన్నాడు. ఎంతో గొప్పరోజని ప్రాణప్రతిష్టకార్యక్రమంలోపాల్గొనడం అదృష్టం అని ప్రతి ఒక్కరూ ఈ దేవాలయాన్ని సందర్శించాలని సైనానెహ్వాల్ వెల్లడించింది. పవిత్రమైన ప్రదేశంలో ఉన్న అనుభూతిని మాటల్లోవర్ణించలేదమని ఇక్కడికి ఆహ్వానం రావడం జీవితంలో మరిచిపోలేనని ఈ వేడుక నిర్వహించుకోడం ఆనందంగా ఉందని క్రికెటర్ మిథాలీరాజ్ పేర్కొంది. మహాద్భుతాన్ని తిలకించడం ఆనందంగా ఉందని ఒకే నామం జైశ్రీరామ్ అని వెంకటేశ్‌ప్రసాద్ పోస్టుచేసారు. ఎంతో భావోద్వేగానికి లోనయ్యానని, ఆనందంతో పరవశించానని, మాటలు రావడంలేదని, శ్రీరామచంనరదన రపభుకి సదా రుణపడి ఉంటానని, ఎన్నో త్యాగాలుచేసిన అందరికీ ధన్యవాదాల వీరేంద్రసెహ్వాగ్ అక్కడ మీడియాతో మాట్లాడుతూచెప్పారు.

# పాక్‌క్రికెట్ బోర్డు కొత్తచీఫ్‌గా నఖ్వీ



**కరాచి:** పాకిస్థాన్‌క్రికెట్‌బోర్డు కొతనత చీఫ్‌గా జకాఅష్రఫ్ స్థానంలో మొహిసిన్ నఖ్వీని నియమించారు. అయితే అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. పాకిస్థానప్రధని అన్వర్‌ఉల్‌హక్ త్వరలోనే దీనిపై అధికారికప్రకటన చేస్తారని మీడియా ప్రచారం జరుగుతోంది. నఖ్వీ ఎంపిక ఖాయం అయితే పిసిబికి అదడు 33వ ఛైర్మన్‌గా నియమితుడవుతాడు. మీడియా అధిపతిగా ఉనన మొహ్సిన్ రాజకీయాల్లోను చురుకుగా ఉన్నాడు. పాక్‌లోని పంజాబ్‌రాష్ట్రానికి ఆయన కేర్‌టేకర్‌సీఎంగా ఉన్నాడు. 2023 జనవరినుంచి ఆయన పంజాబ్ పాలన కొనసాగిస్తున్నాడు. ఆయనకు సిటీ42 పేరిట మీడియా సంస్థలున్నాయి. మీడియారంగంలో ఉన్న నఖ్వీకి ప్రస్తుతం ఆరు టివి ఛానెళ్లు ఒక దినపత్రిక కూడా ఉంది. ఏడాదిన్నర కాలంలో నఖ్వీమూడో ఛైర్మన్ కానున్నాడు. ఇమ్రాన్‌ఖాన్ అధికారం కోల్పోయాక నజమ్‌సేథీ ఆ పగ్గాలుచేపట్టాడు. గత ఏడాది జకా అష్రఫ్ సేథీని తప్పించి ఆ పదవిని సాధించాడు. గతవారమే అష్రఫ్ తన పదవికిరాజీనామాచేయడంతో ఇపుడు ఆ స్థానంలోకి నఖ్వీ రానున్నాడు.తమ దేశక్రికెట్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషిచేసానతనని, పాక్‌క్రికెట్‌లో భారీ సంస్కరణలుచేపట్టాలిసన ఉందని అన్నాడు. అయితే ఆతడిని చీఫ్‌గా చేయడంపై పాక్‌క్రికెట్‌మాజీలతోపాటు నెటిజన్లు తీవ్రంగా మండిపడుతున్నారు. ఆతడు చీఫ్ అయితే భవిష్యత్తులో పాక్‌క్రికెట్ ఐసిసినుంచి నిషేధం ఎదుర్కొనక తప్పదని అన్నారు.

# ఇంగ్లండ్‌సిరీస్‌లో తొలి రెండు టెస్టులకు కోహ్లీ దూరం!



**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌కోసం ఎంపికచేసిన జట్టులో రన్‌మెషీన్ విరాట్ కోహ్లీ తొలి రెండు టెస్టులకు దూరం అవుతున్నాడు. వ్యక్తిగత కారణాలతో ఆతడు హైదరాబాద్, విశాఖపట్టణం వేదిగా జరగాల్సి ఉన్న టెస్టులకు దూరంగా ఉన్నాడు. ఈమేరకు బిసిసిఐ సోషల్‌మీడియా వేదికగాప్రకటించింది. భారత్ ఇంగ్లండ్‌మధ్య జరిగే తొలిరెండు టెస్టులకు విరాట్‌కోహ్లీ దూరం అయ్యాడు. వ్యక్తిగత కారణాలతో ఆతడు ఈ సిరీస్‌నుంచి తప్పుకుంటున్నాడు. ఈ విషయాన్ని ఆతడు కెప్టెన్ రోహిత్‌శర్మతోపాటు టీమ్‌మేనేజ్‌మెంట్, సెలక్టర్లకూ తెలియజేశాడు. దేశానికి ఆడటం కోహ్లీకిప్రథమ ప్రాధాన్యమైనా వ్యక్తిగత కారణాలతో ఆతడు రెండుటెస్టులకు దూరం కానున్నాడు. బిసిసిఐ ఆతడి నిర్ణయాన్ని గౌరవిస్తుందని వెల్లడించింది. మీడియా, ఫ్యాన్స్ అందరూ కోహ్లీనిర్ణయాన్ని గౌరవించి ఆతడి గోప్యతను గౌరవించాలని కోహ్లీ రీప్లేస్‌మెంట్‌ను త్వరలోనే ప్రకటిస్తామని బిసిసిఐ ప్రకటన విడుదలచేసింది. కోహ్లీ భార్య అనుష్క గర్భవతి. త్వరలోనే ఆమె రెండో బిడనడకు జన్మనివ్వనుందని సమాచారం. కోహ్లీ ఇదే కారణంతో తొలిరెండుటెస్టులకు దూరం అవుతున్నట్లు తెలుస్తోంది. అయితే విరాట్‌ఫ్యామిలీనుంచి మానరతం ఎలాంటిప్రకటన లేదు. 25నుంచి 29 వరకూ ఉప్పల్ వేదికగా తొలిటెస్టు జరుగుతుంది. ఫిబ్రవరి రెండునుంచి ఆరువరకూ విశాఖ వేదికగా రెండోటెస్టు జరగనున్నది.

# రవిశాస్త్రికి బిసిసిఐ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు!


**న్యూఢిల్లీ:** బిసిసిఐ అవార్డుల్లో టీమిండియా మాజీ హెడ్‌కోచ్ రవిశ్రాస్తికి జీవనసాఫల్య అవార్డు దకినకంది. భారత క్రికెట్‌కు శాస్త్రిచేసిన సేవలకు గుర్తుగా ఈ అవార్డును అందించనున్నట్లు బిసిసిఐ వెల్లడించింది. ఆటగాడిగా, హెడ్‌కోచ్‌గా భారతనరకికెట్ జట్టుకు సేవలందించినశాస్త్రి ప్రస్తుతం వ్యాఖ్యాతగా ఉన్నాడు. శాస్త్రి హయాంలో 2017-2021 అన్ని ఫారానమట్లలో టీమిండియా మంచి జట్టుగా కొనసాగింది. జట్టుకు



దూకుడు నేర్పిన కోచ్‌గా శాస్త్రికి పేరుంది. 61 ఏళ్ల రవిశాస్త్రి 1981-92 మధ్యలో 80 టెస్టులు, 150 వన్డేలు ఆడి సుమారు ఏడువేల పరుగులుచేసి 280 వికెట్లు తీసాడు. రవిశాస్త్రి తన కెరీర్‌లో 15సెంచరీలు, 30 అర్ధశతకాలుచేసాడు. మంగళవారం జరిగే బిసిసిఐ అవార్డుల కార్యనరకమంలోముంబయికి చెందిన యువ ఆటగాళ్ల సర్ఫరాజ్‌ఖాన్, షమ్స్‌ములానీలకు కూడా అవార్డులు ఇవ్వనున్నారు.

# సోనీ-జీ ఒప్పందం రద్దు..

**ముంబై, జనవరి 22:** జపనీస్ సంస్థ జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్, సోనీ పిక్చర్స్ నెట్‌వర్క్స్ ఇండియా మధ్య ఒప్పందం రద్దయింది. దీంతో 10 బిలియన్ డాలర్ల ఒప్పందం నిలిచిపోయింది. ఈ రెండు సంస్థల మధ్య ఒప్పందం రద్దు కావడానికి కారణం తెలుసుకుందాం. సోనీ పిక్చర్స్ నెట్‌వర్క్ ఇండియా పేరును దాని మాతృ సంస్థ చాలా రోజుల కిందటే కల్వర్ మాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్‌గా మార్చింది. నిజానికి జీ ఎంటర్‌టైన్‌మెంట్ లిమిటెడ్ కంపెనీను సోనీ తనలో విలీనం చేసుకోవాలని ప్రారంభంలో అనుకున్నప్పటికీ, అది పూర్తిగా బెడిసికొట్టింది. దీంతో ఒప్పందం పూర్తిగా రద్దయింది. సోనీ అండ్ జీ మధ్య జరిగిన ఒప్పందం ప్రకారం, ఒక నెల గ్రేస్ పీరియడ్‌తో కలుపుకొని, 2023 డిసెంబర్ 21లోపు అన్ని రెగ్యులేటరీ ఆమోదాలు, ఆర్థిక లావాదేవీలు పూర్తి కావాలి. అనుకున్న




విధంగా జరగకపోతే ఇరు పార్టీలు కలిసి ఈ కాలవ్యవధిని మరికొంతకాలం పొడిగించుకోవచ్చు. అలా జరగకపోతే నోటీసు ఇచ్చి విలీనం నుంచి తప్పుకోవచ్చు లేదా రద్దు చేసుకోవచ్చు. సోనీ-జీ ఎంటర్‌టైన్‌మెంట్ విలీనానికి ఇదివరకే ఫెయిర్ ట్రేడ్ రెగ్యులేటర్ సిసిఐ, ఎన్ఎస్ఇ, బిఎస్ఇ సహా కంపెనీ వాటాదారులు, రుణదాతలు అందరూ ఆమోదం తెలిపారు. 2023 ఆగస్టులో నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ ముంబై బెంచ్ కూడా ఈ విలీనానికి అనుమతి ఇచ్చింది. కానీ రెండు కంపెనీలు గడువును ఒక నెల పొడిగించిప్పటికీ తమ విభేదాలను పరిష్కరించడంలో విఫలమయ్యాయి.

# రామ మందిరంతో లాభపడే 12 స్టాక్స్..

**న్యూఢిల్లీ, జనవరి 22:** రానున్న రెండు, మూడేళ్లలో ఆలయ దర్శనానికి రోజూ 3 లక్షల మంది భక్తులు వస్తారని నివేదికలు చెబుతున్నాయి. ఈ క్రమంలో గొప్ప ఆధ్యాత్మిక పర్యాటక ప్రాంతంగా మారిన అయోధ్య వల్ల స్టాక్ మార్కెట్లో 12 కంపెనీల షేర్లు భారీగా లాభపడుతున్నాయి. గుజరాత్ కేంద్రంగా పనిచేస్తున్న కంపెనీ ప్రవేక్ లిమిటెడ్ ఎగ్జిబిషన్ మేనేజ్‌మెంట్ సంస్థ టూరిజం అండ్ హాస్పిటాలిటీ వ్యాపార విభాగాల్లో బలమైన ఉనికిని కలిగి ఉంది. అయోధ్య నుంచి అనేక పర్యాటక ప్రదేశాల్లో లగ్జరీ డేరాలను ఏర్పాటుచేసింది. ఈ యేడాది ఇప్పటి వరకు షేరు ధర 50 శాతానికిపైగాపెరిగింది. ఇండియన్ హోటల్స్ అయోధ్యలో బడ్జెట్ నుంచి స్టార్ కేటగిరీ వరకు అన్ని హోటల్ వసతికి డిమాండ్ విపరీతంగా పెరుగుతోంది. ఇండి యన్ హోటల్స్ షేరు ధర రూ.483గా ఉంది. తాజ్ జివికె హోటల్స్ అండ్ రిసోర్ట్స్ అనేది హైదరాబాద్ ఆధారిత జివికె గ్రూప్, ఇండియన్ హోటల్స్ మధ్య జాయింట్ వెంచర్ షేరు రూ.247.55 వద్ద ముగిసింది. ఎయిర్‌లైన్ సేవల సంస్థ ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ గత నెల చివర్లో ఢిల్లీ నుంచి అయోధ్యకు విమానాలను ప్రారంభించింది. కొత్త యేడాదిలో ఇప్పటివరకు స్టాక్ 3 శాతం మేర పెరిగింది. ముంబై స్టాక్ ఎక్ఛేంజ్‌లో ఇండిగో షేరు రూ.3,043.10గా ఉంది. దేశంలో మరో ప్రైవేట్ విమానయాన సంస్థ స్పైస్‌జెట్, చెన్నై, బెంగళూరు, ముంబై నుంచి అయోధ్యకు నేరుగా విమానాలను ప్రారంభిస్తోంది. ఈ షేరు రూ.64.73గా ఉంది. భారతీయ రైల్వేలు జనవరి 19 నుంచి రామ మందిరం ప్రారంభోత్సవం జరిగిన మొదటి 100 రోజుల్లో దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి అయోధ్యకు వెయ్యి ప్రత్యేక రైళ్లను నడపాలని నిర్ణయించింది. ఈ షేరు ఈ యేడాది ఇప్పటి వరకు 5శాతం మేర పెరిగింది. ఈజీ ట్రిప్స్, థామస్ కుక్, యాత్రా ఆన్‌లైన్ వంటి ఆన్‌లైన్ ట్రావెల్ వెబ్‌సైట్‌లు అయోధ్య ట్రిప్‌ల కోసం రైళ్లు, హోటళ్లు, విమానాలు మొదలైన వాటిని బుక్ చేసుకోవడానికి భారీ డిమాండ్ కలిగి ఉంటాయని భావిస్తున్నారు. ఈ షేరు రూ.46.40 వద్ద ట్రేడయింది. టూరిజం, ట్రావెల్ సంబంధిత సేవలలో నిమగ్నమైన థామస్ కుక్ షేరు ధర రూ.163.60 వద్ద ముగిసింది. యాత్రా ఆన్‌లైన్ పర్యాటకం, ప్రయాణ సంబంధిత సేవలలో పాల్గొన్న ప్రముఖ కంపెనీలలో ఒకటి. ముంబై స్టాకన ఎక్ఛేంజీలో ఈ షేరు రూ.172.85గా ఉంది. అపోలో సింధూరి హోటల్స్ ఈ సంస్థ ఆసుపత్రులు, ప్రసిద్ధ సంస్థలలో ఆహార విక్రయ కేంద్రాలను నిర్వహించే వ్యాపారంలో ఉంది. ఈ స్టాక్ రూ.2,285గా ఉంది. ఐటిసి లగ్జరీ అండ్ మిడ్-రేంజ్ హోటల్స్ వ్యాపారంలో అగ్రగామిగా ఉంది. సిగరెట్లు, ఎఫ్ఎంజిసి వంటి వివిధ వ్యాపారాల్లో నిమగ్నమైన కంపెనీ షేర్లు యేడాది కాలంలో ఈ షేరు 39శాతం పెరిగింది.




# వాణిజ్యం

## రూ.13వేల కోట్ల ఈక్విటీ పెట్టుబడులు విత్‌డ్రా!

**ముంబై, జనవరి 22:** భారతీయ స్టాక్‌లు అధిక వాల్యుయేషన్‌కు చేరడం, అమెరికా బాండ్ల రాబడి పెరగడంతో ఈ యేడాది మొదటి మూడు వారాల్లో విదేశీ ఇన్వెస్టర్లు రూ.13వేల కోట్ల విలువైన పెట్టుబడులను వెనక్కి తీసుకెళ్లారు. ఈక్విటీ మార్కెట్ల నుంచి నిధులను ఉపసంహరించుకున్నప్పటికీ, డెట్ మార్కెట్‌పై మాత్రం ఆసక్తిగానే ఉన్నారు. జనవరిలో ఇప్పటి వరకు రూ.15,647 కోట్లను డెట్ మార్కెట్లో పెట్టారిన డిపాజిటరీ గణాంకాలు వెల్లడించాయి. డేటా ప్రకారం విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు జనవరి 19 వరకు రూ.13,047 కోట్ల వరకు పెట్టుబడి పెట్టారు. జనవరి 17-19 మధ్య ఎఫ్‌పిఐలు రూ.9వేల కోట్లు, డిసెంబర్‌లో రూ.66,134 కోట్ల పెట్టుబడులు పెట్టిన ఎఫ్‌పిఐలు ఈ యేడాది



అమ్మకాలకు సిద్ధపడ్డారు. ప్రధానంగా ఇటీవల యుఎస్ 10 యేళ్ల బాండ్ల రాబడి 3.9 శాతం నుంచి 4.15 శాతానికి పెరిగింది. అందుకే విదేశీ పెట్టుబడిదారులు భారత్ సహా అభివృద్ధి చెందుతున్న మార్కెట్ల నుంచి నిధులను వెనక్కి తీసుకుంటున్నారని కూడా ఇన్వెస్టర్లు పేర్కొన్నారు. దీనికి తోడు భారత్‌లో షేర్ల వాల్యుయేషన్ అధికంగా ఉంది. గతవారమే హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు నుంచి ఆశించిన స్థాయిలో త్రైమాసిక ఫలితాలు రాకపోవడంతో పెద్ద ఎత్తున అమ్మకాలు జరిగాయని విజయకుమార్ వెల్లడించారు. మొత్తంగా 2023లో ఎఫ్‌పిఐలు ఈక్విటీల్లో రూ.1.71 లక్షల కోట్లు, డెట్ మార్కెట్లో రూ.68,663 కోట్ల పెట్టుబడులు పెట్టారు.





# డిపాజిట్లు, రుణాల వృద్ధిరేట్లే కీలకం

## ఈ వారం మార్కెట్ల తీరుతెన్నూ..

**ముంబై, జనవరి 22:** గడచిన వారాన్ని దేశీయ స్టాక్‌మార్కెట్లు భారీ నష్టాలను చవిచూశాయి. ఈ క్రమంలో వారాంతాన్ని సైతం కీలక బెంచ్ మార్క్ సూచీలు సెన్సెక్స్, నిఫ్టీలు నష్టాలతోనే ముగించాయి. దీంతో ఇన్వెస్టర్ల చూపు ఈ వారం మార్కెట్ల పనితీరు ఎలా ఉంటుందనే దానిపైనే ఉంది. ఈ వారం ఇన్వెస్టర్లు ప్రధాన కార్పొరేట్ కంపెనీ త్రైమాసిక ఫలితాలపై దృష్టిపెట్టనున్నారు. దీనికితోడు దేశంలోని డిపాజిట్ల వృద్ధిరేటు, బ్యాంకు రుణాల వృద్ధి డేటా, జిడిపి వృద్ధిరేటు, యుఎస్ ట్రేడ్‌బ్యాలెన్స్ వంటి ప్రధాన అంశాలను మార్కెట్లో ని ఇన్వెస్టర్లు పరిశీలిస్తున్నారు. ఈ వారం మార్కెట్లోకి యాక్సిస్ బ్యాంకు, బజాజ్ ఆటో, కొఫోర్జ్‌కాల్గేట్ పామోలివ్, హావెల్స్ ఇండియా, పిడిలైట్ ఇండస్ట్రీస్, సియట్, డిఎల్ఎఫ్, టాటాస్టీల్, టెక్ మహీంద్రా, టిసిఎస్ మోటార్స్, సిప్లా, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, ఎస్‌బిఐ లైఫ్, హిటాచీ ఎనర్జీ, టాటా ఇఎల్ ఎక్స్ఐ, బాలకృష్ణాఇండస్ట్రీస్, మహానగరగ్యాస్,బిర్లాసాఫ్ట్, సైయింట్, ఇంటెలెక్ట్ డిజైన్ ఎరీనా, టాటా టెక్నాలజీస్ వంటి కంపెనీలు తమ మూడో త్రైమాసిక ఫలితాలను ప్రకటించేందుకు సిద్ధంగా ఉన్నాయి.

# డిజిటల్ చెల్లింపుల్లో అమెరికా కంటే వేగంగా భారత్: ఎస్ జైశంకర్


**ముంబై, జనవరి 22:** భారత డిజిటల్ చెల్లింపుల గురించి కేంద్ర విదేశీ వ్యవహారాలశాఖ మంత్రి ఎస్ జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. నగదు రహిత చెల్లింపులు, యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యుపిఐ) విషయంలో భారత్ అమెరికాను అధిగమించిందన్నారు. దేశంలో నెల రోజుల్లో జరిగే డిజిటల్ చెల్లింపులు అమెరికాలో మూడేళ్లలో జరుగుతాయని ఆయన పేర్కొన్నారు. నైజీరియా పర్యటనలో భాగంగా అక్కడి భారతీయులతో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న జైశంకర్, భారతఆర్థికవ్యవస్థ, కొవిడ్ వ్యాక్సిన్ తయారీ, సరఫరా అంశాల గురించి మాట్లాడారు. 'అత్యాధునిక




టెక్నాలజీ వినియోగించడం ద్వారా భారతీయుల జీవన విధానం సులభంగా మారింది. ప్రస్తుతం దేశంలో నగదు చెల్లింపులు వాడుతున్న వారి సంఖ్య తక్కువగా ఉంది. ప్రపంచంలోనే బలమైన ఆర్థికవ్యవస్థగా అభివృద్ధి చెందుతున్నాం. దేశీయంగా రవాణా, మౌలికసదుపాయాలు మెరుగవుతున్నాయి. కొవిడ్‌మహమ్మారి సమయంలో అనేక సవాళ్లను ఎదుర్కొని ప్రపంచదేశాలకు వ్యాక్సిన్ అందించే దిశగా ఎదిగామని' అన్నారు.

# ఈవీల సహా టాటా ప్యాసింజర్ వాహనాల ధరల పెంపు..

**ముంబై, జనవరి 22:** ప్యాసింజర్ సహా కమర్షియల్ వాహనాల సెగ్మెంట్‌లో టాటా మోటార్స్ దిగ్గజ తయారీదారుగా వెలుగొందుతోంది. అత్యంత క్వాలిటీతో కూడిన వెహికల్స్‌ను రిలీజ్ చేస్తూ, వాహనదారుల ఆదరాభిమానాలు చూరగొంది. అయితే తాజాగా వినియోగదారులకు ఓ బ్యాడ్ న్యూస్ చెప్పింది. ఎలక్ట్రిక్ వాహనాలు సహా తమ ప్యాసింజర్ వాహనాల ధరలను 0.7శాతం పెంచనున్నట్లు ఆటోమేకర్ టాటా మోటార్స్ ప్రకటించింది. ఇన్‌పుట్ ఖర్చుల పెరుగుదలను పాక్షికంగా భర్తీ చేయడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. ధరల పెరుగుదల ఫిబ్రవరి 1, 2024 నుంచి అమల్లోకి వస్తుందని పేర్కొంది. మూడవ త్రైమాసికంలో తన మొత్తం గ్లోబల్ హోల్‌సేల్స్ 9శాతం పెరిగి 3,38,177 యూనిట్లకు చేరుకున్నట్లు కంపెనీ వెల్లడించింది. వాణిజ్య వాహనాలు, టాటా దేవూ శ్రేణి 98,679 యూనిట్ల సేల్స్ నమోదు చేసినట్లు తెలిపింది. ఇది సంవత్సరానికి ఒకశాతం వృద్ధిని నమోదు చేసినట్లు వివరించింది. ఇక ప్యాసింజర్ వాహనాల విభాగంలోనూ టాటా మోటార్స్ అదరగొట్టింది. మూడవ త్రైమాసికంలో గ్లోబల్ హోల్‌సేల్స్ యేడాదికి 5శాతం వృద్ధితో 1,38,455 యూనిట్లకు చేరుకున్నాయి. మారుతి సుజుకి ఇండియా కూడా కార్ల ధరలను పెంచుతున్నట్లు ఇటీవల ప్రకటించింది. ద్రవ్యోల్బణం, కమోడిటీస్ ధరల కారణంగా పెరిగిన ఖర్చులు రేట్ల పెరుగుదలకు కారణమని పేర్కొంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.